RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:144 WEDNESDAY ,NOVEMBER 04 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :144 బుధవారం, నవంబర్ 04, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



హైదరాబాద్ శివారులో భారీ నకిలీ నోట్ల కలకలం..

రూ. 6.7 కోట్ల కరెన్సీ సీజ్, నలుగురు అరెస్ట్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

రంగారెడ్డి జిల్లాలో భారీ నకిలీ నోట్ల కరెన్సీ రాకెట్‌ను పోలీసులు పట్టుకున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద తనిఖీల్లో దొరికిన ఆధారాలతో దర్యాప్తు జరిపి హయత్‌నగర్ పరిధిలోని కుంట్లూరులో ఉన్న ప్రింటింగ్ ప్రెస్‌ను గుర్తించారు. ఈ ఇంటిపై దాడి చేసి పంపిణీకి సిద్ధం చేసిన రూ. 6.7 కోట్ల విలువైన నోట్లను అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు సీజ్ చేశారు. ఇందుకు సంబంధించి నలుగురిని అరెస్ట్ చేశారు...



హైదరాబాద్‌లోని నాలుగు స్థానాల్లో ఇందిరమ్మ ఇళ్ల

ఎంపికకు ఇలాటరీ ప్రారంభం..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

పూరి గుడిసె లేని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో 4 నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల ఈ-లాటరీని ప్రారంభించారు. హైదరాబాద్ నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో 4 నియోజకవర్గాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఈ-లాటరీని హైదరాబాద్ మిగతా2లో



తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

మహారాష్ట్రతో చర్చలు కొనసాగించాలని సీఎం ఆదేశం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తుమ్మిడిహట్టి బ్యారేజ్ పై మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే జరిగిన ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలను మహారాష్ట్రకు అందజేయాలని సీఎం స్పష్టం చేశారు. తుమ్మిడి హట్టిపై అధికారులతో ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి సమీక్ష చేశారు. మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చలు, ఇతర అంశాలపై అధికారులకు ముఖ్యమ ంత్రి పలు సూచనలు చేశారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచుతామని చెప్పారు. భూముల ముంపుపై మహారాష్ట్ర ఎలాంటి సర్వే చేయించుకున్నా తమకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.



రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంతోనే

తెలంగాణలో కరువు..

గోదావరిలో నీళ్లున్నా చేను - చేలకలు ఎడారులుగా మారుతున్నాయి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. పాలకులు తెచ్చిన కరువు. కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులను పక్కన పెట్టారు. గోదావరిలో 750 టీఎంసీలు, కృష్ణాలో 258 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వెళ్లినా రైతులకు సాగునీరు ఇవ్వలేకపోయారు. గోదావరి జలాలను మళ్లీ పొలాలకు పారిస్తేనే మల్లావజ్జల సదాశివుడికి నిజమైన నివాళి.



యూట్యూబ్‌ను గురువుగా మార్చుకుని

రూ.70 లక్షలు దోచేసింది

లేడీ కిలాడీని పట్టించిన మల్కాజిగిరి పోలీసులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో జరిగిన భారీ చోరీ కేసును మల్కాజిగిరి పోలీసులు ఛేదించారు. నిందితురాలు బీటెక్ మధ్యలోనే ఆపేసి దొంగతనాలకు పాల్పడినట్లు సీపీ సుమతి వెల్లడించారు. చూడటానికి చాలా అమాయకురాలు. మాట కలిపితే ఎంతో ఆప్యాయంగా పలకరిస్తుంది. ఏ అవసరం వచ్చినా పక్కింటి వాళ్లకు నేనున్నానంటూ భరోసా ఇస్తుంది. కొత్తగా ఇల్లు అద్దెకు తీసుకుని క్షణాల్లో చుట్టుపక్కల వారితో కుటుంబసభ్యురాలిగా కలిసిపోవడం ఆమె నైజం. కానీ దాని వెనుక ఉన్న అసలు కథ తెలుసుకొని పోలీసులే ఖంగుతిన్నారు. పగలు ఎంతో పద్ధతిగా, కలుపుగోలుగా కనిపించే ఆ మహిళ పక్కింట్లో ఎవరూ లేని సమయం చూసి తన అసలు స్వరూపాన్ని బయటపెడుతుంది. యూట్యూబ్?ను గురువుగా మార్చుకుని పోలీసులకే చెమటలు పట్టించింది ఈ హైటెక్ మిగతా2లో

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటూ 400 కిలోమీటర్ల సైకిల్ యాత్ర



కాళేశ్వరం జలాలతో తెలంగాణ సస్యశ్యామలం కావాలని యువకుల సంకల్పంసిద్దిపేటకు చేరుకున్న సైకిల్ యాత్రకు బీఆర్ఎస్ నేతల స్వాగతం


సిద్దిపేట, తెలంగాణ పత్రిక:

తెలంగాణలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలని ఆకాంక్షిస్తూ పెద్దపల్లి ప్రాంతానికి చెందిన యువకులు 400 కిలో మీటర్ల మహా సైకిల్ యాత్ర చేపట్టారు. మేడి గడ్డ లక్ష్మీ బ్యారేజీ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు కొనసాగుతున్న ఈ యాత్ర సిద్ధిపేటకు చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను వినియోగించి తెలంగాణలోని వ్యవసాయ రంగానికి మేలు చేయాలన్న లక్ష్యంతో ఈ యాత్ర చేపట్టినట్లు ♦ 2లో

రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వ్యవసాయ అధికారి

సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు..


తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఎరువుల వ్యాపారానికి సహకరించాలంటూ రూ. 20 వేల లంచం తీసుకుంటున్న సదాశివపేట మండల వ్యవసాయ అధికారి (ఏఓ) జి. రమేష్‌ను శుక్రవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. సదాశివపేట మండలంలో ఎరువుల వ్యాపారం సజావుగా సాగేందుకు అధికారి రమేష్ మొత్తం మిగతా2లో



'దమ్కీలు ఇస్తే భయపడేవాళ్లం కాదు'..

అమిత్ షాకు మంత్రి అడ్లూరి కౌంటర్!

- అమిత్ షా పర్యటనపై మంత్రి అడ్లూరి విమర్శలు
- తప్పులుంటే బయటపెట్టాలని కేంద్రానికి సవాల్
- దమ్కీలకు భయపడబోమని వ్యాఖ్య
- ఎస్ఐఆర్‌తో ఓట్ల తొలగింపునకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపణ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్



మెదక్‌లో రైస్ మిల్లర్లపై విజిలెన్స్ కొరడా..!

తెలంగాణపత్రిక ప్రతినిధి మెదక్: మెదక్ జిల్లాలోని రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని స్థానిక రైస్ మిల్లు పరిశ్రమలో జరిపిన 2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి..

మహారాష్ట్ర అధికారులకు కావాల్సిన సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి శ్రీధర్, ఈఎన్సీ రమేష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గతంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు

తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణమే అజెండాగా ముంబయిలో గత నెల 26న మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ భేటీలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ప్రాధాన్యతను, కలిగే లాభాలను మహారాష్ట్ర సీఎంకు వివరించారు. భేటీ తరువాత పూర్తి స్థాయి నీటిమట్టం 148 మీటర్ల వరకే అని గతంలో తీసుకున్న నిర్ణయాన్ని పునఃసమీక్షించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. అయితే రేవంత్ సర్కార్ నిర్మాణం 152 మీటర్ల ఎత్తు వరకు ఉండాలని కోరుకుంటున్నారు. అయితే దీనికి మహా సర్కార్ గతంలోనే నిరాకరించింది. 148 మీటర్ల వరకు అయితే పునరాలోచిస్తామని భేటీలో ఆ రాష్ట్ర సీఎం హామీ ఇచ్చారు. జలాశయం నిర్మాణం వలన మహారాష్ట్రలో మునిగిపోయే ప్రాంతాల రైతులకు పరిహారం అందించేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు సర్వే చేసేందుకు ఓ కమిటీని నియమించారు.

రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంతోనే తెలంగాణలో కరువు..

హైదరాబాద్: తెలంగాణలో మళ్లీ కరువు పరిస్థితులు ఏర్పడ టానికి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తలాపున గోదా వరి పారుతున్నా మన చేలు, పొలాలు ఎడారిగా మారుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై అక్కసుతో కాళే శ్వరం, పాలమూరు ప్రాజెక్టులను పాడుబెట్టి రైతులకు సాగునీరు అందకుండా చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. "ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. పాల కులు తెచ్చిన కరువు" అని స్పష్టం చేశారు. ప్రముఖ కవి, గోదావరి గొంతుకగా నిలిచిన మల్లావజ్జల సదాశివుడు స్మారక పురస్కార ప్రదానోత్సవంలో కేటీఆర్ పాల్గొన్నారు. తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 2024--25 సంవత్సరానికి చెమన్ సింగ్, 2025--26 సంవత్సరానికి సంగిశెట్టి శ్రీనివాస్‌లకు స్మారక పురస్కారాలను అందజేశారు. సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలందించిన తిరునగరి దేవకిదేవి, కవ్వంపల్లి స్వామిలను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తెలం గాణలో ఏర్పడుతున్న కరువు పరిస్థితులు ప్రకృతి కారణంగా వచ్చినవి కావని, పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. "ఇదేదో నేను అక్కసుతోనో, కోపం తోనో చెబుతున్న మాట కాదు. వాస్తవాలను ఆధా రంగా చేసుకుని చెబుతున్న మాట" అని పేర్కొన్నారు. ఈ ఏడాది ఏడున్నర నెలల్లో గోదావరిలోకి 750 టీఎంసీల నీళ్లు, కృష్ణా నదిలోకి 258 టీఎంసీల నీళ్లు వచ్చాయని, సుమారు వెయ్యి టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వెళ్లిపోయాయని కేటీఆర్ తెలిపారు. "నీళ్లు ఎత్తండి, రైతులను ఆదుకోండి అని మేము ప్రస్తుత పాలకులను కోరాం. కానీ వారు మా విజ్ఞప్తిని పట్టించుకోలేదు. పట్టించుకోకపోగా, ఇవాళ వాస్తవాలను బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు" అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్ష, పాలమూరు ప్రాజెక్టుపై పగ, కేసీఆర్‌పై అక్కసుతోనే వాటిని పాడుబెట్టారని ఆరోపించారు. "ఇవాళ గోదావరిలో నీళ్లు పారుతున్నా.. మన చేలు, మన పొలాలు ఎడారిగా మారుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి జలాలను వినియోగించుకుని తెలంగాణ పొలాలకు సాగునీరు అందించాల్సిన అవసరం ఉందన్నా రు. మల్లావజ్జల సదాశివుడు సాహిత్య సేవలను గుర్తుచేసు కుంటూ.. "రవిగాంచని చోట కవిగాంచెను అని పెద్దలు ఎప్పుడో చెప్పారు. కష్టజీవికి ఇరువైపులా నిలబడ్డవాడే కవి. గోదావరిఖని మట్టిలోనే ఏదో మహత్యం ఉంది. కన్నీటి చుక్కల నుంచే కత్తులు మొలిపించిన అద్భుత కవి మల్లా వజ్జల సదాశివుడు" అని కొనియాడారు. జలసాధన ఉద్యమ సమయంలో సదాశివుడు రాసిన 'తలాపున పారుతుంది గోదావరి' పాట ప్రజల్లో చైతన్యం నింపిందని అన్నారు. 'తెలంగాణ కోటి తరణాల వీణ' అన్న మాటలో ఎంత శక్తి ఉందో ఈ పాటలోనూ అంతే లోతైన అర్థం ఉందని పేర్కొన్నారు. సదాశివుడు అజ్ఞాత సూర్యుడిగా తన పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ సమ యంలో ప్రజల్లో స్ఫూర్తి నింపేందుకు కేసీఆర్ స్వయంగా మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రారంభించినప్పుడు తెలంగాణ వస్తుందా? ఈ ఉద్యమం సాధ్యమవుతుందా? అనే అనేక సందేహాలు వ్యక్తమయ్యాయని చెప్పారు. ఉద్యమంలో కొందరు నాయకులు మధ్యలోనే వెళ్లిపోయిన సందర్భంలో ప్రజల్లో నమ్మకం కల్పించేందుకు కేసీఆర్ పాట రాశారని వివరించారు. "సిపాయిల తిరుగుబాటు విఫలమైందని అనుకుంటే వచ్చేదా దేశానికి స్వాతంత్ర్యం? ఎన్నో పోరాటాల తర్వాతే విజయం సాధ్యమవుతుంది. అలాగే తెలంగాణ రాష్ట్రం కూడా వచ్చి తీరుతుంది" అనే నమ్మకాన్ని ఆ పాట ద్వారా కలిగించారని కేటీఆర్ గుర్తుచేశారు. గోదావరి జలాలను మళ్లీ తెలంగాణ పొలాలకు మళ్లించడమే మల్లావజ్జల సదాశివుడికి అర్పించే నిజమైన నివాళి అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ మళ్లీ దీపస్తంభంలా వెలుగొందాలని ఆకాంక్షించారు..

హైదరాబాద్‌లోని నాలుగు స్థానాల్లో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికకు ఇలాటరీ ప్రారంభం..!

పూరి గుడిసె లేని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో 4 నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల ఈ-లాటరీని ప్రారంభించారు. హైదరాబాద్ నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో 4 నియోజకవర్గాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఈ-లాటరీని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. హైదరాబాద్ క్యూర్ ఏరియాకి సంబంధించి గోషామహల్, చాంద్రాయణ గుట్ట, ఎల్బీనగర్, ముషీరాబాద్ నియోజకవర్గాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజాసింగ్, హౌసింగ్ ఎండీ గౌతమ్, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ఈ-లక్కీ డ్రా విధానం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగిందని, మొదటి దశలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు, రెండో దశలో 2 వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. చాలా వరకు మొదటి దశ ఇళ్లు పూర్తయ్యాయని, ఫేజ్ మ్యానర్?లో వారికి డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో ఉపాధి ఒక దగ్గర ఉంటే, ఇల్లు ఒక దగ్గర ఉండేదని, ఈ ఇళ్లలోనూ ఉండే పరిస్థితి లేకుండా ఉండేదన్నారు. అలాంటి పరిస్థితి రావొద్దనే ఉపాధి ఎక్కడ ఉంటే ఇల్లు అక్కడే ఉండాలని నిర్ణయించామన్నారు. "గుడిసెలు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో పార్టీ, కుల, మత సంబంధం లేకుండా, అందరికీ ఈ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించాం. మధ్యలో కట్టుకొని ఆపుకున్న వారికి, కొత్తగా ఇళ్లు లేని పేదలకు ఇవి వర్తిస్తాయి. అర్బన్ ప్రాంతాల్లో ల్యాండ్ అవైలబిలిటీ సమస్య, కన్స్ట్రక్షన్ కాస్ట్ తేడా కారణంగా నియోజక వర్గాల్లోనే స్థలాలు ఉన్నవారికే ఆ స్థలంలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అర్హులైన పేదలందరికీ, ముఖ్యంగా సొంత స్థలం ఉండి ఇళ్లు కట్టుకోవాలనుకునే వారికి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" - పొన్నం ప్రభాకర్, మంత్రి

కొత్త పేర్లు నమోదు చేసుకోండి

హైదరాబాద్?లో స్థలాలు లేకపోవడం వల్ల ముఖ్యమంత్రి అత్యంత విలువైన స్థలాన్ని ఇచ్చి అత్యాధునిక ఇళ్లు నిర్మించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. త్వరలోనే ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న వారు రేషన్ కార్డులు లేని వారిని ప్రభుత్వం అందిస్తుందని కొత్త వారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఆరోగ్య శ్రీని 5-10 లక్షలకు పెంచుకున్నామని, సున్నా వడ్డీ ఋణాలు అందిస్తున్నామని, 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్?లో మహిళా సంఘాలు సభ్యత్వం తక్కువగా ఉందని, మహిళలు మహిళా సంఘాల్లో చేరాలని కోరారు. ఎల్?1 కింద స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి కూడా త్వరలోనే ఇల్లు మంజూరు చేస్తామని, వారు 2 వేల మంది ఉన్నారని వెల్లడించారు.

యూట్యూబ్‌ను గురువుగా మార్చుకుని రూ.70 లక్షలు దోచేసింది..!

హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో జరిగిన భారీ చోరీ కేసును మల్కాజిగిరి పోలీసులు ఛేదించారు. నిందితురాలు బీటెక్ మధ్యలోనే ఆపేసి దొంగతనాలకు పాల్పడినట్లు సీపీ సుమతి వెల్లడించారు. చూడటానికి చాలా అమాయకురాలు. మాట కలిపితే ఎంతో ఆప్యాయంగా పలకరిస్తుంది. ఏ అవసరం వచ్చినా పక్కింటి వాళ్లకు నేనున్నానంటూ భరోసా ఇస్తుంది. కొత్తగా ఇల్లు అద్దెకు తీసుకుని క్షణాల్లో చుట్టుపక్కల వారితో కుటుంబసభ్యురాలిగా కలిసిపోవడం ఆమె నైజం. కానీ దాని వెనుక ఉన్న అసలు కథ తెలుసుకొని పోలీసులే ఖంగుతిన్నారు. పగలు ఎంతో పద్ధతిగా, కలుపుగోలుగా కనిపించే ఆ మహిళ పక్కింట్లో ఎవరూ లేని సమయం చూసి తన అసలు స్వరూపాన్ని బయటపెడుతుంది. యూట్యూబ్?ను గురువుగా మార్చుకుని పోలీసులకే చెమటలు పట్టించింది ఈ హైటెక్ కిలాడీ. ఆమె స్టైల్ పూర్తిగా భిన్నం. అద్దె ఇల్లు తీసుకుని, పక్కింటి వారితో స్నేహం నటించి వారింట్లోనే దోచుకోవడం ఆమె స్పెషలిటీ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన పాగా జయ ఆర్థిక ఇబ్బందులతో ఇంజనీరింగ్ తొలి ఏడాదిలోనే చదువుకు స్వస్తి పలికింది. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో నగరానికి వచ్చి నేరాల బాట పట్టింది. నగరానికి చెందిన వ్యక్తినే ప్రేమ వివాహం చేసుకున్న జయ ఉప్పల్?లోని న్యూ భరత్ నగర్?లో నివాసం ఉంటూ పక్కా ప్లానింగ్?తో వరుస చోరీలకు స్కెచ్ వేసింది. "నిందితురాలు అద్దె ఉండే ఇంట్లో పక్కింటి వారితో స్నేహంగా ఉన్నట్లు నటిస్తుంది. అవసరం ఉందని పక్కింటి వారి తాళాలు తీసుకుంటుంది. అచ్చం అలాంటి నకిలీ తాళాలనే తయారు చేసుకుంటుంది. ఆ తరువాత పక్కింట్లో ఎవరూ లేని సమయం చూసి బురఖా వేసుకొని దొంగతనం చేస్తుంది. నిందితురాలు జయ యూట్యూబ్?లో చూసి నేర్చుకున్న టెక్నిక్?తో, ఎప్పుడూ తన వెంట ఉండే హ్యాండ్ కట్టర్ మెషిన్?తో బీరువా పగలగొట్టి చోరీ చేస్తుంది" - సుమతి, మల్కాజిగిరి సీపీ

దొంగలించిన నగలు ఆన్‌లైన్‌లో అమ్మకం

చోరీల కోసం జయ ఆడిన మైండ్ గేమ్ అంతా ఇంతా కాదు. కట్టుకున్న భర్తకు సైతం అనుమానం రాకుండా వేరే ఊరికి వెళ్తున్నట్లు నమ్మించి బస్?స్టాండ్ వరకు వెళ్లేది. అక్కడి నుంచి గుట్టుగా క్యాబ్ బుక్ చేసుకుని మళ్లీ నగరంలోకే వచ్చి తన టార్గెట్?ను ఫినిష్ చేసేది. దొంగిలించిన ఆభరణాలను ఎక్కడ, ఎలా విక్రయించాలనేది కూడా ఆన్లైన్?లోనే నేర్చుకుంది. ఆన్లైన్ ప్లాట్ ఫామ్స్ ద్వారా కొనుగోలుదారులను సంప్రదించి కాజేసిన సొత్తును విక్రయించేది. దాంతో వచ్చిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడిపేది. ఉప్పల్, మేడిపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, జగద్గిరిగుట్ట పరిధిలో ఏకంగా ఐదు దొంగతనాలకు పాల్పడి మోస్ట్ వాంటెడ్?గా మారింది.

ఉప్పల్ చోరీతో దొరికిపోయింది

అక్టోబర్ 27న ఉప్పల్ పరిధిలో జరిగిన ఓ భారీ చోరీతో జయ పాపం పండింది. రంగంలోకి దిగిన ఉప్పల్, మల్కాజిగిరి సీసీఎస్ పోలీసులు సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలతో ఈమె కదలికలను గుర్తించారు. పక్కా సమాచారంతో అక్టోబర్ 31 ఉదయం ఎల్బీనగర్ బస్?స్టాప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. జయ నుంచి 50 తులాల బంగారం, కిలోన్నరకు పైగా వెండి, రూ.44,000, ఒక ఐఫోన్ 17 సహా సుమారు రూ.70 లక్షల విలువైన సొత్తును రికవరీ చేశారు.

ఇంటికి అలారం, సీసీ కెమెరాలు అవసరం

ఊరికి వెళ్లేటప్పుడు ఇంట్లోని విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని, ఇళ్లకు సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, అలారం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మీ-సురక్ష యాప్‌లో పనిమనుషులు, అద్దెకు ఉండేవారి వివరాలు నమోదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. సులువుగా డబ్బు సంపాదించాలన్న అత్యాశ చివరికి ఆ లేడీ కిలాడీని కటకటాల వెనక్కి నెట్టింది.

రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వ్యవసాయ అధికారి

ఎరువుల వ్యాపారానికి సహకరించాలంటూ రూ.20 వేల లంచం తీసుకుంటున్న సదాశివపేట మండల వ్యవసాయ అధికారి (ఏఓ) జి. రమేష్‌ను శుక్రవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. సదాశివపేట మండలంలో ఎరువుల వ్యాపారం సజావుగా సాగేందుకు అధికారి రమేష్ మొత్తం రూ.30 వేల లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా అక్టోబర్ 19న బాధితుడి నుంచి రూ.10 వేలు తీసుకున్నారు. కాగా మిగిలిన రూ.20 వేల సొమ్మును శుక్రవారం బాధితుడి నుంచి తీసుకుంటుండగా ముందస్తు సమాచారంతో దాడులు నిర్వహించిన ఏసీబీ అధికారులు ఆయనను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అధికారి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. నిందితుడు జి. రమేష్‌ను అరెస్ట్ చేసి, హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు...

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటూ 400 కిలోమీటర్ల సైకిల్ యాత్ర

తెలంగాణలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలని ఆకాంక్షిస్తూ పెద్దపల్లి ప్రాంతానికి చెందిన యువకులు 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర చేపట్టారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు కొనసాగుతున్న ఈ యాత్ర సిద్దిపేటకు చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను వినియోగించి తెలంగాణలోని వ్యవసాయ రంగానికి మేలు చేయాలన్న లక్ష్యంతో ఈ యాత్ర చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రాజెక్టును పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ యాత్ర ద్వారా రైతుల సమస్యలను, సాగునీటి అవసరాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కేసీఆర్‌ను కలిసి తమ అభిప్రాయాలను వివరించాలనే ఉద్దేశం ఉన్నట్లు పేర్కొన్నారు.

యాత్రకు స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వ్యవసాయ రంగానికి కీలకమని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సైకిల్ యాత్ర మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు కొనసాగనుంది..

మెదక్‌లో రైస్ మిల్లర్లపై విజిలెన్స్ కొరడా..!

మెదక్ జిల్లాలోని రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని స్థానిక రైస్ మిల్లు పరిశ్రమలో జరిపిన ఈ తనిఖీల్లో భారీగా ధాన్యం, బియ్యం నిల్వలను విజిలెన్స్ బృందం గుర్తించింది. తనిఖీల సందర్భంగా గోదాములో గోనె సంచుల్లో నిల్వ ఉంచిన వేలాది క్వింటాళ్ల ధాన్యం స్టాక్‌ను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మిల్లు రికార్డులతో భౌతిక నిల్వలను సరిపోల్చగా భారీగా తేడాలు ఉన్నట్లు విజిలెన్స్ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. మిల్లు యజమాని, సిబ్బంది సమక్షంలోనే పూర్తి స్థాయి స్టాక్ వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రభుత్వానికి కేటాయించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యం సరఫరాలో తీవ్ర జాప్యం వహించడం, ధాన్యం అక్రమ నిల్వలు ఉంచడం, రికార్డుల్లో తీవ్ర వ్యత్యాసాలు చూపడం వంటి ఉల్లంఘనలు ఈ తనిఖీల్లో వెల్లడైనట్లు సమాచారం. ఈ అవకతవకలపై సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేసి, పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. "ప్రభుత్వ ధాన్యం సేకరణ, సీఎంఆర్ కేటాయింపుల్లో అవకతవకలకు పాల్పడే మిల్లర్లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం" అని అధికారులు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో జిల్లావ్యాప్తంగా అన్ని మిల్లుల్లో ఈ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని హెచ్చరించారు..

'దమ్మీలు ఇస్తే భయపడేవాళ్లం కాదు'..

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తప్పులు చేస్తే కేంద్ర హోంశాఖ చేతిలో ఉన్న అధికారాలతో వాటిని బయటపెట్టాలని సవాల్ విసిరారు. జనాలను పోగేసి దమ్మీలు ఇస్తే భయపడేవాళ్లు ఇక్కడ ఎవరూ లేరని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ పేరు చెబితే బీజేపీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాలు కాంగ్రెస్‌కు అండగా ఉన్నందునే వారి ఓట్లను తొలగించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బీజేపీ ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని అడ్లూరి డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీలు కోరుతున్నా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఉద్దేశమేంటని నిలదీశారు. రాజ్యాంగం ద్వారా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజలకు కల్పించిన ఓటు హక్కును హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా వెనుక అదానీ, అంబానీ ఉన్నారని మంత్రి ఆరోపించారు. దేశ సంపదను ఆ ఇద్దరు పారిశ్రామికవేత్తల చేతుల్లో పెడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎన్నికల ప్రక్రియపై బీజేపీని లక్ష్యంగా చేసుకుని అడ్లూరి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

కులగణన చేస్తారో..లేదంటే గద్దె దిగుతారో కేంద్రమే తేల్చుకోవాలి

-బీసీలను మోసం చేస్తున్న అమిత్ షా రాజీనామా చేయాలి
-జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చకపోతే బీజేపీని బీసీలే గోరి కడతారు
- బీసీలను మోసం చేసిన కేంద్ర మంత్రులకు దేశంలో ఎక్కడ కూడా పర్యటించే అర్హత లేదు
-వేముల మహేందర్ గౌడ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:
(తెలంగాణ పత్రిక) నవంబర్ 3

బీసీ కులగణన చేస్తామని హామీనిచ్చి పచ్చి మోసం చేసిన బీజేపీ పార్టీని వచ్చే ఎన్నికల్లో బీసీలే రాజకీయంగా ఆ పార్టీకి గోరి కట్టడం ఖాయమని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ బీజేపీపై ఫైర్ అయ్యారు. మంగళవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలోని 80 కోట్ల మంది బీసీల ప్రగాఢ ఆకాంక్షయిన బీసీ కులాల లెక్కలు చేపట్టాలని బీసీ సమాజమంతా దశాబ్దాలుగా పోరాటాలు చేస్తుంటే..ఎన్నికలలో లబ్ధి పొందడానికి బీసీ కులగణన చేస్తామని కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించి, తీరా జనగణన చేపడుతున్న ఈ సందర్భంలో ఓబీసీ కాలమ్ చేర్చకుండా బీసీలకు బీజేపీ ప్రభుత్వం తీవ్రని అన్యాయం చేస్తుందని మహేందర్ గౌడ్ ఆరోపించారు. బీసీ కులాల లెక్కలు లేకుంటే..బీసీలకు భవిష్యత్ లేదని, బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అస్తిత్వం కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న బీసీల ఓట్లతో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు పార్లమెంట్ సభ్యునిగా గెలిచి..కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న జి కిషన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. బీసీలను మోసం చేసిన కేంద్ర మంత్రులకు దేశంలో ఎక్కడా కూడా పర్యటించే అర్హత లేదని, భవిష్యత్తులో బీజేపీ జాతీయ నేతలు, కేంద్ర మంత్రులు తెలంగాణలో పర్యటిస్తే పార్టీలకతీతంగా బీసీ సమాజమంతా ఏకమై అడ్డుకుంటుందని మహేందర్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు. బీసీ కులగణన చేపట్టడం చేతకాకపోతే కేంద్ర హోం శాఖ పదవికి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు చారిత్రాత్మకంగా ఇంత అన్యాయం చేస్తున్న బీజేపీ అధిష్టానంపై బీజేపీలో చీము, నెత్తురు ఉన్న బీసీ నేతలు ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలపై



తిరుగుబాటు చేయాలని మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చేంత వరకు, బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్లను పెంచే వరకు కేంద్ర ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, డిసెంబర్ 14, 15 తేదీలలో వేలాది మందితో ఢిల్లీని ముట్టడించి..బీసీల తడాఖా ఎట్లుంటదో బీజేపీ ప్రభుత్వానికి రుచి చూపిస్తామని హెచ్చరించారు.

భూభారతి పెండింగ్ దరఖాస్తులు, రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి



-రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్
-మండలానికి రెండు సర్వే బృందాల కేటాయింపు, వేగంగా రీ-సర్వే పూర్తికి ఆదేశం
-జీఓ 59, 76 పెండింగ్ అంశాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి
-హైకోర్టు కేసుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచన
-రెవిన్యూ అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్, 03 (తెలంగాణ పత్రిక)

భూభారతి దరఖాస్తులు, రీ-సర్వే వివిధ జీఓలకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం భూభారతి పెండింగ్ అంశాలు, హైకోర్టు కేసులు, రీ-



సర్వే ప్రోగ్రామ్, జీఓ 59, జీఓ 76 పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై హైదరాబాద్ నుంచి రెవిన్యూ శాఖ కార్యదర్శి డీ.ఎస్ లోకేష్ కుమార్ అన్ని జిల్లాల రెవిన్యూ అదనపు కలెక్టర్లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు (రెవెన్యూ) కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూభారతికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైకోర్టు పరిధిలో ఉన్న భూ సంబంధిత కేసుల పరిష్కార ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రీ-సర్వే ప్రోగ్రామ్‌ను వేగవంతం చేసేందుకు గాను ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలను కేటాయించాలని, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న



జీఓ 59, జీఓ 76లకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో జీఓ 59, జీఓ 76 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఒక నిర్దిష్ట కాలమితిలో సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సమీక్షలో రెవిన్యూ శాఖ కార్యదర్శి ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలో భూభారతి పెండింగ్ పనులను, రీ-సర్వేను ప్రాధాన్యతా క్రమంలో వేగవంతం చేస్తామని తెలిపారు. మండలాల వారీగా రీ-సర్వే కోసం ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దించి, జీఓ 59, జీఓ 76 పెండింగ్ ఫైళ్లను, పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులు గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ పరిపాలనాధికారి బి. ప్రకాష్, డి, సెక్షన్ పర్యవేక్షకులు ధీరజ్, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు విజయ్,తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

-డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె
-న్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి
-సీఐటీయూ నాయకులు

దమ్మపేట / నవంబర్ 3 తెలంగాణ పత్రిక

ఆశా కార్యకర్తలకు ఎన్నికల సమయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ నాయకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దమ్మపేట, పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. దమ్మపేటలో.. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వ అధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ రకాల ఆరోగ్య



సేవలు అందిస్తూ నిరంతరం శ్రమిస్తున్న ఆశా కార్యకర్తలకు కేవలం రూ.9,900 మాత్రమే చెల్లించడం అన్యాయమన్నారు. కనీసం నెలకు రూ.18 వేల స్థిర వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు సునీత, రాధా, నాగమణి, వరలక్ష్మి, ప్రమీల, కుమారి తదితరులు పాల్గొన్నారు. పట్వారిగూడెంలో.. పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకట ప్రవీణ్‌కు ఆశా కార్యకర్తలు సమ్మె నోటీసు అందజేశారు. ఈ



సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు శారద మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని అనేక ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సంఘం నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, నాగమణి, భాగ్యమ్మ, కృష్ణవేణి, అంజలి, జైనవి, సరోజిని తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటగిరిలో పశువులకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ బర్ల మధుకర్

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 03.

మండల కేంద్రమైన కోటగిరి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సంక్షేమ, ఆరోగ్య పథకాలను పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువులకు క్రమం తప్పకుండా, సకాలంలో నట్టల మందులు వేయించడం వల్ల అవి వ్యాధుల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటాయని, తద్వారా పాల దిగుబడి గణనీయంగా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సాయి చందర్, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, పశువైద్య మైత్రి మిత్ర రాజేష్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



రమణమ్మ కుటుంబానికి అండగా నిలిచిన ఆమనగల్ కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న



కల్వకుర్తి నవంబర్. 3 తెలంగాణ పత్రిక

ఆమనగల్ మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన రమణమ్మ నిన్న రాత్రి. శివైక్యం చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు ఆమనగల్. 5 వార్డ్ కౌన్సిలర్ పాపి శెట్టి రామన్న వెంటనే శెట్టిపల్లి గ్రామానికి వెళ్లి రమణమ్మ గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ సందర్భంగా రమణమ్మ భర్తను ఓదార్చి, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతేకాకుండా వారి కుటుంబానికి అండగా నిలుస్తూ.. తన వంతు ఆర్థిక సహాయాన్ని రమణమ్మ భర్తకు అందజేశారు. కష్టసమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్నారు... ఈ కార్యక్రమంలో రమణ మిత్ర మండలి సభ్యులు. నూతన గంటి భాస్కర్ శ్రీను నాయక్ రమేష్ బుజ్జంగం. మరియు గ్రామ పెద్దలు.. వెంకటేష్. జంగయ్య. మల్లేష్. కుమార్. రాములు.కేసయ్య. రమేష్. సాయిలయ్య. మహేష్. చిన్న. యాదయ్య. తదితరులు పాల్గొన్నారు.

బియ్యం వ్యాపారులు, కిరాణా దుకాణాల యజమానులు తమ దుకాణాల్లో వినియోగదారులకు స్పష్టంగా కనిపించే విధంగా బియ్యం ధరల పట్టికలను తప్పనిసరిగా ప్రదర్శించాలి

-జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) నవంబర్ 3


జయశంకర్ భూపాలపల్లి ఐడిఓసీలో పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో బియ్యం వ్యాపారులు, కిరాణా అసోసియేషన్ ప్రతినిధులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యాన్ని విక్రయించాలని స్పష్టం చేశారు. నిర్ణీత ధరల కంటే అధికంగా వసూలు చేసినా, ధరల పట్టికలు ప్రదర్శించకపోయినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బియ్యం రకాల వారీగా గరిష్ట విక్రయ ధరలు
- బీపీటీ / కేఎన్ఎం రకం -- కిలో రూ.66
- ఆర్ఎన్ఆర్ / తెలంగాణ సోనా -- కిలో రూ.74
- హెచ్ఎంటీ / జేఎస్ఆర్ -- కిలో రూ.79

ప్రతి దుకాణంలోనూ పై ధరల వివరాలతో కూడిన పట్టికలను వెంటనే ఏర్పాటు చేయాలని, నాణ్యమైన బియ్యాన్ని నిర్ణీత ధరలకే వినియోగదారులకు అందించాలని వ్యాపారులకు సూచించారు. వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యాపారులందరూ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, తూనికలు కొలతల అధికారి శ్రీలత, మార్కెటింగ్ అధికారి , సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులు, పౌర సరఫరాల శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు, రైస్ ట్రేడర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేట ఆధ్వర్యంలో నూతన డి ఈ ఓ కు ఘన స్వాగతం



కరీంనగర్ నవంబర్ 3 తెలంగాణ పత్రిక

కరీంనగర్ జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా (డి ఈ ఓ) బాధ్యతలు స్వీకరించిన తిరుపతిరావు ను మంగళవారం ఆయన కార్యాలయంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ తిరుపతిరావు మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నేను ముందు వరసలో ఉంటానన్నారు. అలాగే ఎస్ జి ఎఫ్ అసోసియేషన్ల క్రీడల నిర్వహణను వ్యాయామ ఉపాధ్యాయులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్ జిల్లాపేట అసోసియేషన్ తెలంగాణ శాఖ అధ్యక్షులు బాబు శ్రీనివాస్ కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్ వీరన్న రామానంద తీర్థ శ్రీలత ఉమాదేవి ఉపాధ్యాయులు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

గవర్నర్ కోటలో పిడమర్తి రవికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

- డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్

ఖమ్మం ప్రతినిధి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక)



గవర్నర్ కోటాలో ఉన్న 3 ఎమ్మెల్సీ పదవులు త్వరలో తమ పదవీ కాలాన్ని కోల్పోతు ండటంతో నూతనంగా ఎంపిక చేసే ఎమ్మెల్సీ పదవుల్లో ఒక ఎమ్మెల్సీని మాదిగ సామాజిక వర్గమైన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవికి ఇవ్వాలని తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా కోరిపల్లి మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన ఉద్యమ కారుడని, అదేవిధంగా మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులుగా, డాక్టర్ పిడమర్తి రవి ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ఆయనకి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని అన్నారు. ఈ దావ మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ ఇచ్చే విధంగా పరిశీలన చేయాలని ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునగలేటి వీరస్వామి మాదిగ, బహు జన నాయకులు రాయల శ్రీనివాస్, మంద కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు మండల డీవై ఎఫ్ఐ కన్వీనర్‌గా తాళ్లపల్లి ప్రణయ్

నంగునూరు, నవంబరు 3 (తెలంగాణ పత్రిక):




భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య సిద్దిపేట జిల్లా నంగునూరు మండల సమన్వయకర్తగా రాజగోపాల పేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి ప్రణయ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ సంస్థ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ.. మండలంలోని యువత, నిరుద్యోగ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంతోమంది యువకులు చదువులు పూర్తి చేసుకున్నప్పటికీ తగిన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం మండలంలో పరిశ్రమలు, ప్రైవేటు సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. ఏర్పాటు చేసే పరిశ్రమలు, సంస్థల్లో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డీవైఎఫ్ఐ నూతన మండల కన్వీనర్ గా ఎన్నికైన తాళ్ళపల్లి ప్రణయ్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగ సమస్యల పరిష్కారం, విద్యార్థుల హక్కుల సాధన కోసం యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.

అంగన్వాడి కేంద్రాలు తనిఖీ సిడిపిఓ నందిని



పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 3.

పోతంగల్ మండలంలోని తిరుమలాపూర్ చేతన్ నగర్ హంగర్గ ఫారం కేంద్రం 1, 2, కేంద్రాలను ఇన్చార్జి సిడిపిఓ నందిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె టీచర్లతో మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాలలోని రిజిస్టర్లను పరిశీలించి పెండింగ్ లో ఉన్న రిజిస్టర్ లను సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రీస్కూల్ నందు పిల్లల హాజరు శాతం పెంచాలన్నారు .మెను ప్రకారం పిల్లలకు వంట చేయాలని ఆదేశించారు. కేంద్రాల నందు చుట్టుపక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం పిల్లల తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తల్లులకు పలు సూచనలు చేశారు. పిల్లలకు బరువులను చూశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కొమరమ్మ అంగన్వాడి టీచర్లు అనిఫ్ ఫాతిమా జెండా దురుపతి గంగామణి దృపతి బాయి ఆయమ్మలు అంగన్వాడి పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీల్లో మగ్దుంపూర్ విద్యార్థిని సత్తా!





-జోనల్ స్థాయిలో ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపించిన సాత్విక

-సిద్ధిపేట జట్టు విజయంలో కీలక పాత్ర

-గ్రామానికి, పాఠశాలకు గర్వకారణం

నంగునూరు, నవంబరు 3(తెలంగాణ పత్రిక):

క్రీడా మైదానంలో మగ్దుంపూర్ విద్యార్థిని సత్తా చాటింది. వాలీబాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంది. సంగారెడ్డి జిల్లాలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని గంగరబోయిన సాత్విక విశేష ప్రతిభ కనబరిచింది.

ప్రత్యర్థులపై వరుస విజయాలు..

జోనల్ స్థాయి పోటీల్లో సంగారెడ్డి, మెదక్ జిల్లాల జట్లపై సిద్ధిపేట జిల్లా జట్టు విజయభేరి మోగించింది. ఈ విజయాల్లో సిద్ధిపేట జిల్లా తరపున బరిలోకి దిగిన సాత్విక కీలక పాత్ర పోషించింది. తన ఆటతీరుతో జట్టు విజయానికి వెన్నుదన్నుగా నిలిచింది. అండర్-14 బాలికల జట్టుకు ఎంపికై తన ప్రతిభను మరింతగా చాటుకుంటోంది.

గురువు శిక్షణ.. విద్యార్థిని ప్రతిభ!

వ్యాయామ ఉపాధ్యాయుడు తడకంటి రాజు మార్గదర్శకత్వంలో సాత్విక వాలీబాల్‌లోని మెళకువలు నేర్చుకుంది. నిరంతర సాధన, పట్టుదలతో జోనల్ స్థాయిలో రాణించి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది.

అభినందనల వెల్లువ..

సాత్విక ప్రతిభను, ఆమెకు శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు తడకంటి రాజును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్ అభినందించారు. ఉపాధ్యాయులు జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, భైరు సత్తయ్య, దీకొండ గోవర్ధన్, అదిరాల సాయినాథ శర్మ, ముస్మీరు రాజయ్య, అనరాజు స్వప్న తదితరులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోనూ అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని సాత్విక విజయం మరోసారి నిరూపించిందని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



కోమటిపల్లిలో గుడుంబా సమస్యపై పోలీసుల దృష్టి

-గుడుంబా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటాం -- ఎస్సై మధుకర్

-అక్రమ గుడుంబాను అరికట్టాలని గ్రామస్థుల విజ్ఞప్తి.. కమ్యూనిటీ పోలీసింగ్‌లో పాల్గొన్న గ్రామ పెద్దలు, యువకులు

మంగపేట, నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):



మంగపేట మండలం కోమటిపల్లి గ్రామంలో గుడుంబా సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా నూతన ఎస్సై మధుకర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గ్రామస్థులతో కమ్యూనిటీ పోలీసింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. గ్రామంలో కొంత కాలంగా గుడుంబా తయారీ, విక్రయాలు పెరిగిపోయాయని, దీంతో అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుడుంబా అలవాటు వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని, ప్రాణనష్టాలు కూడా సంభవిస్తున్నాయని తెలిపారు. అక్రమ గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలను అరికట్టి గ్రామాన్ని గుడుంబా రహితంగా మార్చేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సైని కోరారు. గ్రామంలోని ఇతర స్థానిక సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.గ్రామస్థుల విజ్ఞప్తులపై ఎస్సై మధుకర్ స్పందిస్తూ.. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని, అక్రమంగా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కోమటిఎల్లిని గుడుంబా రహిత, నేరరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ.. ఎస్సైకి సన్మానం



సమావేశం అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఎస్సై మధుకర్ చేతుల మీదుగా ఆహార భద్రత స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు నూతన ఎస్సై మధుకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దామేర సారయ్య, కారుపోతుల నర్సయ్య గౌడ్, మసిరెడ్డి వెంకట్ రెడ్డి, పాషా, లోడే కృష్ణ గౌడ్, వెంకట్ రెడ్డి, ఎస్సీ మాల కుల పెద్ద ఉగ్గుమల్ల మధర్, యాలం అశోక్, కారుపోతుల మణివర్మ గౌడ్, దామేర లింగమ్మ, నాగేల్లి మహేష్, మహమ్మద్ ఖాజా బాబా, మహమ్మద్ పాషా, మల్యాల నరేష్ కుమార్, పురం సంపత్, భుర్గుల సతీష్‌తో పాటు వివిధ యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం

- నేల ఆరోగ్య పరిరక్షణ, భూసార సంరక్షణ, యాసంగిలో పంటల మార్పిడి పై రైతులకు అవగాహన

-మండల వ్యవసాయ అధికారి రాజు.

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 3.



కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాజు ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేల ఆరోగ్యం భూసార పరిరక్షణ, నేల నాణ్యత పెంపుదల మరియు పంటల మార్పిడి ఆవశ్యకతపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ..... నేల ఆరోగ్యం బాగుంటేనే పంటల దిగుబడి, నాణ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు దీర్ఘకాలికంగా మంచి ఆదాయం లభిస్తుందన్నారు. రైతులు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా పంటలకు అవసరమైన పోషకాలను మాత్రమే సమతుల్యంగా వినియోగించాలని సూచించారు. రసాయన ఎరువులను అవసరానికి మించి వినియోగించకుండా, పశువుల ఎరువు, కంపోస్టు, పచ్చిరొట్ట ఎరువులు వంటి సేంద్రియ పదార్థాలను భూమిలో కలపడం ద్వారా నేలలో సేంద్రియ కర్బన శాతాన్ని పెంచుకోవాలన్నారూ. పంట మార్పిడి పాటించడం వల్ల నేల సారవంతం కాపాడటంతో పాటు చీడపీడలు, తెగుళ్ల ఉధృతిని తగ్గించుకోవచ్చన్నారు. రానున్న యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు ఏర్పడే అవకాశాలు, భూగర్భ జలమట్టం తగ్గుదల మరియు నీటి వనరుల పరిమితిని దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరం కలిగిన వరి పంట సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలైన శనగ, మినుము, పెసర, కుసుమ మరియు ఇతర అనుకూల పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు పంటల ఎంపికలో తమ భూముల స్వభావం, నేల రకం, అందుబాటులో ఉన్న నీటి వనరులు, మార్కెట్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. పంటల మార్పిడి ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవడంతో పాటు సాగు ఖర్చులను నియంత్రించి, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచుకోవచ్చని వివరించారు.

ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు:

ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకుని, పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించాలి.
రసాయన ఎరువుల వాడకాన్ని సమతుల్యంగా పాటించి, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలి.
ఒకే పంటను పదేపదే సాగు చేయకుండా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలి.
యాసంగిలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి.
తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి, ఆదాయం పొందే పంటల సాగు పద్ధతులను అవలంబించాలి.
వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించాలి.
నేలను కాపాడుకుందాం -- భూసారాన్ని పెంచుకుందాం -- నీటిని పొదుపు చేద్దాం -- పంటల మార్పిడితో రైతు ఆదాయాన్ని పెంచుకుందాం అనే నినాదంతో రైతులందరూ ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పుప్పల గంగారం, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జగదీష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతన్నలు కరువు పట్ల ఆలోచన చేయాలి







-సూపర్ ఎల్నినో ద్వారా కరువు..
-ప్రతిపక్షాల ఆరోపణలు నమ్మవద్దు..
-కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తోంది..
-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు, కొత్తపల్లి, మూలసాల, బోజన్నపేట, హనుమంతునిపేట, మారేడుగొండ, గుర్రాంపల్లి, చీకురాయి గ్రామాల్లో పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ చందపల్లిలో ఐకేపీ – సింగిల్ విండో వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసిరాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సూపర్ ఎల్నినో కారణంగా భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు. కరువు పట్ల రైతన్నలు ఆలోచన చేయలని యాసంగిలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సమృద్ధిగా పండే మొక్కజొన్న (మక్కలు), శెనగ వంటి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు పంటలను సాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దలారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకు మండలంలో ఐకేపీ మరియు సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. రైతు తన పంట అమ్మిన రెండు రోజుల్లోనే తన ఖాతాలో డబ్బులు జమ అవుతాయని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని ధాన్యం కొనుగోళ్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు మరియు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచనలు చేశారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలి

-సర్పంచ్ బెల్లి అశోక్,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి కంబాలపల్లి మహేష్



యాచారం నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):-

యాచారం మండలం,మాల్ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను వెంటనే పునరుద్ధరించి,ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతూ ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సర్పంచ్ బెల్లి అశోక్,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి కంబాలపల్లి మహేష్ వినతిపత్రం అందజేశారు.అశోక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, విద్యార్థులు నిత్యం బస్సుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు సమయానికి పాఠశాలలు,కళాశాలలకు చేరుకునేలా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని,ప్రజల సౌకర్యార్థం బస్టాండ్‌ను పునరుద్ధరించాలని కోరారు.ఎమ్మార్పీఎస్ యాచారం మండల అధికార ప్రతినిధి కంబాలపల్లి మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికుల రవాణా సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు.మాల్ బస్టాండ్‌ను పునరుద్ధరించి,గ్రామానికి అవసరమైన బస్సులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

-మెదక్ జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ

పాపన్నపేట,నవంబర్ 03 :(తెలంగాణ పత్రిక)

ఎలినినో ప్రభావం మూలంగా వర్షాలు పడక పంటలు ఎండి పోతున్నాయని, కరువు నివారణ చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ఆరోపించారు.మంగళవారం రోజు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరువు నివారణతో జిల్లాలో ఖరీఫ్ సీజన్ తీవ్రమైన సంక్షోభం ఎదురుకుంటుందన్నారు.మెదక్ జిల్లాలో 21 మండలాలు ఉంటే కేవలం ఒకే ఒక్క మనోహరబాద్ మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ప్రకటించటం విడ్డూరంగా ఉందని, ఇది ఎంత వరకు సమంజసమో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు.మిగతా మండలాల్లో పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలవు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎకరానికి పంట నష్టం రూ.50000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లాలో తాగు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని,త్రాగు నీటి సరఫరా కోసం ప్రత్యేమ్నాయ చర్యలు చేపట్టి ప్రజలను ఆదుకోవాలని కోరారు. జిల్లాలో రైతులు వేసిన పంటల వివరాలను ప్రకటించి,ఎన్ని ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి తదితర వివరాలను వ్యవ సాయ శాఖ అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు.గ్రామం యూనిట్గా పంట నష్టాన్ని లెక్కించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎండిపోయిన రైతుల పంటల ను పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా అధికారులు ఎండిన పంటలను నిర్ధిష్టంగా అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని పక్కదారి పట్టించి సీఎంఆర్ అప్పగించని రైస్ మిల్లర్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎంఆర్ కోసం సేకరించిన ధాన్యంలో 3029 టన్నుల బియ్యం తక్కువగా ఉన్నాయని గుర్తించిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని



ప్రశ్నించారు.జిల్లాలో రైస్ మిల్లులో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు.

భాజపా ఓబీసీ మోర్చా మండల అధ్యక్షునిగా కృపాకర్ నియామకం



పాలకుర్తి,నవంబర్ 03(తెలంగాణ పత్రిక):

భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ఓ.బి.సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మెరబోయిన్ సుధాకర్ ముఖ్య అతిథి సమక్షంలో బొమ్మేర గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దేవసాని కృపాకర్ ను ఓ బి సి మోర్చా మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో బీసీలకు పెద్దపిట వేయడం జరుగుతుందని, ప్రధాని నరేంద్ర మోడీ గారు బీసీ సామాజిక వర్గానికి చెందినవారు అని, అదేవిధంగా బీసీలకు సమన్యాయం జరిపేటువంటి ఏకైక పార్టీ బిజెపి మాత్రమేనని బిసి సామాజిక వర్గానికి చెందిన ప్రజలంతా భారతీయ జనతా పార్టీని ఆదరించాలని రానున్న రోజుల్లో బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కృపాకర్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మండల అధ్యక్షుడు మారం రవి కుమార్,జిల్లా నాయకులు దొంగరి మహేందర్,కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్ లకు ధన్యవాదాలు తెలిపారు.

నూతన ఎస్సై మధుకర్‌కు బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం

-మంగపేటకు స్వాగతం సార్ అంటూ ఆత్మీయంగా ఆహ్వానం
-తాటి కృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో సన్మానం

మంగపేట, నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):

మంగపేట పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మధుకర్‌కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు జిల్లా నాయకుడు తాటి కృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై మధుకర్‌కు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. మంగపేటకు స్వాగతం సార్ అంటూ ఆప్యాయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మంగపేట మండలానికి సమర్థవంతమైన అధికారి రావడం సంతోషకరమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితుల సమస్యలను ఓపికగా విని న్యాయం చేయాలని కోరారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆకాంక్షించారు. మంగపేట ప్రజల మన్ననలు పొందుతూ మంచి పేరు సంపాదించాలని అభిలషించారు. నూతన ఎస్సై మధుకర్ మాట్లాడుతూ.. మంగపేటలో బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని, తనకు ఆప్యాయంగా



స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సేవకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాటి కృష్ణ, ఎండీ యూనస్, చిట్టిమల్ల సమ్మయ్య, నూనె లింగయ్య, తుక్కని శ్రీనివాస్, పబ్బోజు సత్యనారాయణచారి, ఎండీ అయూబ్, ఎలవర్తి శ్రీనివాస్, దంతనపల్లి నరేందర్, మల్‌రెడ్డి సుధాకర్ రెడ్డి, ఎండీ రాజాసాహెబ్, మూగల రమేష్, గాదె శ్రీనివాసచారి, మూగల రాము, సుంకోజు ప్రశాంత్, కొలుకుల దేవా, నిమ్మగడ్డ ప్రవీణ్, గోగులమూడి తంబి, గొడుగు నరేష్, దూలగొండ సాంబశివరావు, ఎర్ర వెంకటేష్, మంచాల నాగేంద్ర బాబు, యాలం శ్రీనుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి సేవ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూల్లో మిల్లెట్స్ రాగి జావా పంపిణి



జగిత్యాల, నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని తారకరామ నగర్ తెలుగు మీడియం జిల్లా పరిషత్ హై స్కూల్లో శ్రీ సత్య సాయి సేవ సమితి ట్రస్ట్ ద్వారా స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ గ్లాసులు మిల్లెట్స్ రాగి జావా పంపిణీ చేశారు. ట్రస్ట్ ఇంచార్జ్ నరేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జెల్ల రవీందర్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారానికి మూడు రోజులు మిల్లెట్స్ రాగి జావా ఉంటుందని శ్రీ సత్య సాయి సేవ సమితి ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. జెల్ల రవీందర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పోషకాలతో కూడిన మిల్లెట్స్ రాగి జావా పంపిణీ చేస్తున్నందుకు ట్రస్ట్ వారిని అభినందించి ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ (సివిల్స్) పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):

టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ (సివిల్స్) పరీక్షను నవంబర్ 6 7 తేదీల్లో జేఎన్‌టీయూహెచ్ ఇంజనీరింగ్ కాలేజ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. ఈ పరీక్ష కంప్యూటర్ ఆధారిత విధానంలో (సీబీటి) ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:00 గంటల వరకు రెండు షిఫ్టులో నిర్వహించబడుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని జేఎన్‌టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నాచుపల్లి కొండగట్టు కొడిమ్యాల మండలంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతోపాటు సైబర్ పోలీసుల ద్వారా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే సమాచార వ్యాప్తిని పర్యవేక్షించాలని సూచించారు. పరీక్ష సమయంలో నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ విద్యుత్ ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో ప్రథమ చికిత్స అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని వైద్యారోగ్య శాఖకు సూచించారు. పరీక్ష సమయంలో అంతరాయం లేని ఇంటర్నెట్ సదుపాయం కల్పించడంతో పాటు సీసీ కెమెరాలు నిరంతరం పని చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు పరీక్ష ఏర్పాట్లను వ్యక్తిగతంగా పరిశీలించి ఏవైనా లోపాలు ఉంటే పరీక్ష ప్రారంభానికి ముందే సరి చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు తమ హాల్‌టికెట్‌లో పేర్కొన్న సూచనలను తప్పనిసరిగా



పాటిస్తూ నిర్ణీత సమయానికి గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

ఘనంగా డాక్టర్ ఎల్. రమణ తనయుడు ఎల్. మణికంఠ జన్మదిన వేడుకలు

-వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు అన్నదానం స్వీట్లు పండ్ల పంపిణీ



జగిత్యాల, నవంబరు 3 (తెలంగాణ పత్రిక):

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ తనయుడు డాక్టర్ ఎల్ మణికంఠ జన్మదిన వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ మణికంఠ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆవాసంలోని విద్యార్థులకు ఒక్క రోజు భోజనం ఖర్చు అందజేసి వారికి స్వీట్లు పండ్లను పంపిణీ చేశారు. మానవతా దృక్పథంతో విద్యార్థుల మధ్య ఈ వేడుకలు జరపడం పట్ల వాల్మీకి ఆవాస నిర్వాహకులు బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్లు కోరుకంటి రాము తోట హరీష్ నాయకులు అజ్జర్ మహమ్మద్ ఖాన్ పులి మల్లేశం గౌడ్ వసీం మహమ్మద్ అలీ గాజుల శ్రీనివాస్ గుండేటి మారుతి తదితరులు పాల్గొన్నారు.

జగ్గసాగర్ ఆత్మకూర్ గ్రామాల్లోని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



జగిత్యాల, నవంబరు 3 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన మౌలిక సదుపాయాలు పాఠశాల నిర్వహణ తదితర అంశాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి చదువుల పురోగతిని పరీక్షలకు చేస్తున్న సన్నద్ధతను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికా బద్ధంగా చదువుతూ మంచి మార్కులు సాధించాలని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ పదవ తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడేలా అందరూ సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు.

వరి పంటకి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

తెలంగాణ పత్రిక నవంబర్ 03

ఓదెల . మండలం లోని గోపరపల్లి, బాయమ్మపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో ఎల్ నినో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మాట్లాడుతూ ఎల్ నినో వలన తీవ్రమైన కరువు పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుంది అని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోతాయి అని తెలిపారు. రైతు సోదరులు వరి పంట అధిక నీటి వినియోగం చేసే పంట కాబట్టి రైతు సోదరులు వరి పంట కి ప్రత్యామ్నంగా ఆరు తడి పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ లు కిరణ్ ,రాకేష్, గోపరపల్లి సర్పంచ్ మద్దినవేనీ రవి, బయమ్మపల్లి సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజ పటేల్ తోపాటు ఆయా గ్రామాల వార్డు మెంబెర్స్, రైతులు పాల్గొన్నారు.



ఘనంగా కామ్రే డ్ చండ్ర పుల్లారెడ్డి 42వ వర్ధంతి సభ





రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 03:

సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ ఏ ఐ ఎఫ్ టి యు న్యూ జిల్లా కార్యాలయం ఆవరణలో సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ప్రసాద్ అన్న జెండా ఆవిష్కరణ చేయగా అనంతరం కామ్రేడ్ సోమిశెట్టి దశరథం సభ అధ్యక్షతన శాంతినగర్ ఆదర్శ పద్మశాలి సంఘం భవనంలో వర్ధంతి సభ జరిగినది ఈ సభలో కామ్రేడ్ ప్రసాద్ అన్న ప్రసంగిస్తూ దేశంలో జరిగినటువంటి విప్లవోద్యమంలో అమరులైనటువంటి అమరవీరులను స్మరించుకుంటూ రాజ్యం కొనసాగించిన బూటకపు ఎన్కౌంటర్లలో అమరులైన కామ్రేడ్స్ వయోభారంతో అనారోగ్యంతో అమరులైనటువంటి కామ్రేడ్స్ అందరికీ విప్లవ జోహార్లు తెలుపుతూ వారు నడిచిన బాటలో మనమంతా నడవాలని వారు ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని ఆ మార్గంలో విప్లవం ఒకటే మన ముందు ఉన్న కర్తవ్యం అని నేడు రాజ్యంలో బూర్జవ దళారి పరిపాలకులు ప్రజల మీద పెను భారం మోపుతూ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ మతపరమైన విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజలను విచ్ఛిన్న పరుస్తూ ధనార్జనే ధ్యేయంగా దోపిడీ మార్గమే రాజకీయ మార్గంగా ఎంచుకొని ప్రజల హక్కులను ప్రజల ఆస్తులను కొల్లగొడుతూ వారు మాత్రమే ఆర్థికంగా బలపడుతూ ప్రజల నెత్తిన మోయలేని అప్పుల భారాన్ని మోపుతూ నిత్యవసర ధరలు ఆకాశం అంటిన అవి ఏవి పట్టనట్టుగా దళారి పెట్టుబడిదారులకు బహుళ జాతి కంపెనీలకు ఊడిగం చేస్తూ కాలం వెళ్లదీస్తూ ఉన్నారు . ఈ బూర్జువా రాజకీయ దళారీ వ్యవస్థను పాల ద్రోలి ప్రజా వ్యవస్థను కాపాడాలంటే పోరాటమే మార్గం అని ప్రజలంతా ఆ దిశగా సన్నద్ధం కావాలని అందుకు ఈ వర్ధంతి సభ స్ఫూర్తి కావాలని తెలిపినారు ఇంకా ఈ కార్యక్రమంలో కామ్రేడ్ సోమిశెట్టి దశరథం,కామ్రేడ్ వొల్లాల కిషోర్ కామ్రేడ్ భామండ్ల రవీందర్, ఎర్ర జెండా బీడీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మచ్చ అనసూయ, కామ్రేడ్ బి సంగీతక్క జక్కని త్రివేణి, ముత్తంగి వసంత,మాసం అంజనేయులు,కొండ శ్యామ్ ఎర్రజెండా పవర్లూమ్ కార్మిక సంఘం నాయకులు గుజ్జే దేవదాస్,ఆకైనా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





ఐదు రకాల పంటలు సాగు చేస్తూ. ఆదర్శంగా నిలుస్తూ

-మానాలలో నీటిని సద్వినియోగం చేసుకుంటూ పంటలు సాగు చేస్తున్న రైతు తూము గంగాధర్

-పరిశీలించి.. అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 03: జిల్లాలో రుద్రంగి మండలం మానాలలో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుంటూ.ఐదు రకాల పంటలు సాగు చేస్తున్నారు రైతు తూము గంగాధర్. విభిన్న రకాల పంటలు వేసి.. మంచి ఆదాయం వచ్చేలా ముందుకు సాగుతున్నారు ఆ రైతు. క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించి రైతును అభినందించారు. రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన తూమ్ గంగాధర్ తన ఎకరం 20 గుంటల విస్తీర్ణంలో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుంటూ.. ఐదు రకాల పంటలు సాగు చేస్తున్నారు. పసుపు 20 గుంటలు, వెల్లుల్లి పది గుంటలు, ఉల్లిగడ్డ పది గుంటలు, మిర్చి పది గుంటలు, కొత్తిమీర పది గుంటల్లో సాగు చేస్తున్నారు. ఉన్న నీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ.. ఆయా పంటలు సాగు చేస్తున్నారు.



ఎక్కడ విక్రయిస్తారు..?

ఐదు రకాల పంటలు సాగు చేస్తున్నారు రైతు తూము గంగాధర్ వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పసుపు, వెల్లుల్లి ఇతర పంటలను పరిశీలించి.. పంట ఎన్ని రోజులకు కోతకు వస్తుంది? ఎంత దిగుబడి వస్తుంది?ఎక్కడ విక్రయిస్తారు? ఎంత ఆదాయం వస్తుందో ఆరా తీశారు. పసుపు స్థానిక లేదా కోరుట్ల, మెట్ పల్లి, నిజామాబాద్ కేంద్రాలకు తరలించి అమ్ముతామని రైతు చెప్పారు. మిగతా పంటలకు స్థానికంగా మార్కెట్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు. పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి సంపత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అష్టల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



ఉర్సు వేడుకల్లో పాల్గొన్న పద్మాదేవేందర్‌రెడ్డి



-ఘన స్వాగతం పలికిన బాచారం గ్రామ సర్పంచ్ పవిత్ర దుర్గయ్య..

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 03 నవంబర్

పాపన్నపేట మండలం బాచారం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉర్సు వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సొంగ.పవిత్ర దుర్గయ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని మహిళలతో ఆప్యాయంగా ముచ్చటించిన పద్మాదేవేందర్‌రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ముస్లిం మత పెద్దలు సయ్యద్ ఏజుదానిహుస్సేన్, కూతుబుహుస్సేన్, జాకీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్సు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా నిర్వహించుకునే పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఉర్సు వేడుకలు భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో మతసామరస్యాన్ని, పరస్పర గౌరవాన్ని చాటిచెబుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ఉర్సు వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జగన్, సర్పంచులు కాశీనాథ్‌రావు, సురేష్, దశరథ్, మాజీ సర్పంచులు గురుమూర్తి, లింగారెడ్డి, మల్లేశం, శ్రీనాథ్, సంగప్ప, నాయకులు సీహెచ్. భిక్షపతి, దుర్గయ్య, పోలీస్ లక్ష్మణ్,రాము, జానకి బాలు, జెట్టిగారి కృష్ణ,దత్తు,చారి,మెదక్ మున్సిపల్ కౌన్సిలర్లు జుబేర్ అహ్మద్, సోహెల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సేవలలో అలసత్వాన్ని సహించేది లేదు కలెక్టర్



-పారదర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా
-తాసిల్దారు చిత్తశుద్ధితో పని చేయాలి
-రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి రీ సర్వే లక్ష్యం
-భూముల రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదు
-భూ సర్వే వివరాలు పరిశీలనలో నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరిస్తున్న వెల్దుర్తి తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలి
-తాసిల్దార్ లో క్షేత్రస్థాయిలో ఉండాలి మీ మండలాల్లో సర్వే పై సమగ్ర అవగాహనతో ఉండాలి
-రెవెన్యూ పరమైన అంశాలలో ప్రతి అంశాన్ని తాసిల్దార్లు బాధ్యతాయుతంగా పరిష్కరించాలి.
-కలెక్టర్ ప్రతిమ సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 నవంబర్

రెవెన్యూ సేవలలో అలసత్వాన్ని సహించేది లేదని పారదర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా తాసిల్దారు చిత్తశుద్ధితో పని చేయాలి భూముల రీ సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యాన్ని వీడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ తాసిల్దారులను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో భూధార్, ల్యాండ్ రీ సర్వే, ధాన్యం కొనుగోలు, త్రిబుల్ ఆర్ , ప్రజావాణి పెండింగ్ సమస్యలు, సంబంధిత రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు తాసిల్దారులతో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లాలో రెవెన్యూ పరమైన అంశాలలో పక్కా ప్రణాళికతో పారదర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. రెవెన్యూ సేవలలో ఆలస్యాన్ని సహించేది లేదని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. భూముల సమగ్ర రీ-సర్వే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మరియు భూ రికార్డుల్లో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను మెదక్ జిల్లాలో క్షేత్రస్థాయిలో పటిష్టంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. -సర్వే లక్ష్యాలు, ప్రక్రియ, రైతులకు కలిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించి వారి



సహకారం పొందాలని సూచించారు.భూ రీ సర్వే విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా రైతులకు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలోనే సరిహద్దుల గుర్తింపు జరపాలి. అని చెప్పారు.విధుల్లో నిర్లక్ష్యం వహించే తాసిల్దారుల దగ్గర నుండి మండల సర్వేయర్లు లేదా లైసెన్స్డ్ సర్వేయర్లపై కఠిన చర్యలు ఉంటాయని, అవసరమైతే సస్పెన్షన్ వేటు వేస్తామని హెచ్చరించారు. ఆధార్ కార్డు తరహాలోనే ప్రతి భూభాగానికి 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య అయిన భూదారి నెంబర్ను కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు రీ-సర్వే ఆధారంగా భూదార్ నెంబర్, ల్యాండ్ బేస్డ్ మ్యాప్ (గాదీవీ) అనుసంధానం చేయడం ద్వారా భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఫోర్జరీలకు తావులేకుండా పక్కాగా రికార్డులు రూపొందుతాయని స్పష్టం చేశారు. పెండింగ్ కోర్టు కేసులు - రెవెన్యూ వివాదాలు వివిధ కోర్టుల్లో మరియు ట్రిబ్యునళ్లలో పెండింగ్లో ఉన్న భూ వివాదాల కేసులకు సంబంధించి రెవెన్యూ అధికారులు తగిన రికార్డులతో కౌంటర్ అఫిడవిట్లను సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అటవీ మరియు రెవెన్యూ శాఖల మధ్య సరిహద్దు వివాదాలు ఉన్న భూములపై జాయింట్ ఫీల్డ్ సర్వేలు నిర్వహించి, శాస్త్రీయ పద్ధతిలో సరిహద్దులను ఖరారు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న అర్హులైన పేదలకు జీవో 59 కింద ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. క్షేత్రస్థాయి పరిశీలనను క్షుణ్ణంగా పూర్తి చేసి, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిజమైన లబ్ధిదారుల దరఖాస్తులను మాత్రమే ఆమోదించాలని, పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో తహసీల్దార్లు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ, నిర్దేశిత గడువులోగా రీ-సర్వే మరియు రికార్డుల ప్రక్షాళన పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సర్వే ద్వారా ప్రతి భూమికి భూదార్ నంబర్ కేటాయించడంతోపాటు ఎల్బీఎం ద్వారా భూముల హక్కులు, సరిహద్దులకు స్పష్టత ఏర్పడుతుందని తెలిపారు. భూములు రి సర్వే జరిగేటప్పుడు తాసిల్దార్లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో



అందుబాటులో ఉండి

సర్వే టీమ్స్ సర్వే చేస్తున్న విధానాన్ని

తప్పనిసరిగా పరిశీలించాలని భూముల రీ సర్వే రైతుల సమక్షంలోనే చేపట్టే విధంగా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలనకు వెళ్ళినప్పుడు వెల్దుర్తి మండల తాసిల్దార్ సర్వే నిర్వహణ తీరు తెలియకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నగేష్ ను ఆదేశించారు.సర్వే సెటిల్మెంట్ తర్వాత భూముల క్రయ విక్రయాలు పారదర్శకంగా సాగేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. సర్వే పూర్తయిన తర్వాత పట్టాదారు పాసుపుస్తకాలు, పహాణీ పత్రాలు మరింత... సులభం అవుతాయని చెప్పారు. అంతకుముందు భూధార్ ,రీ సర్వే ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అనుభవాలను వారి మాటలలో స్వయంగా తెలుసుకున్నారు. ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ కోసం జీవో 59 కింద వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుదారుల అర్హతలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి, అనర్హుల చేతుల్లోకి ప్రభుత్వ భూములు పోకుండా జాగ్రత్త వహించాలని, నివేదికలను త్వరగా సమర్పించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత ఫిర్యాదులపై తహసీల్దార్లు తక్షణమే స్పందించాలని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రెవెన్యూ యంత్రాంగం జవాబుదారీతనంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి పెండింగ్ సమస్యలపై ప్రతిఘటన పరిష్కరించాలన్నారు, త్రిబుల్ ఆర్ సమస్యలపై తాసిల్దార్లతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని ప్రస్తుతం జిల్లాలో 530 సెంటర్లు ప్రారంభించాల్సి ఉండగా 280 సెంటర్స్ ప్రారంభించామన్నారు 14 సెంటర్ల నుండి 412 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు.ల్యాండ్ అక్విజిషన్

లక్ష్యాలను పూర్తి చేయాలి అన్నారు

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ మహమ్మద్శ్రీఅహ్మద్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి,నర్సాపూర్ రామకృష్ణ, తూప్రాన్ బావయ్య, సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ ను సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తింపు

-భీమారం ఎస్ఐ ఏ. రాజేందర్

భీమారం, నవంబర్ 03, తెలంగాణ పత్రిక:



భీమారం మండల కేంద్రానికి చెందిన చెన్నూరి విశ్వనాథ్ అనే వ్యక్తి తన శాంసంగ్ మొబైల్ ఫోన్ గత మూడు నెల ల క్రితం ఎక్కడో పోగొట్టుకోవడం జరిగింది. బాధితుడు భీమారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించి న పోలీసులు ఆ మొబైల్ ఫోన్ వివరాలను సి ఇ ఐ ఆర్ (సెంట్రల్ ఇక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్లో నమోదు చేసి, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో మొబైల్ ఫోన్ను గుర్తించి అలా స్వాధీనం చేసుకున్నా మొబైల్ ఫోన్ను పోగొట్టుకున్న బాధితుడు చెన్నూరి విశ్వనాథ్కు మంగళవారం రోజున భీమారం పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ రాజేందర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఈ మొబైల్ ఫోన్ను గుర్తించి బాధితుడికి అందజేయడంలో ముఖ్య భూమిక పోషించిన సి ఇ ఐ ఆర్ పోర్టల్ నిర్వాహకులు ఎం.డి. నసీర్ ను ప్రత్యేకంగా ఎస్ ఐ రాజేందర్ అభినందించారు. అదేవిధంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి పొందేందుకు మండల ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, సి ఇ ఐ ఆర్ పోర్టల్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



తెలంగాణ పత్రిక ఓదెల నవంబర్ 03

ఓదెల: మండలం గుంపుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉప్పుల సంపత్ తండ్రి మల్లేష్ మృతి చెందడంతో కుటుంబాన్ని పరామర్శించారు. మల్లేష్ మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గుంపుల గ్రామానికి చేరుకుని మల్లేష్ పార్థివదేహానికి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మల్లేష్ మృతి పట్ల ఆయన విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



మల్కాపూర్: గ్రామంలోని చావిడి వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తున్నారు. కార్డులు పొందాల్సిన లబ్ధిదారులు చావిడి వద్దకు వచ్చి తమ కార్డులను తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ రాజేశ్వరి సుభాష్, ఉపసర్పంచ్ మంజుల, రేషన్ డీలర్ సుదర్శన్, గ్రామ పంచాయతీ అధికారి పరశురాం రెడ్డి పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను సజావుగా నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా ఎన్నికైన చంద్రధన గ్రామానికి చెందిన ఎదురే వెంకటేష్

కల్వకుర్తి నవంబర్ 3 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామానికి చెందిన ఎదురే వెంకటేష్ ను గుర్తించి బిజెపి అధిష్టానం తలకొండపల్లి మండల్ బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా ఎన్నికైన వెంకటేష్ బిసి మాజీ కమిషన్ సభ్యులు ఆచారి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు

తహసీల్దార్, ఎంపిడిఓ కు ఉద్యోగుల వినతి

తెలంగాణ పత్రిక ఓదెల నవంబర్ 03

ఓదెల తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మోడల్ స్కూల్స్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏంఎస్ - జెఏసి పిలుపు మేరకు మూడవ రోజు నిరసన కార్యక్రమంలో భాగముగా ఓదెల మండల తహసిల్దార్ మహమ్మద్ షఫీ కి మరియు ఎంపీడీవో అనిల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధాన డిమాండ్లుగా ఉద్యోగులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని,జీవో 317 మార్గదర్శకాల అమలులో ఉద్యోగులకు న్యాయం చేయాలని,బదిలీలు,పదోన్నతుల సమస్యలను పరిష్కరించాలని,పెండింగ్లో ఉన్న డిఏ బకాయిలను చెల్లించాలన్నారు.కారుణ్య నియామకాలను చేపట్టాలని, టిజిటిలకు సోషనల్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు.హిందీ పిజిటి పోస్టులను భర్తీ చేయాలని,జూనియర్ లెక్చరర్ పోస్టులను ఉన్నతీకరించాలని,అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,సిపిఎస్ కు సంబంధించిన సమస్యలను



పరిష్కరించాలన్నారు.రెగ్యులర్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని,గంటల ప్రాతిపదికన పని చేయుచున్న ఉపాధ్యాయులకు గౌరవ వేతనము చెల్లించుట,వంటి,సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మండ తిరుపతి,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శిరీష జాక్ సభ్యులు శ్రీనివాస్,సుజాత,సుధాకర్, ప్రసాద్, మధుకర్, సంపత్, విజయలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

అడిషనల్ అడ్వకేట్ జనరల్‌తో ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ భేటీ

-న్యాయ వ్యవస్థలో మార్పులు.. ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చ

నంగునూరు, నవంబరు 3(తెలంగాణ పత్రిక):



తెలంగాణ హైకోర్టు అడిషనల్ అడ్వకేట్ జనరల్ తేరా రజినీకాంత రెడ్డిని, నంగునూరుకు చెందిన న్యాయవాది, సిద్దిపేట జిల్లా నంగునూరు ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ హైదరాబాద్‌లోని హైకోర్టులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు న్యాయ రంగానికి సంబంధించిన పలు కీలక అంశాలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుత న్యాయ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులు, సామాన్య ప్రజలకు న్యాయ సేవలను మరింత చేరువ చేయాల్సిన అవసరం, ప్రజా సమస్యలకు చట్టపరమైన పరిష్కారాలు చూపే విధానాలపై ఇరువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. న్యాయపరమైన అవగాహన ప్రజల్లో పెంపొందించడంతో పాటు, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. అడిషనల్ అడ్వకేట్ జనరల్ తేరా రజినీకాంత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. న్యాయ రంగానికి సంబంధించిన అనేక అంశాలపై విలువైన అభిప్రాయాలను తెలుసుకునే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో న్యాయ వ్యవస్థ పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆహ్లాదకర వాతావరణంలో సాగిందని చెప్పారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ప్రారంభం కోసం ఎదురుచూపు

- మెదక్ రైతు బజార్ ప్రారంభం కోసం ఎదురు చూస్తుంది
- కలెక్టర్ చొరవతో నైనా ప్రారంభం కాగలదా.....!
-ఎంతోమందికి ఉపాధిగా ఉండే రైతు బజార్ ఎందుకు భ్రష్ట పడుతోంది



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 నవంబర్

రైతులు పండించిన పంటలను నేరుగా వినియోగదారులకు అమ్ముకు నేందుకు, దళారుల దోపిడీ లేకుండా గిట్టుబాటు ధర పొందేందుకు ఏర్పాటు చేసిన మెదక్ రైతు బజార్ ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోక పోవడం రైతులను, చిన్న వ్యాపారులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. 2017లో మెదక్ కూరగాయల మార్కెట్ సమీపంలో 48 షాపులతో రైతు బజార్ నిర్మాణం చేపట్టారు. రెండు విడతల్లో ఇప్పటివరకు రూ. 6.86 కోట్లు విడుదలైనా ప్రారంభం కాలేదు. దీంతో భవనం పాడుపడుతోంది, చుట్టూ ముళ్లపొదలు, చెత్త పేరుకుపోయి రైతు బజార్ భ్రష్ట పట్టినట్లుగా కనిపిస్తోంది. ఈ రైతు బజార్ పూర్తయితే సుమారు 200 మంది రైతులు, చిరు వ్యాపారులు నేరుగా తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం ఉంటుంది. ఎంతోమంది కూలీలు, హమాలీలు, తోపుడు బండి వ్యాపారు లకు ఉపాధి లభిస్తుంది. ప్రజలకు తాజా కూరగాయలు, పండ్లు తక్కువ ధరకు లభిస్తాయి. కానీ ప్రారంభం జాప్యం కావడంతో రైతులు తప్పనిసరిగా దళారులకే తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోంది.రైతులు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నది ఒక్కటే జిల్లా కలెక్టర్ స్వయంగా చొరవ తీసుకుని పెండింగ్ పనులను పరిశీలించి, నిధులు మంజూరు చేయించి, రైతు బజార్ ను త్వరగా ప్రారంభించాలి. కలెక్టర్ చొరవతో నైనా ఈ రైతు బజార్ ప్రారంభం కాగలదా అని మెదక్ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

శ్రీ నిత్య ప్రతిభకు అభినందనలు అదనపు కలెక్టర్



కరీంనగర్ జిల్లా నవంబర్ 3 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని పార్లమెంటులో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ లోక్సభలో మన కరీంనగర్ జిల్లా శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల చదువుతున్న విద్యార్థిని ఎం శ్రీ నిత్య పార్లమెంటులో మాట్లాడి పోటీలో గెలుపొంది మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీల్లో తన యొక్క ప్రతిభను చాటింది ఈ పోటీల్లో రాణించి ఈ ఘనత దక్కించుకున్న ఆమెను అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాక్కడే కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణ మరియు కళాశాల లెక్చరర్స్ ఆమెను ఘనంగా సత్కరించారు ఈ ఘనత సాధించినందుకు జిల్లాకే గర్వకారణమని కొనియాడారు.

శంకరంపేట–ఆర్, చేగుంట పోలీస్ స్టేషన్లపై అదనపు ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

-నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలి
-డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలి
-అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) నవంబర్ 03





నేరాల నియంత్రణకు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలా పాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన శంకరంపేట–ఆర్, చేగుంట పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జబ్బుచీ, ఈ–సాక్ష్య అప్లికేషన్లలో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. డ్రగ్స్ దుష్పరిణామాలు, సైబర్ నేరాలపై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చైతన్యపరచాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ తనిఖీలలో తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్, శంకరంపేట–ఆర్ ఎస్ఐ శివనందం, చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి

-పిల్లలకు పోషకాహారం ఇవ్వాలి
-రోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్





రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 03: జిల్లాలో రుద్రంగి మండలం మానాల అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పది నిమిషాల కార్యక్రమం నిర్వహణా అంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా అంగ న్వాడి కేంద్రంలో పిల్లల ఎత్తు బరువును పరిశీలి స్తుండగా తనిఖీ చేశారు. సామ్, మామ్ పిల్లలపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరో వాటర్ యం త్రం పనితీరు, ఫ్యాన్లు, లైట్లు పరిశీలించారు. అలాగే ప్రాథమిక పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తుండగా, తనిఖీ చేశారు. తరగతి గదులు సైతం పరిశీలించారు.ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలకు అన్నప్రాసన చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడు తూ.. ప్రతి మంగళవారం పది నిమిషాలు కార్యక్ర మాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ, వసతుల పెంపు తదితర అంశాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు.ప్రతి రోజూ తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగు ణంగా పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని, దీంతో బంగారు భవితకు బాటలు పడతాయని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి పదవ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆరోగ్య కార్డులో నమోదు చేయాలని ఆదేశించారు. నీటిని వేడి చేసి.. చల్లార్చి తాగించాలని తెలిపారు. టాయిలెట్ వెళ్లిన తరువాత పిల్లలు చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. బాలామృతంతో పిల్లలకు ఇష్టమైన కేకులు, లడ్డూలు, బిస్కెట్లు ఇతర ఆహార పదార్థాలు తయారు చేసి ఇవ్వాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాట లు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరిం చారు. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించి.. మహిళలు, గర్భిణులకు వైద్య పరీక్షలు చేయాలని, మందులు అందించాలని ఆదేశిం చారు. గర్భిణులు నార్మల్ డెలివరీకి ఎక్కువ ప్రాధాన్య త ఇవ్వాలని సూచించారు.

మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

రక్త హీనతతో ఉన్న మహిళలు ప్రతి ఆరు నెలల ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించా రు. గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్య ంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించా రు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేకత పెట్టారని తెలిపారు.

ఎదుగుదల లోపాలు గల పిల్లలకు డీఈఐసీ కేంద్రంలో సేవలు

ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. అలాగే కరీంనగర్ లో ఎన్ ఆర్ సీ కేంద్రంలో సేవలు అందిస్తారని, ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. మానాలలోని టీజీ టీ డబ్ల్యూ యూ ఆర్ జే సీ గర్ల్స్ విద్యాలయంలో విద్యుత్, నీటి సరఫరా పనులు పూర్తి చేయిస్తున్నామని తెలిపారు. త్వరలోనే ప్రారంభిసా ్తమని వెల్లడించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి సంపత్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, తహసీల్దార్ పుష్పలత, సర్పంచ్ శంకర్ తదితరులు ఉన్నారు.

నకిలీ కరెన్సీ తయారీ ముఠా అరెస్ట్

-రూ.6.78 కోట్ల నకిలీ నోట్లు స్వాధీనం,నలుగురు అరెస్ట్
-మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన సీపి డాక్టర్ తరుణ్ జోషి





అబ్దుల్లాపూర్‌మెట్ నవంబర్ 03 (తెలంగాణ పత్రిక):-

అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలో రూ. 6.78 కోట్ల విలువైన రూ. 500 నకిలీ కరెన్సీ నోట్లను పోలీసులు స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు.అచ్చం అసలు నోట్లను పోలిన రూ. 500 నకిలీ నోట్లను ముద్రించి మార్కెట్‌లో చలామణి చేసేందుకు ప్రయత్నిస్తున్న ముఠాను ఫ్యూచర్ సిటీ పోలీసులు పట్టుకున్నారు.అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల తో పాటు ఎస్ఓటీ షాద్‌నగర్ పోలీసులు సంయు క్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో నలుగురు నిందితు లు అరెస్టయ్యారు.వారి నుంచి ఏకంగా రూ. 6 కోట్ల 78 లక్షల విలువైన నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు.నవంబర్ 1వ తేదీ రాత్రి విజయవాడకు నకిలీ నోట్లను తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రధాన గేటు ఎదురుగా బాలాజీ ధాబా సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన మారుతి డిజైర్ కారును ఆపి తనిఖీ చేయగా నకిలీ నోట్ల బాగోతం బయటపడింది.కారులోని బూడిద రంగు బ్యాగులో రూ. 500 నకిలీ నోట్ల కట్టలు లభించాయి.డమ్మీ పిస్టల్,వాకీటాకీలు,నకిలీ పోలీస్ గుర్తింపు కార్డులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.విచారణలో హయత్‌నగర్ మండలం కుంట్లూరులో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నకిలీ కరెన్సీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడైంది.కలర్ ప్రింటర్లు, స్కానర్లు, ల్యాప్‌టాప్‌లు, లామినేషన్ యంత్రాలు ఉపయోగించి నకిలీ నోట్లను ముద్రిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.యూట్యూబ్, సోషల్ మీడియా వీడియోలు చూసి ఫొటోషాప్ ద్వారా అసలు రూ. 500 నోట్ల చిత్రాలను ఎడిట్ చేసి నకిలీ నోట్లు తయారు చేయడం నేర్చుకున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.మరోవైపు నకిలీ నోట్లను కొనుగోలు చేసేందుకు వచ్చే వారిని లక్ష్యంగా చేసుకుని కొత్త మోసానికి తెరతీశారు. పోలీసులమ ంటూ నకిలీ ఐడీ కార్డులు,వాకీటాకీలు,డమ్మీ తుపాకు లతో బెదిరించి వారి వద్ద ఉన్న అసలు డబ్బును దోచుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.ఈ వ్యవహా రంలో ఇద్దరి నుంచి ఇప్పటికే రూ. 2 లక్షలు,రూ. 3 లక్షలు వసూలు చేసినట్లు తెలిపారు.ఈ కేసులో నలుగురిని అరెస్టు చేయగా మరో ముగ్గురు పరారీలో ఉన్నారు.ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి పర్యవేక్షణలో మహేశ్వరం డీసీపీ కె.నారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు,ఎస్ఓటీ షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ భూపాల్ శ్రీధర్,అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ రాజు తదితర పోలీసు సిబ్బంది సమన్వయంతో ఈ భారీ నకిలీ కరెన్సీ ముఠాను పట్టుకున్నారు.ఈ ముఠా వెనుక ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందన్న కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

నాటు బాంబుల బాధితులకు పిట్ల శ్రీధర్ భరోసా

-నిలోఫర్, ఉస్మానియా ఆసుపత్రులకు వెళ్లి బాధిత కుటుంబాలకు భరోసా..
-వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 3:

కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని ఎర్రమన్ను కుచ్చ ప్రాంతంలో నాటు బాంబులు పేలి తీవ్రంగా గాయపడిన బాధితులను జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ పరామర్శించారు. హైదరాబాద్‌లోని నిలోఫర్, ఉస్మానియా ఆసుపత్రులకు వెళ్లి చికిత్స పొందుతున్న బాధితులను, వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. బాన్సువాడలో వేరొక వ్యక్తి నిర్లక్ష్యం కారణంగా నాటు బాంబులు పేలిన ఘటనలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో వడ్డెర సామాజిక వర్గానికి చెందిన దండుగుల రాజు (32), ఆయన కుమార్తెలు దండుగుల శ్రీదేవి (7), దండుగుల అంజలి (5) తీవ్ర గాయాలపాలయ్యారు. తొలుత బాన్సువాడలో చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్‌కు, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. చిన్నారులు ఇద్దరినీ నిలోఫర్ ఆసుపత్రిలో చేర్పించగా, వారిలో ఒకరికి శస్త్రచికిత్స నిర్వహించి వైద్యం అందిస్తున్నారు. తండ్రి దండుగుల రాజుకు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. ఈ విషయం తెలుసుకున్న పిట్ల శ్రీధర్ నిలోఫర్ ఆసుపత్రికి వెళ్లి చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజును పరామర్శించారు. వైద్యులను కలిసి బాధితుల గాయాల తీవ్రత, ప్రస్తుతం అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేయాలని, తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సైతం బాధితులను ఆసుపత్రుల్లో పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం కూడా అందించారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి నిజామాబాద్, హైదరాబాద్ ఆసుపత్రుల వైద్యులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఆయన, బాధితులకు మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. బాధితులను పరామర్శించిన వారిలో పిట్ల శ్రీధర్‌తో పాటు వడ్డెర సంఘం ఖైరతాబాద్ ఇన్‌చార్జి గుంజ ఆంజనేయులు, రాష్ట్ర కోఆర్డినేటర్ కొడగంటి కృష్ణ, బంజారాహిల్స్ వడ్డెర సంఘం నాయకుడు గోగుల రమేష్, బాన్సువాడ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గోపాల్‌రెడ్డి, తడ్కోల్ సర్పంచ్ రమేష్, నవీన్ తదితరులు ఉన్నారు.

పొగ కక్కుతున్న వాహనాలు.. నిద్రపోతున్న అధికారులు!

-కూకట్‌పల్లి రహదారులపై కాలుష్య రాక్షసాలు..
ప్రజల ఊపిరితో చెలగాటం!!
-కాలం చెల్లిన వాహనాలా?
-నిబంధనలకు కాలం చెల్లిందా?
-ఆర్టీఏ అధికారులు ఏం చేస్తున్నట్లు?

తెలంగాణ పత్రిక, కూకట్‌పల్లి, నవంబర్ 3:

నగరంలో వాయు కాలుష్యం రోజురోజుకూ పెరుగుతుంటే దానిని నియంత్రించాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారా? ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందించాల్సిన వ్యవస్థలు ఎక్కడ పనిచేస్తున్నాయి? రహదారులపై నిబంధనలకు విరుద్ధంగా పొగలు కక్కుతూ తిరుగుతున్న వాహనాలను అడ్డుకునే బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ప్రధాన రహదారిపై కనిపించిన ఈ దృశ్యమే ఇందుకు నిదర్శనం. భారీ సరుకు రవాణా వాహనం నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ చుట్టుపక్కల ప్రాంతాన్ని కమ్మేస్తోంది. ఆ వాహనం వెనుక ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు, కార్లలో వెళ్తున్న వారు ఈ పొగ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా బైక్‌పై ప్రయాణించే వారు నేరుగా ఈ పొగను పీల్చాల్సి వస్తోంది. కళ్ల మంటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది.

రోడ్డుపై వెళుతుంది వాహనమా.. లేక ..కాలుష్య కార్ఖానానా?

వాహనాల నుంచి వెలువడే పొగకు సంబంధించి కాలుష్య నియంత్రణ నిబంధనలు ఉన్నప్పటికీ వాటి అమలు ఎక్కడ కనిపిస్తోందన్నది ప్రశ్న. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అండర్ కంట్రోల్ (ధ్రువీకరణ పత్రం) సర్టిఫికెట్లు, ఇంజిన్ పనితీరును ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. ముఖ్యంగా భారీ వాహనాల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. కాలం చెల్లినవిగా అనుమానం కలిగించే, అధికంగా పొగలు



విడుదల చేస్తున్న వాహనాలు నగర రహదారులపై యథేచ్ఛగా తిరుగుతుంటే వాటిని గుర్తించి తనిఖీ చేయాల్సిన యంత్రాంగం ఏం చేస్తోంది? కేవలం కార్యాలయాలకే పరిమితమవుతున్నారా? లేక రోడ్లపై తనిఖీలు కూడా నిర్వహిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజల ఆరోగ్యం కంటే,,కాలం చెల్లిన వాహనాల ప్రయాణమే ముఖ్యమా?

ఒకవైపు ప్రభుత్వం వాయు కాలుష్య నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మరోవైపు నగరంలోని ప్రధాన రహదారులపై ఇలాంటి వాహనాలు దట్టమైన పొగను వెదజల్లుతూ ప్రయాణిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. వాహన యజమానులు తమ వాహనాల నిర్వహణపై బాధ్యత వహించకపోతే, దాని మూల్యం రోడ్డుపై ప్రయాణించే అమాయక ప్రజలు చెల్లించాల్సి వస్తోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీగా ఉండే రహదారులపై ఇలాంటి వాహనాల వల్ల కాలుష్య తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే నగరంలో వాహనాల రద్దీ, నిర్మాణ పనుల దుమ్ము, పారిశ్రామిక కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. ఇలాంటి భారీ వాహనాలు అదనపు సమస్యగా మారుతున్నాయి.

ఆర్టీఏ అధికారులకు ప్రజల నుంచి కొన్ని సూటి ప్రశ్నలు!

-అధికంగా పొగలు విడుదల చేస్తున్న భారీ వాహనాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారా?
-ఫిట్‌నెస్, పీయూసీ సర్టిఫికెట్లు లేని వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
-కాలుష్య ప్రమాణాలను ఉల్లంఘిస్తున్న వాహనాలను గుర్తించేందుకు ప్రత్యేక తనిఖీ బృందాలు ఉన్నాయా?
-కూకట్‌పల్లి ప్రధాన రహదారిపై ఇలాంటి వాహనాల సంచారంపై అధికారులు దృష్టి సారించారా?
-నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై జరిమానాలతో పాటు చట్టప్రకారం కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?
-ఇప్పటికైనా అధికారులు మేల్కొంటారా?
ఫోటోలో కనిపిస్తున్న వాహనం సాంకేతికంగా కాలం చెల్లిందా లేదా అన్నది సంబంధిత అధికారులు తనిఖీ చేసి నిర్ధారించాలి. అయితే దాని నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ మాత్రం తక్షణ తనిఖీ అవసరాన్ని స్పష్టం చేస్తోంది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ప్రధాన రహదారిపై కనిపించిన ఈ ఒక్క దృశ్యాన్ని చూసైనా ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. ప్రజలు రహదారులపై ప్రయాణించేది తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికే కానీ, ఇతరుల వాహనాల నుంచి వెలువడే విషపూరిత పొగను పీల్చుకోవడానికి కాదు. వాహన యజమానుల నిర్లక్ష్యానికి ప్రజల ఆరోగ్యం బలికావాల్సిందేనా? నిబంధనలు కాగితాలకే పరిమితం కాకుండా రహదారులపై అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందించలేని వ్యవస్థలు.. కాలుష్యాన్ని మాత్రం చూస్తూ ఉండిపోతే ఎలా? ఇప్పటికైనా ఆర్టీఏ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి ఇలాంటి వాహనాలపై కొరడా ఝుళిపిస్తారా? లేక ప్రజల ఊపిరితో చెలగాటం కొనసాగుతూనే ఉంటుందా? అన్నది వేచి చూడాలి.

పెండింగ్ లో ఉన్న ఆస్పత్రి భవన పనులను ప్రారంభించాలి

-జిల్లా కలెక్టర్ కు గ్రామస్తుల వినతి



ముధోల్:03నవంబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని బైంసా– బాసర ప్రధాన రహదారి సమీపంలో గత నాలుగున్నర ఏళ్లుగా నిలిచిపోయిన ప్రభుత్వ ఆసుపత్రి పెండింగ్ లో ఉన్న పనులను త్వరత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ ముధోల్ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీంతో గ్రామస్తులు, స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్ కు అసంపూర్తిగా నిలిచిపోయిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల గురించి తెలియజేశారు.2022 సంవత్సరంలో ఆసుపత్రి భవన పనులను ప్రారంభించి ఇప్పటివరకు పిల్లర్ల దశలోని నిలిచిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంతో పాటు తానూర్,బాసర మండలాలకు వైద్య సేవలు దూరమైనట్లు పేర్కొన్నారు. ముధోల్ మండల కేంద్రంలో ఆసుపత్రిని పనులను త్వరత గతిన పూర్తి చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. మెరుగైన వైద్యం కోసం బైంసా నిజామాబాద్ పట్టణాలకు పేద ప్రజలు వెళ్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ఆస్పత్రిలో పోస్టుమార్టం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. సర్పంచ్ షబానా బేగం ఏజాజోఉద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బషీర్, నాయకులు విట్టల్ కాంబ్లీ, సాయినాథ్ తోపాటు తదితరులున్నారు.

బియ్యం వ్యాపార దుకాణాల్లో తనిఖీలు రెండు కేసులు నమోదు

-అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
-కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్



కామారెడ్డి, నవంబర్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో బియ్యం ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని, ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశంలో జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారితో కలిసి పట్టణంలోని పలు హోల్‌సేల్, రిటైల్ బియ్యం వ్యాపార దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా బియ్యం ప్యాకెట్లపై తయారీదారు చిరునామా, వినియోగదారుల సేవా కేంద్రం ఫోన్ నంబరు ముద్రించకపోవడాన్ని అధికారులు గుర్తించారు. నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి న్యాయ కొలతల శాస్త్రం (ప్యాకేజ్డ్ కమోడిటీస్) నిబంధనలు--2011లోని 6(1)(ఎ), 6(2) నిబంధనల ప్రకారం రెండు వ్యాపార సంస్థలపై కేసులు నమోదు చేశారు.

కేసులు నమోదైన వ్యాపార సంస్థలు:

1.జై సంతోషిమాత కిరాణా, సుభాష్ రోడ్, కామారెడ్డి.
2.లక్ష్మీ సాయి కిరాణా, జేపీఎన్ రోడ్, కామారెడ్డి.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలోని హోల్‌సేల్, రిటైల్ బియ్యం వ్యాపారులు ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్ణయించిన గరిష్ట ధరలకు మించి బియ్యం విక్రయించరాదని స్పష్టం చేశారు. నిర్ణీత ధరలను ఉల్లంఘించి అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు బియ్యం న్యాయమైన ధరలకు అందుబాటులో ఉండేలా వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, తనిఖీలకు వచ్చే అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

సాయం చిన్నది.. అవసరం పెద్దది

-గత ఏడేళ్లుగా గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ అందిస్తున్న ఎస్ కే. లతీఫ్

ఖమ్మం ప్రతినిధి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక)

ఒక గర్భిణీ స్త్రీని తన ఇంటి నుండి ఆసుపత్రి వరకు ఉచితంగా ఆటోలో సౌకర్యంగా తీసుకెళ్లి మళ్ళీ తిరిగి ఇంటి దగ్గర దింపటం చిన్న సాయమే అయినప్పటికీ, పురిటి నొప్పులు పడుతున్న తల్లికి మాత్రం పెద్ద సాయం. వైరా మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన ఎస్ కె. లతీఫ్ గత ఏడేళ్లుగా వైరా, తల్లాడ మండలాల్లో ఉన్న పలు గ్రామాల్లో గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షల సమయంలో పురిటి నొప్పులు పడుతున్న సమయంలో తనకు ఫోన్ చేస్తే వెంటనే ఆటోలో ఆ ఇంటి వద్దకు చేరుకొని గర్భిణీ స్త్రీని ఆమె బంధువులను ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అయిపోయిన తర్వాత, తిరిగి ఇంటి దగ్గర దించుతూ, పలువురు ప్రశంసలు పొందుతున్నాడు. కరోనా సమయంలో ప్రజలు బయటికి రాని సమయంలో కూడా గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ అందించారు. లతీఫ్ సొంత గ్రామమైన సిరిపురంలో రోడ్డు పక్కన పంచర్ షాప్ పెట్టుకుని జీవిస్తుంటాడు. పేద కుటుంబం అయినప్పటికీ, సేవ చేయాలనే తలంపుతో ఆటో నడుపుతూ గర్భిణీ స్త్రీలకు ఉచితంగా సేవా



సర్వీస్ కొనసాగించటం ప్రశంసనీయం. ఆయన సేవా సర్వీస్ కి మెచ్చి అదే గ్రామానికి చెందిన కందిబండ బాలమురళి (లేటు) సతీమణి శైలజరాణి ఆటో ఇన్సూరెన్స్ ప్రతి సంవత్సరం 6 వేలు చెల్లిస్తు, సాయం అందిస్తున్నారు. లతీఫ్ తన ఆటో వెనక గర్భిణీ స్త్రీలకు ఉచిత ప్రయాణం అని తన ఫోన్ నెంబరు 960374 7878 రాయడంతో సులభంగా గర్భిణీలు తమ పరీక్షల నిమిత్తం ఉచిత ఆటో సర్వీస్ ని వినియోగించుకుంటున్నారు. ఈవిషయమై తెలంగాణ పత్రిక ప్రతినిధి లతీఫ్ తో మాట్లాడగా పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. లయన్స్ క్లబ్ సేవాలు, వైరా ఎస్సై పుష్పాల రామారావు సేవా కార్యక్రమాలు తనకు స్ఫూర్తి అని తెలిపారు. అలాగే అనేక స్వచ్ఛంద సేవ సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి నా వంతు సహాయంగా గర్భిణీ




స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ చేయాలని అనుకున్నానని అన్నారు. మానవసేవే మాధవ సేవ అని పెద్దలన్నట్టు తాను చేస్తున్న ఈ సేవ, దేవుడికి చేస్తూనట్టుగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికి వేలమంది గర్భిణీ స్త్రీలకు ఉచిత రవాణా సేవ అందించానని, తాను చేస్తున్న ఈ మంచి పనికి గతంలో పలువురు అధికారుల అభినందనలు అందు కున్నానని తెలిపారు. గత నాలుగేళ్లుగా పినపాక టెన్త్ విద్యార్థులకు తానే పరీక్ష ఫీజు చెల్లిస్తున్నానని, ఈ సంవత్సరం గరికపాడు విద్యార్థులకు కూడా ఫీజు చెల్లించానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలని ప్రతి ఏట మైకు ద్వారా గ్రామాల్లో ప్రచారం చేస్తున్నానని, వేసవి కాలంలో ప్రయాణం చేసే వారికోసం సిరిపురంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి మంచినీరు సరఫరా చేస్తుంటానని అన్నారు

ప్రభుత్వ బడుల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి


-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

ముధోల్: 03నవంబర్ (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. మంగళవారం ముధోల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశీలించి, శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాని స్థానంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యా యుల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐదో తరగతి విద్యార్థులతో ముచ్చటిం చిన కలెక్టర్.. ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకా వాలని, బడికి




రాని తోటి విద్యార్థులను కూడా పాఠశాలకు తీసుకురావా లని సూచించారు. విద్యార్థు లకు గణితంలో సులభమైన మెలకువలు నేర్పడంతో పాటు, ఇంగ్లీష్ పదాలను చదివించి వారి ప్రతిభను పరీక్షించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ పలువురికి పెన్నులను బహుమతిగా అందజేశారు. ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థుల ప్రతిభపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో విద్యాబోధన కొనసాగించాలని సూచించారు. ఈ తనిఖీలో బీసీహెచ్ఎస్ డాక్టర్ కాశీనాథ్, ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్ కుమార్ జాదవ్, వైద్యులు కాశీనాథ్, సాయి సువర్ధన్, మల్లికార్జున్, జిల్లా విద్యాధికారి భోజన్న, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో లవకుమార్, డీఎల్పీవో లక్ష్మణ్, సర్పంచ్ షబానా బేగం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పౌర సరఫరాల కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీ

కరీంనగర్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కరీంనగర్ జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు కార్యాలయంలోని పలు కీలక రికార్డులు డాక్యుమెంట్లను పరిశీలించి వాటిని సిఐ పండరి నేతృత్వంలోనే బృందం నిశితంగా పరిశీలిస్తుంది విచారణకు అవసరమైన పూర్తి సమాచారాన్ని వెంటనే అందించాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు ఆకస్మిక తనిఖీల నేపథ్యంలో ఆ శాఖలో పని చేస్తున్న సిబ్బందిలో కలకలం మొదలైంది

సీఎం పిఎఫ్ పెన్షన్ మెడికల్ కార్డు అర్హత కలిగిన వారు జీవన్ ప్రమాన్ లైఫ్ సర్టిఫికెట్ ను తప్పక అప్డేట్ చేసుకోవాలి



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్. వెంకట రమణ ఒక ప్రకటనలో కోల్ మైన్స్ పెన్సన్ సి.పి.ఆర్.ఎమ్.ఎస్ (మెడికల్ కార్డ్) కలిగి ఉన్న మాజీ సింగరేణి ఉద్యోగులు/ పెన్షనర్స్ లు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికేట్ (జీవన్ ప్రమాన్) ను వెబ్ పోర్టల్ నమోదు చేయ వలసి ఉంటుందని, దీనిని డిజిటల్ పద్దతిలో సుళువుగా నమోదు చేసే విధానం తెలుపుటకు సింగరేణి యజమాన్యం వారు రీజనల్ కమిషనర్, సీఎం పిఎఫ్ కొత్తగూడెం రీజియన్ వారు సమిష్టిగా సి.ఈ.ఆర్. క్లబ్, రుద్రంపూర్ నందు 05.11.2026 06.11. 2026 లలో ఉదయం 09.00 గం: నుండి సాయంత్రం 05.00 గం: ల వరకు అవగాహన సదస్సు ను ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఇట్టి అవగాహన సదస్సు లో సింగరేణిలో పనిచేసి పదవి విరమణ పొందిన మాజీ సింగరేణి ఉద్యోగులు/ పెన్షనర్స్ లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లైఫ్ సర్టిఫికేట్ (జీవన్ ప్రమాన్) ను డిజిటల్ పద్దతిలో పెన్సన్ కొరకు సి.పి.ఆర్.ఎమ్.ఎస్. (సిపిఆర్ఎంఎస్) మెడికల్ కార్డ్ లకు నమోదు చేసుకొనుటకు మాజీ సింగరేణి ఉద్యోగులు/ పెన్షనర్ లు వారి కుటుంబ సభ్యులతో కలసి రాగలరని తెలిపారు.

బీజేపీ మహా పాదయాత్రకు గొల్లమాడ తిమ్మాపూర్ నుంచి తరలిన నాయకులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (తెలంగాణ పత్రిక)

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను క్షేత్రస్థాయిలో బలంగా తిప్పికొట్టాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న బీజేపీ మహా పాదయాత్ర ముధోల్2 నియోజకవర్గం నుంచి గొల్లమాడ, తిమ్మాపూర్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి మహా పాదయాత్రలో పాల్గొంటున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం బోగస్ ఓట్లను తొలగించి పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించే ప్రక్రియ చేపడుతుంటే కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టిస్తోందని గొల్లమడ బిజెపి నాయకులు చేన్న మహేష్, తిమ్మాపూర్ సర్పంచ్ రాజేందర్, వినోద్ రెడ్డి ఆరోపించారు. వరుస ఎన్నికల ఓటములతో భయపడిన రాహుల్ గాంధీ రాజ్యాంగబద్ధమైన సంస్థలపై ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపోహలు కల్పిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న ఓటు చోరీ ఆరోపణలను తిప్పికొట్టడంతో పాటు వాస్తవాలను ప్రజలకు వివరించేందుకే మహా పాద యాత్రలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం, గంగాధర్, శేఖర్, లక్ష్మణ్, శివాజీ, రమేష్, డాక్టర్ లక్ష్మణ్, జాదవ్ కిషోర్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం సూచించిన ధరలకే బియ్యం విక్రయించాలి

-అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు
-జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్

మెదక్ జిల్లాప్రతినిది తెలంగాణ పత్రిక 03 నవంబర్



ప్రభుత్వం సూచించిన ధరలకే బియ్యం విక్రయించాలి అనే విషయం పై కమిషనర్, పౌర సరఫరాల శాఖ వారి ఆదేశాల మేరకు, మెదక్ పట్టణంలోని ఆర్ఎన్‌దీప్ సూపర్ మార్కెట్, జి.వి. సూపర్ మార్కెట్‌తో పాటు ఇతర బియ్యం విక్రయ దుకాణాలలో మెదక్ జిల్లా పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ధరలకే బియ్యం విక్రయించాలని సంబంధిత వ్యాపారులకు అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామన్నారు.

ప్రభుత్వం సూచించిన గరిష్ట విక్రయ ధరలు:
- ధ్రీ / ఖచీవీ బియ్యం: కిలోకు రూ. 66/-
- =చీ= / తెలంగాణ సోనా బియ్యం: కిలోకు రూ. 74/-
- ఎమీ / జీూ= బియ్యం: కిలోకు రూ. 79/-

పై ధరలకు మించి బియ్యం విక్రయించరాదని వ్యాపారులను హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన ధరలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించి అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీ పి. నిత్యానందం, అసిస్టెంట్ పౌర సరఫరాల అధికారి శ్రీ ఎం.డి. అబ్దుల్ నిస్సార్, పౌర సరఫరాల శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ తాటి నర్సింలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు వృత్తి విద్యా కోర్స్ లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

-జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్
-సెక్యూరిటీ కే.అజయ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 3



సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో 3 నెలల పాటు పాతకొత్తగూడెం మహిళలకు ఉచిత టైలరింగ్, బర్లిపిట్ మహిళలకు ఉచిత మగ్గం వర్క్, గాజులరాజం బస్తి మహిళలకు ఉచిత ఫ్యాబ్రిక్ పెయింటింగ్ తరగతులను మంగళ వారం నాడు జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ డ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ – సెక్యూరిటీ కే.అజ య్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల కుటుంబ మహిళలు, ప్రాజెక్టు ప్రభావిత పరిసర ప్రాంత మహిళలు ఆర్థికముగా ఎదిగి ఉపాధి పొందాలని, కావున సింగ రేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తున్నామని దీనిని సక్రమంగా ఉపయోగించు కొని, క్రమం తప్పకుండా హాజరై, కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్దిలోకి రావాలని కోరారు. ఇందులో భాగంగా ఈ రోజు పాతకొత్తగూడెం మహి ళలకు ఉచిత టైలరింగ్, బర్లిపిట్ మహిళలకు ఉచిత మగ్గం వర్క్, గాజులరాజం బస్తి మహిళలకు ఉచిత ఫ్యాబ్రిక్ పెయింటింగ్ శిక్షణా తరగతులను ప్రారంభి ంచుకుంటున్నామని, 3 నెలల పాటు నిర్వహించే ఈ ఉచిత వృత్తి శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ముఖ్యంగా ఈ యొక్క వృత్తి విద్యా కోర్సులు శ్రద్దగా నేర్చుకోవాలని కోరారు. ఈ వృత్తి శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు " ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ– హైదరాబాద్" వారిచే సర్టిఫికెట్లు కూడా అందచేయబడునని, ఈ వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణ ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని, అదే విధముగా తాము తయారు చేసిన వాటిని హైదరా బాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ నందు స్టాల్స్ ఏర్పాటుచే సుకొని విక్రయించేందుకు కూడా సింగరేణి సంస్థ సహాయం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ – సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, డివై.పిఎం కే.శివ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కో ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవాసెక్రెటరీ మాధవీ స్వర్ణ లత, సేవా కో–ఆర్డినేటర్లు రమాదేవి, మీనాక్షి, అరుణ, పద్మావతి, దీప, శిక్షకులు ఇతర సేవా సభ్యులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

భూ భారతి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, నవంబర్ 3 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





భూ భారతి దరఖాస్తులతో పాటు పునఃసర్వే, జీఓ 59, భూదాన్ భూములు, విజిలెన్స్ కేసులు, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన అంశా లను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశిం చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీ ల్దార్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో వివిధ అంశా లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి పాత, కొత్త విధానాల్లో అందిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా 60 రోజులకు పైగా పెండి ంగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశిం చారు. భూదాన్ భూములకు సంబంధించిన వివరా లను రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఫారం-1 నుంచి ఫారం-4 వరకు అవసరమైన వివరాలను భూ భారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జీఓ 59 కింద అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, తదుపరి ప్రక్రియ కోసం నిర్దేశించిన రుసుమును బ్యాంకు చలానా ద్వా రా చెల్లించేలా సంబంధిత దరఖాస్తుదారులకు డిమా ండ్ నోటీసులు జారీ చేయాలని తహసీల్దార్లను ఆదేశి ంచారు. పునఃసర్వే పురోగతిని సమీక్షిస్తూ, ప్రతి రెవె న్యూ డివిజన్ అధికారి, తహసీల్దార్ రోజుకు కనీసం ఒక గ్రామాన్ని సందర్శించి పునఃసర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి బృందానికి రోజుకు కనీసం 30 ఎకరాల పునఃసర్వే పూర్తి చేసే లక్ష్యాన్ని నిర్దేశించినందున, లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ అవసరాల కోసం సేకరించిన భూముల వివ రాలను కూడా భూ భారతి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసి, భూముల వివరాలను నవీకరించాలని ఆదేశించారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులు తదితర అభివృద్ధి పనుల కోసం సేకరించిన భూముల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలన్నారు. కామారెడ్డి జిల్లాకు సంబ ంధించిన హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న అన్ని కేసుల్లో నిర్ణీత గడువులోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. విజి లెన్స్ కేసులు, ఇతర పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృ ష్టి సారించి, నిర్లక్ష్యం లేకుండా పరిష్కారానికి చర్య లు తీసుకోవాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వి.విక్టర్, సూపరింటెండెంట్ రషీద్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీనివాస్, రెవె న్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

కామారెడ్డి మున్సిపాలిటీపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణకు ఆదేశం

-నిర్దిష్ట గడువులోగా విచారణ నివేదిక సమర్పించాలి
-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,నవంబర్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మున్సిపాలిటీలో కొందరు కౌన్సిలర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, మున్సిపల్ పాలనలో పలు అవకతవకలు జరుగుతున్నాయని ఇటీవల పలు దినపత్రికల్లో ప్రచురితమైన కథనాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పందించారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరిని ఆదేశించారు. ఈ విచారణలో భాగంగా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో చేపట్టిన టెండర్ల ప్రక్రియ, పారిశుద్ధ్య సిబ్బంది నియామకాలు, వారి హాజరు, వేతనాల చెల్లింపులు, సీసీ కెమెరాల ఏర్పాటు పనులు, వాటిలో ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యుల జోక్యంపై వచ్చిన ఆరోపణలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. అదేవిధ ంగా పట్టణ ప్రణాళికా విభాగం జారీ చేసిన నోటీ సులు, వాటిపై తీసుకున్న తదుపరి చర్యలు, మున్సి పల్ కౌన్సిల్ నెలవారీ సమావేశాల నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల కోసం కొనుగోలు చేసిన ఇనుప సామగ్రి వినియోగం, అనంతరం వాటి విక్రయానికి సంబంధించిన వివరాలను విచారణలో పరిశీలిం చనున్నారు. మున్సిపల్ వాహనాల నెలవారీ ఇంధన వినియోగం, వ్యాపార అనుమతుల జారీ, ఇంటి పన్ను మదింపు ప్రక్రియ తదితర అంశాలపైనా సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించనున్నారు.


ఆరోపణలు రుజువైతే బాధ్యులపై చర్యలు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అందించే సేవల్లో ఎలాంటి అవకతవకలు, అక్రమ వసూళ్లు జరిగినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విచారణలో ఆరోపణలు రుజువైతే బాధ్యులైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బందిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ సేవల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, ప్రజలను బెదిరింపులకు గురిచేసినా సంబంధిత ఆధారాలతో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఫిర్యాదులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కార్యాలయంలో లేదా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

జంతువులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

-నేడు ప్రపంచ జంతు దినోత్సవం
-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,నవంబర్ 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రకృతిలో ప్రతి జీవికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. చిన్న కీటకం నుంచి భారీ ఏనుగు వరకుప్రతిజంతువూపర్యావరణసమతు ల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. జంతువుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 4న ప్రపంచ జంతు దినోత్సవాన్ని నిర్వహిస్తారు. జంతువులు పర్యావరణ వ్యవస్థకు ప్రాణాధారం. తేనెటీగలు, సీతాకోకచిలు కలు పరాగసంపర్కానికి సహాయపడితే, ఏనుగులు, పక్షులు విత్తనాల వ్యాప్తికి తోడ్పడతాయి. పులులు, సింహాలు ఇతర జంతువుల జనాభాను నియంత్రించి ఆహార గొలుసు సమతుల్యతను కాపాడతాయి. వానపాములు నేల సారవంతాన్ని పెంచుతాయి. రాబందులు చనిపోయిన జంతువుల కళేబరాలను తొలగించి పర్యావరణ పరిశుభ్రతకు దోహదపడతాయి. గబ్బిలాలు, కప్పలు పంటలకు హాని కలిగించే కీటకాలను నియంత్రిస్తాయి. అయితే అడవుల నరికివేత, అక్రమ వేట, కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, వాతావరణ మార్పుల కారణంగా అనేక జంతుజాతులు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి.డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్2024 లివింగ్ ప్లానెట్ నివేదిక ప్రకారం, 1970 నుంచి 2020 మధ్య పరిశీలించిన వన్య సకశేరుక జంతు జనాభాల సగటు పరిమాణం 73 శాతం తగ్గింది. ప్రపంచంలోని సుమారు పది లక్షల వృక్ష, జంతు జాతులు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయని అంతర్జాతీయ అంచనాలు హెచ్చరిస్తున్నాయి. అలాగే ప్రపంచంలోని ప్రధాన ఆహార పంటలలో 75 శాతానికి పైగా పంటలు పరాగసంపర్కంపై కనీసం కొంతవరకు ఆధారపడుతున్నాయి. జంతువుల మనుగడ దెబ్బతింటే పర్యావరణ సమతుల్యతతో పాటు మానవ జీవన విధానమూ ప్రభావితమవుతుంది. అందువల్ల అడవులను సంరక్షించడం, చెట్లు నాటడం, వన్యప్రాణుల అక్రమ వేటను అరికట్టడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం మనందరి బాధ్యత. జంతువుల పట్ల ప్రేమ, కరుణ చూపడంతో పాటు వాటి సహజ నివాసాలను కాపాడాలి. జంతువులను రక్షించడం అంటే ప్రకృతిని, మన భవిష్యత్తును రక్షించడమే. ప్రపంచ జంతు దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ జీవవైవిధ్య పరిరక్షణకు కృషి చేయాలని సంకల్పించాలి. జంతువులను రక్షిద్దాం.. జీవవైవిధ్యాన్ని కాపాడుదాం.

జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జిల్లాకు గర్వకారణం

-దేశ ఐక్యత, సమగ్రతపై అవగాహన పెంపొందించే కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం అభినందనీయం

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,నవంబర్ 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తా నగర్‌లో జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా నిర్వహించిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకలు, ఏక్తా దివస్ పరేడ్‌లో కామారెడ్డి జిల్లా నుంచి వెళ్లిన 19 మంది సభ్యుల బృందం పాల్గొని తిరిగి వచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను బృంద సభ్యులు కలిసి, తమకు ఈ అరుదైన అవకాశం కల్పించినందుకు జిల్లా యంత్రాంగానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జాతీయ ఐక్యత, దేశభక్తి, సమైక్యతా భావాలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాల్లో జిల్లా నుంచి ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, రైతులు పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. గుజరాత్‌లో నిర్వహించిన ఏక్తా దివస్ పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించి, అందులో భాగస్వాములు కావడం ద్వారా దేశ ఐక్యత, సమగ్రత, సాంస్కృతిక వైవిధ్యంపై మరింత అవగాహన పెంపొందించుకునే అవకాశం లభించిందన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ సమైక్యత కోసం చేసిన కృషి, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇలాంటి జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని బృంద సభ్యులకు సూచించారు. జిల్లా నుంచి మొత్తం 19 మంది సభ్యులతో కూడిన బృందం గుజరాత్ పర్యటనకు వెళ్లిందని, ఈ బృందానికి నోడల్ అధికారిగా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. కృష్ణ గౌడ్ వ్యవహరించారని తెలిపారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు మాట్లాడుతూ, గుజరాత్‌లో ఏక్తా దివస్ పరేడ్‌ను ఘనంగా నిర్వహించడం, అందులో పాల్గొనే అవకాశం లభించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యంత్రాంగం అందించిన ప్రోత్సాహం, సహకారం మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు నరేందర్ రెడ్డి, రాజిరెడ్డి, ఎస్. సంతోష్, ఏక నితిన్ గౌడ్, రోహిత్, ప్రభాస్, సాధన, రజిత, బి. సూరజ్, లక్ష్మి, దీప, రాధ, సుబ్బారావు, నరేందర్, లింగారెడ్డి, రాంగోపాల్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు రంగంలోకి దిగిన అధికార యంత్రాంగం

-షాద్‌నగర్ పరిధిలో ఐదు బ్లాక్‌స్పాట్ల గుర్తింపు..

వివిధ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయి పరిశీలన

-రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా రంగారెడ్డిని తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 3,(తెలంగాణ పత్రిక)





రోడ్డు ప్రమాదాలను నియంత్రించి, విలువైన మానవ ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలకు ఉపక్రమించారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాలపై దృష్టి సారించి, ప్రమాదాలకు ప్రధాన కారణాలను గుర్తించేందుకు వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టారు. ఇందులో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్‌స్పాట్లను) అధికారులు సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు సేవ్ లైఫ్ ఫౌండేషన్ అందించిన గణాంకాలు, కోఆర్డినేట్ల ఆధారంగా దేశవ్యాప్తంగా అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరిగే 100 జిల్లాలను గుర్తించినట్లు రవాణా శాఖ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి వాసుదేవరావు తెలిపారు. ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఏడు జిల్లాలు ఉండగా, రంగారెడ్డి జిల్లా కూడా అందులో ఉందని పేర్కొన్నారు. ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు గుర్తించిన బ్లాక్‌స్పాట్లను పోలీసు, రవాణా, ఆర్‌అండ్‌బీ, నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలిస్తున్నట్లు వివరించారు. ప్రమాదాలకు కారణమవుతున్న రహదారుల లోపాలు, ఇతర సమస్యలను గుర్తించి అవసరమైన చోట తక్షణ మరమ్మతులు చేపడుతున్నామని, భవిష్యత్తులో ప్రమాదాలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాల దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కొత్తూరు ట్రాఫిక్ సీఐ ఉపేందర్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రమాదకర ప్రాంతాలను సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. కొత్తూరు పరిధిలో మూడు, నందిగామలో ఒకటి, చేజర్లలో ఒకటి చొప్పున మొత్తం ఐదు బ్లాక్‌స్పాట్లను అధికారులు తనిఖీ చేశారని తెలిపారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాలకు దారితీస్తున్న పరిస్థితులను విశ్లేషిస్తున్నట్లు చెప్పారు. రోడ్డు భద్రతను మరింత పటిష్టం చేసేందుకు స్వల్పకాలిక చర్యలతో పాటు దీర్ఘకాలిక ప్రణాళికలను అమలు చేయనున్నట్లు తెలిపారు. చేపట్టిన భద్రతా చర్యల వివరాలతో కూడిన యాక్సిడెంట్ టేకెన్ రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రజల సహకారంతోనే ప్రమాదాల నియంత్రణ

రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అధికారులు స్పష్టం చేశారు. వాహనదారులు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకుండా, అతివేగాన్ని నియంత్రించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అధికారుల సూచనలు పాటిస్తూ ప్రజలు సహకరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి, రవాణా శాఖ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి వాసుదేవరావు, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి బి. స్వాతి, కొత్తూరు ట్రాఫిక్ సీఐ ఉపేందర్, ఎస్సై దేవరాజ్, ఆర్‌అండ్‌బీ అధికారి రాజశేఖర్, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- కలెక్టర్ భవేశ్ మిశ్రా

ముధోల్: 03నవంబర్(తెలంగాణ పత్రిక)





ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి రోగులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటు, ప్రతిరోజూ ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షల విభాగం, మందుల పంపిణీ కేంద్రాలను పరిశీలించి వైద్య సేవల నిర్వహణను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాలని అవసరమైన మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి భవనం పాతదైన నేపథ్యంలో దాని మరమ్మతులతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో మార్చురీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి ఉన్నతాధికారులతో చర్చించి అవసరమైన ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు. కలెక్టర్ స్వయంగా ఆసుపత్రిని సందర్శించి సమస్యలను పరిశీలించడం నూతన భవన నిర్మాణం, మార్చురీ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించడంతో స్థానిక ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి.ఈ పర్యటనలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ జాదవ్, డీఎల్ పీవో లక్ష్మణ్,తహసీల్దార్ శ్రీలత, సర్పంచ్, ఎంపీవో శివకుమార్,షబానా బేగం, ఎంపీడీవో లవ కుమార్,అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

గాలి వానలు, ఎల్‌నినో ప్రభావంతో రైతులకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

-ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 3:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రస్తుతం కురుస్తున్న ఆకస్మిక ఈదురుగాలులు వర్షాల వల్ల రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వీస్తున్న ఈదురుగాలులు, కురుస్తున్న వర్షాల వల్ల పంటలకు కలుగుతున్న నష్టాన్ని ఎప్పటికప్పుడు గుర్తించాలని, రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా తలెత్తే వాతావరణ మార్పులు, వాటి వల్ల వ్యవసాయ రంగానికి ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి, రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు గాలివానల సమయంలో విద్యుత్ అంతరాయాలు, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు, ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం, ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత అని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల ధాన్యానికి మద్దతు ధరే భరోసా!

- దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు
- ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం
- కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట: రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్‌లో మంగళవారం ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని, రైతులు దళారుల మాటలు నమ్మి తొందరపడవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని, తూకంలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు దానంపల్లి నారాగౌడ్, సంగమేశ్వర్ సేటు, కుంట్ల రాములు, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు..

ఐ కెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిఆర్డి ఓ దామోదర్ రెడ్డి



కామారెడ్డి, నవంబర్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండలంలోని లింగుపల్లి, సీతారాంపూర్ మరియు సీతారాంపల్లి వడ్ల కొనుగోలు కేంద్రాలను జిల్లా డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి సందర్శించడం జరిగింది. ఇట్టి కేంద్రంలలో వడ్లు ఆరబెట్టిన రైతులతో మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణాలు గల వడ్లను కేంద్రాల్లో అమ్మాలి. వెంటనే కేటాయించిన గోదాంకు తరలించాలి అని పేర్కొన్నారు. రైతులు మాట్లాడుతూ ప్యాడీ క్లీనర్ లో వడ్లు జాలి పట్టడం కొద్దిగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అని తెలియజేయడం జరిగింది. వర్షాభావ పరిస్థితుల వల్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.కనీస మద్దతు ధరను రైతులు పొందాలని పేర్కొన్నారు. అనంతరం కేంద్రంలో ఉన్న రికార్డులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిపిఎం సాయిలు,సురేష్ కుమార్, ఏపిఎం శ్రీనివాస్, సీసీలు, సెంటర్ సిబ్బంది, మహిళ లు పాల్గొన్నారు.

పిల్లలను తాము పనిచేసే పాఠశాలల్లోనే చదివిస్తున్న ఉపాధ్యాయులు

-ఆదర్శ ఉపాధ్యాయులుగా ఎన్.శ్యామల, పి.కవితకు సన్మానం



రాయికల్ మండల నవంబర్ 3(తెలంగాణ పత్రిక):

విధి నిర్వహణతో పాటు తమ పిల్లల విద్యాబాధ్యతను కూడా సమర్థంగా నిర్వర్తిస్తూ ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలుస్తున్నారు. చెర్లకొండాపూర్ ఎంపీపీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఎన్.శ్యామల తన కుమారుడిని అదే పాఠశాలలో నాలుగో తరగతిలో చేర్పించారు. ఇటిక్యాల ఎంపీపీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న పి.కవిత తన కుమార్తెను అదే పాఠశాలలో ఐదో తరగతి చదివిస్తున్నారు. తాము పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలపైనే నమ్మకంతో తమ పిల్లలను అక్కడే చదివిస్తున్న వీరి నిర్ణయం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ఎస్‌జీటీయూ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.శ్యామల, పి.కవితను ఆదర్శ ఉపాధ్యాయులుగా గుర్తించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాఘవులు,భూపతిపూర్ పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణి,ఎస్‌జీటీయూ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేష్,సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

పిడమర్తి రవి గారికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

-మాదిగ జేఏసీ అధ్యక్షులు దమ్మ మహేష్

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (తెలంగాణ పత్రిక)



త్వరలో నియమించబోయే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ స్థానాన్ని డాక్టర్ పిడమర్తి రవికి అవకాశం కల్పించి మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్మల్ జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు దమ్మ మహేష్ కాంగ్రెస్ పార్టీకి కోరడం జరిగింది ఎందుకంటే తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించింది పిడమర్తి రవి కాబట్టి ఉద్యమంలో ఎన్ని కేసులు అయినా లెక్క చేయకుండా తన ప్రాణాలను తెగించి మరి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం జరిగింది కాబట్టి ముఖ్యంగా చెప్పాలంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ముఖ్య కారకుడు ఉద్యమకారుడు పిడమర్తి రవి గారు కాబట్టి తనకి కచ్చితంగా అవకాశం కల్పించాలి అని జెసి నాయకుడు దమ్ము మహేష్ తెలిపారు.

రాములపల్లి గ్రామంలో నూతన ఫార్మేషన్ రోడ్లు



ఎలిగేడు, నవంబర్03, (తెలంగాణ పత్రిక):-

ఎలిగేడు మండలంలోని రాములపల్లి గ్రామంలో వి బి జి రామ్ జి పథకంలో భాగంగా గంగిరెద్దుల వార్డు నుంచి గర్రెపల్లి మొగిలి పొలం వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మేషన్ రోడ్డును గ్రామ సర్పంచ్ సిద్ది తిరుపతి యాదవ్ ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు పంటలను తీసుకువచ్చేందుకు రహదారి సౌకర్యం ఎంతో అవసరమని రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతన ఫార్మేషన్ రోడ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిట్ల విద్యాలత విజయ్, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్, ఉపాధి హామీ కూలీలు రైతులు పాల్గొన్నారు.

పారామెడికల్ కోర్సుల ప్రవేశ గడువు పొడిగింపు


– వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శంకర్

ఖమ్మం ప్రతినిధి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక)

పారామెడికల్ కోర్సుల ప్రవేశ గడువు పొడిగించినట్లు ప్రకటించారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నందు డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్సుల్లో 2 సంవత్సరాల వ్యవధి ప్రవేశాలకు సంబంధించిన గడువును నవంబర్ 13 వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. టి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు కోర్సుల్లోనూ 30 సీట్ల చొప్పున మొత్తం 60 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన విద్యార్థులలో ముందుగా బైపిసి విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇస్తారని, ఆ తర్వాత ఎంపిసి, ఇతర అర్హత కలిగిన విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ అన్నారు. https://www.tgpmd.telangana.gov.in వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారమ్ ప్రింట్ తీసి, అవసరమైన అన్ని ధ్రువపత్రాల సర్టిఫికెట్ల నకళ్లను జతచేసి ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం కార్యాలయంలో నేరుగా సమర్పించాలని అన్నారు. గతంలో దరఖాస్తుల సమర్పణకు అక్టోబర్ 31 చివరి తేదీగా నిర్ణయించగా, విద్యార్థుల సౌకర్యార్థం ఆ గడువును నవంబర్ 13 సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్లు తెలిపారు. అర్హత కలిగిన ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

కార్మికుల సమస్యలపై జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం

కరీంనగర్ జిల్లా నవంబర్ 3 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లాలోని 11 కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది మంగళవారం కోతిరాంపూర్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు పెండింగ్లో ఉన్న వెల్ఫేర్ బోర్డు క్లెమ్లను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కోరారు వచ్చే సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు

ముంబైలో ఘనంగా ప్రగతి పాక్షిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం... నూతన కార్యవర్గం ఎన్నిక అఖండ విజయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి బొంబాయి



తేదీ 01-11-2024 ఆదివారం రోజున ఉదయం 10.30 నిమిషముల నుండి సాయంత్రము 6.00 గంటల వరకు మహారాష్ట్ర రాజధాని ముంబైలోని ప్రతిష్టాత్మక చౌదరి భవనంలో ప్రగతి పాక్షిక సహకార సంఘం సర్వసభ్య మహాసభ అత్యంత వైభవంగా, పారదర్శక వాతావరణంలో నిర్వహించబడింది. సహకార రంగంలో సభ్యుల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ మహాసభకు సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సమావేశంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా, అందరి అంగీకారంతో ప్రగతి పాక్షిక సంఘం నుండి పోటీ చేసిన 22 మంది సభ్యులు చెల్లుబాటు అయ్యేందుకు గాను 22 మంది సభ్యులు ఏకగ్రీవంగా భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. సహకార సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి నిరంతరం శ్రమించేందుకు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

నూతనంగా ఎన్నికైన ప్రతిష్టాత్మక కార్యవర్గ సభ్యుల వివరాలు:

మూర శేఖర్ రావు (అధ్యక్షులు), వాసాల శ్రీహరి (ఉపాధ్యక్షులు), మంత ప్రభాకర్, యాస్వరం వెంకటేశ్వర్లు, నశమెట్ల ఎలప్ప, గ్యార పోచయ్య, రావుల శేకా? రాములు, రావుల పెరవేని శెట్టి, నెక్కంటి రాములు, కుచన న బాలకేశన్, ఈల్లె సంపయ్, జక్కని శ్రీనివాస్, బొక్క ప్రధాన సంఘం (నాంది), ఆటుకొంప మూళ్ల రాము, గుజ్జెలు కృష్ణయ్య, ఆల సట్టు జనార్ధన్. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈ నాయకత్వం సంఘం పురోగతికి మరింత కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా వక్తలు అభిప్రాయపడ్డారు...

మాట ఇస్తే మడమ తిప్పని ప్రజా నాయకుడు కేటీఆర్... నెల రోజుల్లోనే మస్కట్ నుండి బాధితురాలిని స్వదేశానికి రప్పించి మరోసారి మానవత్వం చాటుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కష్టంలో ఉన్నామని తలుపు తడితే చాలు కొండంత అండగా నిలిచే అపూర్వ నాయకత్వ పటిమ, మాట ఇస్తే ఏ ప్రాణానికైనా రక్షణగా నిలిచే నిజమైన ప్రజా బంధుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్వంతం. రాజకీయాల్లో హామీలు గుప్పించడం సహజమే కానీ, ఆపదలో ఉన్న సామాన్యుడి కంటి నీటిని తుడుస్తూ ఇచ్చిన ప్రతి మాటను అక్షరాలా నిలబెట్టుకోవడమే అసలైన నాయకత్వానికి నిదర్శనం. ఈ విషయాన్ని మరోసారి రుజువు చేస్తూ, ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి ఏజెంట్ల మోసంతో మస్కట్లో నరకయాతన అనుభవించిన తుప్పుడు లక్ష్మి అనే పేద మహిళను కేవలం నెల రోజుల్లోనే క్షేమంగా స్వదేశానికి రప్పించి, ఆమె కుమారుడు రాజుకు ఇచ్చిన మాటను నెరవేర్చారు కేటీఆర్.

నమ్మించి మోసం చేసిన ఏజెంట్... మస్కట్లో నరకయాతన:

సొంత రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోయినా, ఉపాధి వెతుక్కుంటూ కొడంగల్ నియోజకవర్గంలోని గోకఫసల్వాడ గ్రామానికి చెందిన తుప్పుడు లక్ష్మి, ఆమె భర్త వెంకటప్ప ఈ ఏడాది ఫిబ్రవరి 27న మస్కట్ వెళ్లారు. అక్కడ ఏజెంట్ నమ్మకద్రోహంతో చెప్పిన పని కాకుండా క్రూరమైన పనులు అప్పగించడంతో ఆమె తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పాస్పోర్ట్ గుంజుకుని యజమాని వేధించడం, స్వదేశానికి పంపాలంటే రెండు లక్షల రూపాయలు కట్టాలని ఏజెంట్ బెదిరించడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. నెట్వర్క్, ఫోన్ సేవలు కూడా నిలిచిపోవడంతో నరక యాతన అనుభవించిన లక్ష్మి, పక్కవారి ఇంటర్నెట్ సహాయంతో తన కుమారుడు రాజుకు ఆవేదనను తెలియజేసింది.

కొండంత కొండంత భరోసానిచ్చిన కేటీఆర్... నెల రోజుల్లోనే నెరవేరిన స్వదేశీ స్వప్నం:

తల్లి పడుతున్న కష్టాన్ని చూసి కన్నీరుమున్నీరైన కుమారుడు రాజు, సెప్టెంబర్ 29న హైదరాబాద్లో కేటీఆర్ను కలిసి తన బాధను విన్నవించుకున్నాడు. బాధిత కుటుంబ పరిస్థితిని విని చలించిపోయిన కేటీఆర్, తక్షణమే స్పందించి "నెల రోజుల్లో నీ తల్లిని సురక్షితంగా నీ దగ్గరకు చేరుస్తాను" అని కొండంత భరోసానిచ్చారు. కేవలం మాటలతో సరిపెట్టకుండా, విదేశాంగ శాఖ, మస్కట్ రాయబార కార్యాలయ అధికారులతో స్వయంగా మాట్లాడి లేఖలు రాశారు. కేటీఆర్ తీసుకున్న వేగవంతమైన, చొరవతో కూడిన చర్యల ఫలితంగా తుప్పుడు లక్ష్మి అన్ని అడ్డంకులను దాటుకుని సురక్షితంగా భారత గడ్డపై అడుగుపెట్టారు.

తెలంగాణ భవన్లో భావోద్వేగ క్షణాలు... కేటీఆర్కు హృదయపూర్వక కృతజ్ఞతలు:

స్వదేశానికి చేరుకున్న లక్ష్మి, తన కుమారుడితో కలిసి హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో కేటీఆర్ను ప్రత్యక్షంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమలాంటి నిరుపేద కుటుంబానికి కొండంత అభయం ఇచ్చి, ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లోనే పునర్జన్మనిచ్చిన కేటీఆర్ పాదాలకు నమస్కరిస్తూ ఆ కుటుంబం తీవ్ర భావోద్వేగానికి లోనైంది. తమ జీవితాంతం కేటీఆర్ చేసిన ఈ మహోపకారానికి రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు.

అపద్బాంధవుడు కేటీఆర్... మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం:

రాజకీయ ప్రయోజనాలు, సరిహద్దులు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఆపదలో ఉన్న ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డకు అండగా నిలవడంలో కేటీఆర్ ఎల్లప్పుడూ ముందుంటారు. కష్ట కాలంలో సొంత నియోజకవర్గ ప్రజాప్రతినిధులు స్పందించని వేళ, అపద్బాంధవుడిలా ఆదుకుని కష్టాల్లో ఉన్న కుటుంబానికి వెలుగులు నింపిన కేటీఆర్పై ప్రస్తుతం ప్రజలంతా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. నాయకత్వానికి, మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన కేటీఆర్ సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం.

మానేరు గడ్డపై జానపద సంబరం.. వైభవంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి సిరిసిల్ల



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల సువాసనలతో పాటు పల్లె మట్టి పాటల చప్పుళ్లతో సిరిసిల్ల పట్టణం మైమరిచిపోయింది. తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ (ఫ+ఖీ×) ఆవిర్భావ వేడకలు మంగళవారం రాత్రి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి తరలివచ్చిన జానపద కళాకారులు తమ అద్భుతమైన ఆటపాటలు, డప్పు దరువులతో సభా ప్రాంగణాన్ని ఉర్రూతలూగించారు. సిరిసిల్ల పాత బస్టాండ్ నుంచి బాలుర కళాశాల మైదానం వరకు కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పల్లె జానపదాలు, మట్టి పాటలతో జరిపిన ఈ ర్యాలీ పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం బాలుర కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణలోని జానపద కళాకారులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి ఐక్యత, సంక్షేమం మరియు హక్కుల సాధన కోసం ఈ సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం అందిస్తున్న విధంగానే తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీకి కూడా రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కళాకారుల భవిష్యత్తు, సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఫోక్ ఇండస్ట్రీ ఫెడరేషన్ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జానపద కళలను కాపాడుకుంటూనే, కళాకారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ప్రకటించారు. ఈ వేడుకల్లో ప్రముఖ రచయితలు, గాయకులు, ఫోక్ ఇండస్ట్రీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫోక్ ఇండస్ట్రీ అధ్యక్షుడు పత్తిపాటి రమణకర్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సత్తర్, గౌరవ సలహాదారు దరువు అంజన్న, కోశాధికారి గజ్జేల్ వేణు, రాష్ట్ర కార్యనిర్వాహకవర్గ సభ్యుడు జడల రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య, కాపర్తి మల్లికార్జున్తో పాటు ప్రముఖ రచయితలు, గాయకులు కాసర్ల శ్యామ్, తేలు విజయ, నల్లగొండ గద్దర్, మంకాల ప్రసాద్, పాత శ్రీధర్, చికోడు నరసింహులు, ప్రతినిధులు ఎడమల శ్రీధర్ రెడ్డి, నవీన్, చిత్తారమ్మ మల్లేశం, శ్రీధర్, దుర్గాప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హైదరాబాద్ శివారులో భారీ నకిలీ నోట్ల కలకలం.. రూ. 6.7 కోట్ల కరెన్సీ సీజ్, నలుగురు అరెస్ట్.

తెలంగాణ పత్రిక ప్రతినిధి



రంగారెడ్డి జిల్లాలో భారీ నకిలీ నోట్ల కరెన్సీ రాకెట్ను పోలీసులు పట్టుకున్నారు. అబ్దుల్లాపూర్మెట్ పద్ద తనిఖీల్లో దొరికిన ఆధారాలతో దర్యాప్తు జరిపి హయత్?నగర్ పరిధిలోని కుంట్లూరులో ఉన్న ప్రింటింగ్? ప్రెస్?ను గుర్తించారు. ఈ ఇంటిపై దాడి చేసి పంపిణీకి సిద్ధం చేసిన రూ.6.7 కోట్ల విలువైన నోట్లను అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు సీజ్ చేశారు. ఇందుకు సంబంధించి నలుగురిని అరెస్ట్ చేశారు...

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

ఇల్లంతకుంట ఏఎంసీ చైర్మన్ గా అంతగిరి సాహిత్య వినయ్ కుమార్ ప్రమాణ స్వీకారం

-రైతులు కంటనీరు పెట్టకుండా చూడండి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి హితవు

ఇల్లంతకుంట నవంబర్ 3 తెలంగాణ పత్రిక





ఇల్లంతకుంట: రైతులు కంటనీరు పెట్టకుండా చూడాలని, రైతు అభివృద్ధి సంక్షేమానికి పాటుపడాలని ఇల్లంతకుంట ఏఎంసీ నూతన పాలకవర్గానికి మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హితవు పలికారు. మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా అంతగిరి సాహిత్య వినయ్ కుమార్ వైస్ చైర్మన్ గా భరత్ రెడ్డి, డైరెక్టర్లుగా వి. మల్లయ్య, బడుగు లింగయ్య, వి. శ్రీనివాస్ రెడ్డి, జెట్టి మల్లేశం, మంద బాల్ రెడ్డి, వెలిశాల జ్యోతి, బంగారి అంజయ్య, ఎరుకల తిరుపతి, జుట్టు నగేష్, ఎం. నవీన్ రెడ్డి, ఉప్పల వేణు, జి. శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ – రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రుణమాఫీ చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. మార్కెట్ యార్డులో గోదాములు, గిట్టుబాటు ధర కల్పించి ఇల్లంతకుంట మార్కెట్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముందుగా ఇల్లంతకుంటకు విచ్చేసిన ఎమ్మెల్యేకు మహిళలు మంగళహారతులతో, క్రేన్ సహాయంతో గజమాలతో ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్, ఇందిరా గాంధీ, తెలుగు తల్లి విగ్రహాలకు పూలమాల వేసి సభా ప్రాంగణానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, పలు పాక్స్ చైర్మన్లు, నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం.. చెరువులు, కాలువలను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్







-31 పంచాయతీల పరిస్థితులపై డిప్యూటీ కలెక్టర్ సమీక్ష.. సర్పంచులకు పలు సూచనలు

దమ్మపేట, నవంబర్ 3 తెలంగాణ పత్రిక

మండలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తమయ్యారు. వర్షాల కారణంగా చెరువులు, కాలువల్లో నీటి ప్రవాహం, పరిస్థితులను డిప్యూటీ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే దమ్మపేట మండలంలోని 31 పంచాయతీల పరిధిలో నెలకొన్న పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట పంచాయతీ కార్యాలయం నుంచి వీడియో కాల్ ద్వారా మండలంలోని 31 మంది సర్పంచులతో మాట్లాడి వారి గ్రామాల్లో కురుస్తున్న వర్షాల తీవ్రత, చెరువులు, కాలువల పరిస్థితి, లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు, రహదారులు, మురుగు కాలువల పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, చెరువులు, కాలువల వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు గమనించాలని సర్పంచులకు సూచించారు. ఎక్కడైనా వరద ముప్పు లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పడాల రమాదేవి, రాంబాబు పాల్గొన్నారు.

భద్రాద్రిలో నాయి బ్రాహ్మణుల భారీ బైక్ ర్యాలీ.. కలెక్టరేట్ ముట్టడి!







-ముదిరాజులను బీసీ-డి నుంచి బీసీ-ఏలోకి మార్చే ప్రతిపాదనను విరమించుకోవాలి

-బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టొద్దు.. నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకుల హెచ్చరిక

భద్రాద్రి కొత్తగూడెం: నవంబర్ 03 తెలంగాణ పత్రిక

బీసీ-డి వర్గంలో ఉన్న ముదిరాజులను బీసీ-ఏ వర్గంలోకి మార్చాలనే ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణులు భారీ నిరసన చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శీనన్న పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ ఆధ్వర్యంలో సుమారు 200 మంది నాయి బ్రాహ్మణులు బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ప్రభుత్వ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు కురిమెల్ల శంకర్ మాట్లాడుతూ.. బీసీ-ఏలో ఇప్పటికే అత్యంత వెనుకబడిన, అత్యల్ప జనాభా కలిగిన కులాలు ఉన్నాయని, అటువంటి వర్గంలోకి ముదిరాజులను చేర్చే ప్రతిపాదన వల్ల ఆయా కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ కులాల మధ్య పోటీ, విభేదాలు సృష్టించే నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి పలికి, ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీల జనాభా సుమారు 60 శాతం ఉన్నప్పటికీ వారికి అమలవుతున్న రిజర్వేషన్లు 28 శాతానికే పరిమితమయ్యాయని, మరోవైపు ఇతర వర్గాలకు జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు అమలవుతున్న అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. బీసీలకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం వారిలోనే కులాల మధ్య తగాదాలు సృష్టించడం తగదని హితవు పలికారు. జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ మాట్లాడుతూ.. ముదిరాజులను బీసీ-ఏలో చేర్చే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. బీసీ కులాల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం నాయి బ్రాహ్మణ సమాజం ఐక్యంగా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ భద్రం, మాధవరావు, శ్రీనివాసరావు, అరసవెల్లి వెంకటేశ్వరరావు, తాటిపాముల ఐలయ్య తదితరులు ప్రసంగించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, సోదరసోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో పారదర్శకతను పాటించాలి

-లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి

-మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ,ప్రతినిధి//నవంబర్ 3:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల 6వ తేదీన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అవకతవకల పై సమగ్ర విచారణ జరిపి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుపేదలకు సొంత ఇల్లు కల్పించాలనే గొప్ప లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసిందని తెలిపారు. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో నిర్మించిన ఇళ్లను నిజమైన అర్హులైన లబ్ధిదారులకే కేటాయించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అయితే ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి సంబంధించి లబ్ధిదారుల ఎంపికలో పలు అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని, అర్హులైన పేదలను పక్కనపెట్టి అనర్హులకు ఇళ్లు కేటాయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన పూర్తి జాబితాను బహిరంగంగా ప్రకటించాలని, ఎంపికలో అనుసరించిన నిబంధనలు, అర్హత ప్రమాణాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సొంత ఇళ్లు కలిగి ఉన్నవారు లేదా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనర్హులుగా ఉన్నవారు జాబితాలో ఉంటే వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు మిర్యాలగూడ దీ=నా పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించి, ఇళ్ల పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని కోరనున్నట్లు తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అర్హత ప్రాతిపదికన ఇళ్లను కేటాయించాలని ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పేదల హక్కు వాటి కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిజమైన నిరుపేదలకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిలబడి పోరాడుతుందని వారు స్పష్టం చేశారు. కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎండి. ఇలియాస్ ఖాన్, ఎండి.మగ్దుం పాషా, బంటు శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, సందేషి అంజన్ రాజు, ఎండి. మాజీద్, తిరుమలగిరి వజ్రం, దైద సత్యం, గంగుల బిక్షం యాదవ్, జన్నపాల కిరణ్, దీపిక విజయ్, అరుణ్, ఎండి. అలీం రుక్షాన, బంటు దుర్గయ్య, పందిరి వేణు, వల్లపట్ల వినోద్, ఖలీల్, ఎక్క మనిదీప్, బిక్కన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎల్లికట్ట గ్రామంలో - ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పర్యటన

కల్వకుర్తి నవంబర్ 3 తెలంగాణ పత్రిక



సమయం : మధ్యాహ్నం 12 గంటలకు. వేదిక: ఎల్లికట్ట గ్రామం, కల్వకుర్తి మండలం. కల్వకుర్తి నియోజకవర్గం,కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో శివాలయము మరియు హనుమాన్ దేవాలయం చెన్నకేశవ స్వామి దేవాలయాల పైకప్పు (స్లాబ్) పూజా కార్యక్రమంలో పాల్గొనడానికి రానున్న వెంకటేష్ . కల్వకుర్తి నియోజకవర్గం లో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు దయచేసి స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వార్డు సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉప్పల వెంకటేష్ అభిమానులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు రాగలరని కోరుచున్నాం మీ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గణేష్ దార మోని.

ఉపాధ్యాయుల సమస్యలపై పిఆర్టియు టిఎస్ పోరాటం



జగిత్యాల నవంబర్ 03 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్లగట్ట గంగాధర్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొని 2003 డిఎస్సి సంబంధించిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు అయ్యే విధంగా కృషి చేస్తామని పిఆర్సి వచ్చేవరకు పోరాటం చేస్తామని ఆన్నారు. ఈ సందర్భంగా అడ్లగడ్డ గంగాధర్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, గంగయ్య, ప్రభాకర్, ప్రవీణ్, అనూజ మాధవి, షబానా, విమల, షకీల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (తెలంగాణ పత్రిక)

భూముల రీ సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా నిర్వహించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం ముధోల్ మండలం చందాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మొత్తం పట్టా భూముల విస్తీర్ణం, సాగునీటి వసతులు ఉన్న భూములు, ఇతర భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూముల సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా భూ హద్దులను కచ్చితంగా గుర్తించాలని సూచించారు. భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ రీ సర్వే చేపట్టాలని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ శ్రీలత, సర్వే అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట మండలంలో విషాద ఘటన చోటు చేసుకుంది

ఇల్లంతకుంట నవంబర్ 3 తెలంగాణ పత్రిక

రేపాక గ్రామానికి చెందిన 85 ఏళ్ల వృద్ధురాలు కళ్యాడపు హనుమవ్వ అనారోగ్యంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది.గత కొన్ని రోజులుగా ఆస్తమా మరియు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న హనుమవ్వ, నిన్న తన కూతురు ఆదిలక్ష్మితో తన బాధను చెప్పుకుంది. రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో చీరతో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.ఉదయం విషయాన్ని గమనించిన స్థానికులు కూతురుకు సమాచారం ఇవ్వగా, ఆమె ఫిర్యాదు మేరకు ఇల్లంతకుంట ఎస్సై ఉపేంద్ర చారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు కాంగ్రెస్ ప్రత్యేక చొరవ

-అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కు పొందాలి

-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి

ఆత్మకూరు, నవంబర్ 3 (తెలంగాణ పత్రిక):





వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక చొరవ తీసుకుంది. ఇందులో భాగంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, గుడెపాడు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల సమస్యలు, ఆకాంక్షలను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి కక్కెర్ల రాజు, బీఎల్ఏలు పరికరాల వాసు, చిదిరాల శ్రీనివాస్ రెడ్డి, అల్వాల రవి, పలువురు పట్టభద్రులు పాల్గొన్నారు.

బిజెపికి రాజీనామా చేసిన పోతుగంటి మహేష్

కల్వకుర్తి నవంబర్ 3 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు పోతుగంటి మహేష్ భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, తన పదవులకు రాజీనామా చేశారు.ఈ మేరకు ఆయన నవంబర్ 03న బీజేపీ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు లేఖ రాశారు.వ్యక్తిగత కారణాల రీత్యా నేను పార్టీకి, పదవులకు రాజీనామా చేస్తున్నానని మహేష్ వెల్లడించారు.నాకు అవకాశం కల్పించిన నాయకత్వానికి, నాతో కలిసి పనిచేసిన కార్యకర్తలకు,నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపా.తన రాజీనామాను ఆమోదించి పార్టీ సభ్యత్వం నుండి తొలగించాలని కోరుతున్నాను అని ఆయన లేఖలో పేర్కొన్నారు. తలకొండపల్లి మండలానికి చెందిన పోతుగంటి మహేష్ గత 20ఏళ్లుగా బీజేపీలో చురుకుగా పనిచేశాశని తెలిపారు.మండలంలో బీజేపీ బలంగా ఉన్న గ్రామాల్లో తలకొండపల్లి ఒకటని అలాంటి చోట నుంచే మహేష్ బయటకు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.పోతుగంటి మహేష్ తదుపరి ఏ పార్టీలో చేరబోతున్నారు అనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని, ఇప్పటికే ఆ పార్టీకి చెందిన కీలక నేతలతో చర్చలు జరిపారని ఆయన అనుచర వర్గం చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ లోకి వెళ్తారన్న ప్రచారం కూడా లేకపోలేదు. అయితే దీనిపై ఆయన ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.మరికొన్ని రోజుల్లో ఆయన తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

ఆళ్లపల్లిలో మేట్ లకు శిక్షణ

- విధులపై అవగాహన కల్పించిన జిల్లా అధికారులు



ఆళ్లపల్లి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక)

ఆళ్లపల్లి మండల పరిషత్ కార్యాల యంలో వీబీ - గ్రామ్ జీ మేట్లకు శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా టెక్నికల్ కోఆర్డినేటర్ శ్రీ ఎంవికెపి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మేట్లకు వారి విధులు, బాధ్యతలు, వీబీ - గ్రామ్ జీ పథకం కింద చేపట్టే 375 రకాల పనులపై సవివరంగా శిక్షణ ఇచ్చారు. పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ డి. శ్రీను, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీబీ - గ్రామ్ జీ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల మేట్లు పాల్గొన్నారు.

అర్ధరాత్రి ఆపదలో ఆపద్బాంధవుడిగా గడ్డం సుభాష్

ముధోల్, నవంబర్ 03(తెలంగాణ పత్రిక)

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని ముధోల్‌కు చెందిన సామాజిక సేవకుడు గడ్డం సుభాష్ మరోసారి నిరూపించారు. అర్ధరాత్రి సమయంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న రాధికా అనే నిండు గర్భిణీకి అత్యవసరంగా ఆసుపత్రికి వెళ్లేందుకు ఎలాంటి వాహనం అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు గడ్డం సుభాష్‌ను సంప్రదించారు. విషయం తెలుసుకున్న సుభాష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే తన సొంత వాహనంలో గర్భిణీని భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంతేకాకుండా గర్భిణీ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై అవగాహన కల్పించారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పులు చేసి అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసుకోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం భైంసా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కాశీనాథ్ గారికి చరవాణి ద్వారా సమాచారం అందించగా, ఆయన వెంటనే స్పందించి విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బందికి గర్భిణీ పరిస్థితిని వివరించి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మొదటి కాన్పు కావడంతో వైద్యులు తొలుత సాధారణ ప్రసవానికి ప్రయత్నించారు. అనంతరం వైద్యుల నిర్ణయం మేరకు సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించగా, ఆ తల్లి పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గడ్డం సుభాష్ చేసిన సహాయానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అలాగే సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించిన డాక్టర్ కాశీనాథ్ గారికి, విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాశీనాథ్ గారు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రాత్రి పగలు తేడా లేకుండా అత్యవసర సమయాల్లో తన సొంత వాహనంతో రోగులకు సహాయం చేస్తున్న గడ్డం సుభాష్ సేవలను అభినందించారు. గతంలోనూ అనేక సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో తన సొంత వాహనంతో నిరుపేదలకు, గర్భిణీ స్త్రీలకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పిస్తూ ప్రజలకు అండగా నిలిచిన సుభాష్ సేవలు స్థానికంగా ప్రశంసలు



అందుకుంటున్నాయి. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం పదవులతో వచ్చేది కాదు.. సేవా భావంతో వచ్చేది. ప్రజా సేవే నా లక్ష్యం.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నా ధ్యేయం అని గడ్డం సుభాష్ పేర్కొన్నారు.

ఆపదలో ఉన్న చిన్నారికి హరీష్ రావు ఆపన్నహస్తం!

-కిడ్నీ సమస్యతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 12 ఏళ్ల సాయి

-రూ.10 వేల ఆర్థిక సాయం అందించిన హరీశ్ రావు

నంగునూరు, నవంబరు 3 (తెలంగాణ పత్రిక):



ఆపదలో ఉన్నారని తెలిస్తే స్పందించడం.. కష్టాల్లో ఉన్నారని తెలిస్తే అండగా నిలవడం.. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు చేయూతనివ్వడం మానవత్వానికి నిదర్శనం. ఈ కోవలోనే కిడ్నీ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 12 ఏళ్ల చిన్నారి వైద్యానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆర్థిక సహాయం అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖాతా గ్రామానికి చెందిన ఆరేపల్లి సాయి (12), తండ్రి నరసయ్య, గత నెల రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిన్నారి అనారోగ్యంతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వైద్య ఖర్చుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రామ సర్పంచ్ తెలుసుకున్నారు. వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ చిన్నారి పరిస్థితిని సిద్ధిపేట మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న హరీష్ రావు తక్షణమే స్పందించి చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారికి ఆర్థిక చేయూత అందించడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి, చిన్నారి వైద్యానికి సహాయం అందించిన హరీష్ రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు సకాలంలో సహాయం అందడం ఎంతో ఊరటనిస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు. చిన్నారి సాయి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

లింగన్నపేటలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 3

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ఎల్‌నినో ప్రభావం, నీటి వనరుల లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు రాబోయే యాసంగి సీజన్‌లో ఎల్‌నినో పరిస్థితుల కారణంగా వాతావరణం, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భూగర్భ జలాలపై ఆధారపడి సాగు చేసే రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకోకుండా అధిక నీటి అవసరమయ్యే వరి పంటను సాగు చేయడం వల్ల పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. వరి పంటకు అధిక నీరు అవసరమవుతుంది. నీటి వనరుల్లో తగినంత నీరు అందుబాటులో లేకపోతే పంట చివరి దశల్లో నీటి కొరత ఏర్పడి దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుంది. అందువల్ల నీటి భరోసా



లేని భూముల్లో వరి సాగును నివారించి, తక్కువ నీటితో పండే శనగ, పెసర, మినుము, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులు తమ భూమి స్వభావం, నేలలో తేమ, విత్తే సమయం, నీటి లభ్యతను బట్టి పంటను ఎంపిక చేసుకోవాలి. ఆరుతడి పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, అధిక పెట్టుబడితో పంట నష్టపోయే ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు రైతులు ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని యాసంగి పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలి. నీటి లభ్యతపై భరోసా లేని భూముల్లో వరి సాగు చేపట్టి అధిక పెట్టుబడిని ప్రమాదంలోకి నెట్టవద్దు. తక్కువ నీటి అవసరమయ్యే పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను ప్రోత్సహించి, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి. పంట ఎంపికలో మార్కెట్ అవకాశాలు, విత్తనాల లభ్యత, సాగు ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హనుమంత్ నాయక్ తాహసిల్దార్ మారుతి రెడ్డి ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్ సెస్ ఏఈ ఆనంద్ మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ ఆత్మ డైరెక్టర్ కాస శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

రూ.2.14 కోట్లతో చిట్యాల మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:

(తెలంగాణ పత్రిక) నవంబర్ 3


జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలంలో సుమారు రూ.2.14 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా చైన్పాక, అందుకుతండా, గిద్దెముత్తారం, కాల్వపల్లి గ్రామాల్లో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి, బావుసింగ్ పల్లి, పాశిగడ్డ తండా గ్రామాల్లో మహిళా సమైక్య భవనాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రామచంద్రాపురం గ్రామంలో



అంగన్వాడీ భవనం, మహిళా సమైక్య భవనం, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు, చిన్నారులకు మెరుగైన అంగన్వాడీ వసతులు, గ్రామ పాలనకు అవసరమైన గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావడంలో నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పాపన్నపేట కబడ్డీ జట్లు

పాపన్నపేట, నవంబర్ 03:(తెలంగాణ పత్రిక)





మెదక్ పట్టణంలో మంగళవారం నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల అండర్ 17 కబడ్డీ పోటీలలో పాపన్నపేట ఉన్నత పాఠశాల బాలుర బాలికల జట్లు గెలుపొంది. రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పిడి రమేష్ వెల్లడించారు. మెదక్ జిల్లా నుండి 24 పీఎం శ్రీ పాఠశాలలు ఈ పోటీలలో పాల్గొనగా పాపన్నపేట ఉన్నత పాఠశాలకు చెందిన బాలుర జట్టు, బాలికల జట్టు గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో ఈ రెండు చెట్లు పాల్గొంటారని పిడి రమేష్ వెల్లడించారు. జిల్లాస్థాయి పోటీలలో పాపన్నపేట జట్లు రెండింటికీ రెండు ఎంపిక కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రాజెక్టుల పేరుతో ఆదివాసీల భూములను లక్కోవద్దు

-అదనపు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన
-ఆదివాసినవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి
-వందల ఎళుగా లిపట్టించుకోని ప్రభుత్వాలు..

వెంకటాపురం. (నూగురు) నవంబర్ 03 తెలంగాణ పత్రిక :

వందల ఏళ్లుగా అడవులను కొండ లను నమ్ముకొని బ్రతుకుతున్న పెనుగోలు ఆదివాసీల సాగు భూములు ప్రాజెక్ట్ ల పేరుతో తీసుకోవద్దని పెనుగోలు ఆదివాసీలు ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో ములుగు అదనపు జిల్లా కలెక్టర్ మహేందర్ జీ ని కలిసి వినతిపత్రం అందజేసినట్టు మీడియకు తెలిపారు. మంగళవారం ములుగు కలెక్ట్రెట్ లో కలిసినట్టు నర్సింహా మూర్తి తెలిపారు. రెవిన్యూ అధికారులు పెసా గ్రామసభలను, 1/59, 1/70, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలను గౌరవించకుండా తమ ఇష్టాను సారంగా మోడీ కుంట ప్రాజెక్ట్ కు భూములు ఇస్తున్నట్టు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. వందల ఏళుగా పెనుగోలు ఆదివాసీలు ఎటువంటి ప్రభుత్వ సేవలకు నోచుకోలేదని ఆయన అన్నారు. విద్య, వైద్య సేవలు పొందలేదని అన్నారు. నేటికీ భారత దేశ పటం లో ఈ గ్రామానికి చోటు దక్కలేదని ఆయన



ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా పెనుగోలు గ్రామానికి రోడ్డు మార్గం లేదని, అనారోగ్య సమస్యలు వస్తే గుట్టల మధ్య నుండి జోలే కట్టి మోసుకురావడం తప్ప మరో మార్గం లేదన్నారు. పాములూరు, జెల్లా, డోలి, తడపల, చెలిమల, ముకునూరు గ్రామాలకు అక్కడ ప్రజలు లేకున్నా కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్డు వేసిన ప్రభుత్వం పెనుగోలు గ్రామం లో ప్రజలు ఉన్నప్పటికీ రోడ్డు ఎందుకు వేయడం లేదని ఆయన అదనపు కలెక్టర్ ని ప్రశ్నించినట్టు తెలియజేసారు . కర్రెగుట్టలకు రోడ్డు వేయడానికి ఎటువంటి అంక్షలు పెట్టని అటవీ శాఖ పెనుగోలు గ్రామానికి రోడ్డు వేయడానికి ఎందుకు ఆంక్షలు పెడుతున్నారని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం అడవి నుండి ఆదివాసీలను వేరు చేయడం, నీటి నుండి చేపను వేరు చేయడం ఒకటే అని వ్యాఖ్యానించినట్టు ఆయన తెలిపారు. ఐదో పంచవర్షిక ప్రణాళికలో ఆదివాసీలు ఎక్కడ ఉంటే అక్కడే వాళ్ళను అభివృద్ధి చేయాలనీ అడవి నుండి బయటకు తెచ్చి నిర్వాసితులను చేయొద్దని చెప్పినట్టు గుర్తు చేశారు. వందల ఏళ్లుగా పెనుగోలు గ్రామానికి ప్రభుత్వ సేవలు అందలేదన్నారు. ఏనాడూ పెనుగో లు గ్రామాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు వాళ్ళ భూములను మోడీకుంట ప్రాజెక్ట్ కు అప్పగించడానికి ప్రయత్నించడం సరికాదన్నారు. ఇన్నేళ్లు మాకు ప్రభుత్వం రోడ్డు వేయకపోయినా, వైద్య, విద్య సేవలు అందించకపోయినా, మా బ్రతుకు మేము బ్రతికినం కానీ ఇప్పుడు మా భూములను తీసుకోవద్దని ఆదివాసీలు మహేందర్ జీ ని వేడుకున్నట్లు వివరించారు. జపాన్ లాంటి దేశాల్లో ఒక విద్యార్థి కోసం రైలు వేశారని, ఆరుగురు ఆదివాసీలను రక్షించడానికి వారి కోసం ప్రత్యేక జోన్ ఏర్పాటు చేసారని ఇక్కడ ప్రభుత్వం ఆ విధంగా ఎందుకు చేయడం లేదన్నారు. పెనుగోలు గ్రామానికి పట్టాలు ఇచ్చే విధంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా అని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, ఏ ఎన్ ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర అధికార ప్రతినిధి పాయం అజయ్, పాయం కృష్ణమూర్తి, బొగ్గుల నారాయణ, శివాజీ, ఉయిక సురేష్, రాజేష్ గోపాల్ తదితర రైతులు పాల్గొన్నారు..

ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు... జిల్లా విద్యాశాఖాధికారి వై తిరుపతి రావు



కరీంనగర్ నవంబర్ 3 తెలంగాణ పత్రిక

ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో దాగిన ప్రతిభకు వేదిక – జిల్లా స్థాయి క్రీడా పోటీలు కరీంనగర్ జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జిల్లా స్థాయి ప్రత్యేక అవసరాలు గల పిల్లల క్రీడలు, సాంస్కృతిక పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి శ్రీ వై. తిరుపతి రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకల్యం ఎన్నటికీ ప్రతిభకు అడ్డు కాదు. ప్రతి చిన్నారిలో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుంది. అలాంటి ప్రతిభను గుర్తించి, వెలికితీసి, వారికి సమాన అవకాశాలు కల్పించడమే ఈ క్రీడా పోటీల ముఖ్య ఉద్దేశం. ఈ వేదిక ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందిబి అని అన్నారు. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ మండలాల నుండి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సుమారు 200 మందికి పైగా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వారి కోసం పరుగు పందెం, వ్యాస రచన, కుర్చీ పరుగు, చిత్రలేఖనం తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ శ్రీ దాసి శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్, రామానంద తీర్థ, శ్రీధర్ రెడ్డి, జ్యోతి, జిల్లాలోని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐ ఈ ఆర్ పి, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా బహుమతులు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమం ముగింపులో సిఎంవో దాసి శ్రీనివాస్ మాట్లాడుతూ పోటీల నిర్వహణకు సహకరించిన జిల్లా యంత్రాంగానికి, స్టేడియం సిబ్బందికి మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా విద్యాధికారి కార్యాలయం, సమగ్ర శిక్షా – కరీంనగర్.

సిద్దాపూర్ డంపింగ్ యార్డుపై ప్రజాగ్రహం

-హామీలు ఏమయ్యాయి..? 126 రోజులుగా ఆగని ఉద్యమం
-32 రోజులుగా రిలే దీక్షలు.. స్పందన కోసం ఎదురుచూస్తున్న సిద్దాపూర్ ప్రజలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 3, (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా,కొత్తూరు మండలం సిద్దాపూర్‌లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డు ఏర్పాటుపై స్థానిక ప్రజల ఆందోళన రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తోంది. 86 ఎకరాల ప్రభుత్వ భూమిలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయవద్దంటూ గ్రామస్థులు 126 రోజులుగా పోరాటం సాగిస్తుండగా, అక్టోబర్ 4 నుంచి ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు 32 రోజులుగా కొనసాగుతున్నాయి. ఇంత పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతున్నా అధికార పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం ప్రజల్లో అసంతృప్తికి కారణమవుతోంది. డంపింగ్ యార్డు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ గతంలో బీఆర్ఎస్ పార్టీ పాదయాత్ర నిర్వహించడంతో పాటు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ కూడా కొత్తూరులో ఆందోళన నిర్వహించింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డంపింగ్ యార్డును ఎట్టి పరిస్థితుల్లోనూ రానివ్వబోమని హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు గుర్తుచేస్తున్నారు. అయితే 2026 జూలై 2న జీవో ఆర్టీ నంబర్ 641 ద్వారా 86 ఎకరాల భూమిని ఎకో పార్కు పేరుతో జీహెచ్ఎంసీకి కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడటంతో ప్రజలు



ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, వివిధ రాజకీయ, ప్రజా, కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఏర్పాటు చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ చేతుల మీదుగా అక్టోబర్ 4న రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ ఉద్యమానికి విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, జర్నలిస్టులు, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు మద్దతు ప్రకటించారు.

కాంగ్రెస్ నాయకత్వం స్పందించేదెప్పుడు?

డంపింగ్ యార్డు రానివ్వబోమని ప్రజలకు హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే ఇప్పుడు ఉద్యమానికి ప్రత్యక్షంగా మద్దతు ఎందుకు ప్రకటించడం లేదని జేఏసీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యపై అఖిలపక్ష సమావేశం



ఏర్పాటు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించినట్లు సమాచారం. మరి సిద్దాపూర్ విషయంలోనూ అదే చొరవ ఎందుకు చూపడం లేదని నిలదీస్తున్నారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని, ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి జీవో రద్దుకు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

జాతీయ నాయకత్వానికి చేరిన సిద్దాపూర్ సమస్య

ఉద్యమానికి మరింత మద్దతు కూడగట్టే ప్రయత్నంలో భాగంగా జేఏసీ నాయకులు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి లేఖలు రాసి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపించినట్లు తెలిపారు. మరోవైపు ప్రతిపక్ష నాయకులంతా రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజా సమస్యపై ఐక్యంగా పోరాడాలని ఉద్యమకారులు కోరుతున్నారు.

“వెంకన్నా.. మల్లన్నా బాగున్నారా”

-ఆప్యాయంగా పలకరించిన కేసీఆర్!
-వ్యవసాయ పనుల నుంచి రాజకీయ పరిణామాల వరకు ఆరా
-పాత పరిచయాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయ సంభాషణ

నంగునూరు, నవంబరు 3 (తెలంగాణ పత్రిక):

“వెంకన్నా.. మల్లన్నా బాగున్నారా? వ్యవసాయ పనులు ఎలా సాగుతున్నాయి?” అంటూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆప్యాయంగా పలకరించడంతో ఆ ఇద్దరు నాయకుల భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది. చాలాకాలం తర్వాత కలుసుకున్న ఆప్తులను పలకరించినట్లుగా కేసీఆర్ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిద్ధిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వేముల వెంకటరెడ్డి, నంగునూరు మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు దువ్వల మల్లయ్య యాదవ్ మంగళవారం ఎర్రవల్లిలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ వారిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ, కుటుంబ యోగక్షేమాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనులు ఎలా సాగుతున్నాయి? రైతుల పరిస్థితి ఎలా ఉంది? గ్రామాల్లో ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయి? అనే అంశాలపై ఆసక్తిగా ఆరా తీశారు. అనంతరం రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలు, క్షేత్రస్థాయిలో రాజకీయ పరిస్థితులు, ప్రజల్లో నెలకొన్న అభిప్రాయాల గురించి వారితో మాట్లాడినట్లు తెలిసింది. ప్రస్తుత ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందన ఎలా ఉంది? ప్రభుత్వ నిర్ణయాలపై గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి చర్చ జరుగుతోంది? ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలేమిటి? పార్టీ శ్రేణుల పరిస్థితి ఎలా ఉంది? తదితర అంశాలపై కేసీఆర్ వివరాలు తెలుసుకున్నట్లు



సమాచారం. ఈ సందర్భంగా వేముల వెంకటరెడ్డి, దువ్వల మల్లయ్య యాదవ్ స్థానిక పరిస్థితులు, ప్రజల సమస్యలు, రాజకీయ పరిణామాలకు సంబంధించిన వివరాలను కేసీఆర్‌కు వివరించారు. వ్యవసాయ రంగం, రైతుల సమస్యలు, గ్రామీణ ప్రాంతాల పరిస్థితులపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. మొత్తంగా ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు వ్యవసాయ, గ్రామీణ సామాజిక పరిస్థితులకు ప్రాధాన్యత లభించింది. ముఖ్యంగా “వెంకన్నా.. మల్లన్నా బాగున్నారా?” అంటూ కేసీఆర్ పలకరించిన ఆత్మీయ సంభాషణ ఈ సమావేశంలో ప్రత్యేకంగా నిలిచింది.

ఏఎంసి సింగల్ విండో చైర్మన్ లను సన్మానించిన గంగాపుత్ర సంఘం నాయకులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 3

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహమ్మద్ హమీద్ పాక్స్ చైర్మన్ వేషాల వెంకటి లను మంగళవారం రోజున గంగపుత్ర సంఘం నాయకులు వారి స్వగృహంలో శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా హమీద్ వేషాల వెంకటి మాట్లాడుతూ సంఘ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు హమీద్ వెంకటి మాట్లాడుతూ ప్రజా జీవితంలో మేము ఎప్పుడూ ప్రజల అవసరాలను తీర్చడంలో ముందుంటామని ఏఅవసరం ఉన్న వారిని సంప్రదించ వలసిందిగా తెలిపారు ఈసందర్భంగా గంగపుత్ర సంఘ నాయకులు హమీద్ వెంకటి లకు మరింత ఉన్నత పదవులతో అలంకరింపబడాలని దీవించాడు ఈ కార్యక్రమంలో చింతకింది రామచంద్రం, కరువారి శంకర్, గుండెలి నరేష్ , దుంపల దేవయ్య ,దేశవేని నర్సింలు, కామని రాములు గుండెల్ని దేవరాజు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక

మురసు తుఫాను నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

-భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి.

-ప్రజలకు అత్యవసర సహాయం అందించేందుకు 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ నవంబర్ 3

మురసు తుఫాను ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వర్షపాత పరిస్థితులు, ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ హెచ్చరికలు, వర్షపాత తీవ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీవోలు, జీపీవోలు, పంచాయతీ కార్యదర్శులు విధిగా తమ ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపల్ ప్రాంతాల్లో టాంటాం ద్వారా ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి, అందులో నివసిస్తున్న వారిని అవసరమైన మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పాత, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల పరిస్థితులను పరిశీలించి విద్యార్థుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని



లోతట్టు ప్రాంతాలు, డ్రైనేజీలు, ఓపెన్ నాలాలను నిరంతరం పర్యవేక్షిస్తూ నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాత వంతెనలు, కల్వర్టులు, ప్రమాదకర రహదారులను పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన 94 ప్రమాదకర రహదారుల వద్ద అవసరమైన చోట ముందస్తుగా బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వాగులు, వంకలు పొంగి ప్రవహించే ప్రాంతాల్లో ప్రజల రాకపోకలను నియంత్రించాలని, చేపల వేట, పర్యాటక కార్యకలాపాలకు అనుమతించవద్దని అటవీ శాఖ అధికారులకు సూచించారు. మైనింగ్ కార్యకలాపాలపై కూడా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.

ప్రజల సహాయార్థం 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు

భారీ వర్షాలు, తుఫాను ప్రభావంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణ సహాయం అందించేందుకు కొత్తగూడెంలోని ఐడీఓసీ కార్యాలయం, గది నంబర్ ఎఫ్-28లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు అత్యవసర సమాచారం, వర్షాలు, వరదల కారణంగా ఎదురయ్యే సమస్యలను కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు 08744-241950, 9392919743 ద్వారా తెలియజేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది నిరంతరం విధుల్లో ఉంటూ ఫిర్యాదులను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖలకు వెంటనే తెలియజేసి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ప్రతి తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే సమాచారంపై తక్షణమే స్పందించాలని సూచించారు. అధికారులు విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు ప్రాధాన్యతనిస్తూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. టెలికాన్ఫరెన్స్‌లో మండలాల వారీగా వర్షపాత పరిస్థితులను అధికారులు వివరించారు. చర్ల, దుమ్ముగూడెం, మణుగూరు, పినపాక మండలాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తుండగా, అశ్వారావుపేటలో మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు మున్సిపాలిటీల్లో సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేసి పారిశుద్ధ్య, డ్రైనేజీ నిర్వహణ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

సింగరేణిలో గైర్హాజరు కారణంగా తొలగింపునకు గురైన వారి కేసుల పునఃపరిశీలనకు దరఖాస్తుల ఆహ్వానం

-సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 3

సింగరేణి సంస్థలో 2023 నుంచి 2025 మధ్య కాలంలో విధులకు గైర్హాజరు కారణంగా తొలగించబడిన మాజీ ఉద్యోగుల కేసులను పునఃపరిశీలించాలని యాజమాన్యం నిర్ణయించింది. మళ్లీ ఉద్యోగంలోకి తీసుకునేందుకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. 01.01.2023 నుంచి 31.12.2025 మధ్య కాలంలో గైర్హాజరు కారణంగా తొలగించబడిన వారు దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. 01.04.2026 నాటికి 46 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలని పేర్కొంది. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోల్ బెల్ట్ ప్రాంత ప్రజా ప్రతినిధులతో సమావేశం సందర్భంగా డిస్మిస్డ్ ఉద్యోగులకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరిన నేపథ్యంలో ఈ అంశాన్ని పరిశీలించాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో 2023 నుంచి 2025 మధ్య కాలంలో గైర్హాజరు కారణంగా డిస్మిస్ అయిన ఉద్యోగులకు అవకాశం కల్పిస్తూ యాజమాన్యం మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసింది.

ఇవీ అర్హతలు....

తొలగించబడిన కాలానికి ముందున్న గత 05 క్యాలెండర్ సంవత్సరాలలో ఏదైనా 2 సంవత్సరాలలో కనీసం 100 మస్టర్లు పూర్తి చేసి ఉండాలి. జనరల్ అసిస్టెంట్ ట్రైనీ (యూజీ), కేటగిరీ-× పోస్టులో పునఃనియామకం కోసం వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలి. అర్హత కలిగి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే డిస్మిస్డ్ ఉద్యోగులు తగిన ప్రొఫార్మాలో దరఖాస్తును పూర్తి చేసి, తాము చివరగా పనిచేసిన గని / డిపార్ట్‌మెంట్ అధిపతికి సమర్పించాలి. దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ 14.11.2026గా సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఏరియా జనరల్ మేనేజర్లు అర్హత కలిగిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, తదుపరి చర్యల నిమిత్తం నిర్ణీత తేదీలోగా సంబంధిత అధికారులకు పంపించాలని కోరింది. పూర్తి వివరాల కోసం సంబంధిత గనులు లేదా శాఖల అధికారులను సంప్రదించాల్సి ఉంటుంది.

పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి..మిగిలింది మూడు రోజులే



-ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమ్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 03:(తెలంగాణ పత్రిక):-

పట్టభద్రుల ఓటు నమోదుకు ఇక మిగిలింది మూడు రోజులేనని ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రున్ని ఓటరుగా నమోదు చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులను కోరారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ పై నియోజకవర్గంలోని సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వీడియో కాల్ ద్వారా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి, రాబోయే మూడు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని నాయకులు, ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తూ నమోదు



ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు సాధించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు మంత్రులచే శంకుస్థాపన ఈ నెల 6న మిర్యాలగూడ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ , నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు పర్యటించనున్నారని ఎమ్మెల్యే బిఎల్ఆర్ తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు వెల్లడించారు. రాబోయే రెండేళ్లలో మిర్యాలగూడ నియోజకవర్గ రూపురేఖలు మార్చేలా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ నాయకుడు, ప్రజాప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలని సూచించారు. మంత్రుల పర్యటన విజయవంతం చేసేందుకు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆటల్లో రాణిస్తున్న "సుధా స్కూల్" విద్యార్థులు

-చెస్, బ్యాడ్మింటన్ పోటీల్లో మూడు బహుమతులు కైవసం

-కలెక్టర్ కప్ మండలస్థాయి పోటీల్లో విజయకేతనం



పాలకుర్తి,నవంబర్ 03(తెలంగాణ పత్రిక):

కలెక్టర్ కప్‌లో భాగంగా నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల్లో పాలకుర్తిలోని సుధా స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. చెస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో ప్రతిభను చాటుతూ పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.చెస్ -- అండర్-14 విభాగంజి. రుక్వేష్ తేజ్ -- ద్వితీయ స్థానం,చెస్ -- అండర్-17 విభాగం బి. పవిత్ర ప్రథమ స్థానం,బ్యాడ్మింటన్ అండర్-17 విభాగం ఎం. సమనిత -- ప్రథమ స్థానం పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ .. మా పాఠశాలలో విద్యార్థులకు ఐఐటి,నీట్ ఫౌండేషన్ తో పాటు ఆటలలో కూడా విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పి.టి శరత్ రెడ్డిని, గెలిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ విజయ్ కుమార్, డైరెక్టర్ నీలిమ అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలి

-అష్ట సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్

ముధోల్: 03నవంబర్(తెలంగాణ పత్రిక)

ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయాలని అష్ట గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ సూచించారు. ముధోల్ మండలంలోని అష్ట గ్రామ పాత ఊరి వద్ద పంట కుంట తవ్వకం పనులకు హాజరైన ఉపాధిహామీ కూలీలకు వివిజీ రామ్‌జీ పథకం ముఖ్య ఉద్దేశాలు, ప్రయోజనాలపై ఆమె అవగాహన కల్పించారు. గ్రామంలో సుమారు 544 మంది జాబ్‌కార్డు కలిగిన కూలీలు ఉన్నారని, ప్రతి ఒక్కరూ పథకం ద్వారా కల్పించే 120 రోజుల పని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉన్నందున నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించు కోవాలని సూచించారు. ఉపాధిహామీ పనుల్లో భాగంగా రైతుల పొలాలకు వెళ్లే మట్టి రహదారులు, పంట కుంటలు, ఇంకుడు గుంతలు తదితర పనులు చేపట్టడం ద్వారా కూలీలకు ఉపాధి లభించడంతో పాటు గ్రామంలో నీటి సంరక్షణ, పారిశుధ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి అవకాశం ఉంటుందని వివరించారు. గ్రామంలో అవసరమైన సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు కూడా ప్రాధాన్యత కల్పించవచ్చన్నారు. ఉపాధిహామీ కూలీల సౌకర్యార్థం గ్రామపంచాయతీ నుంచి ట్రాక్టర్‌ను అందుబాటులో ఉంచడంతో పాటు తాగునీటి సదుపాయం కల్పిస్తామని తెలిపారు. కూలీలందరూ



ఈ అవకాశాలను వినియోగించుకుంటూ అష్ట గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, మేటీలు సూర్గుల అన్వేష్, చిక్కాల పోశెట్టి, రేకుల రవి, ఉపాధిహామీ కూలీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పారిజాత సురేష్ సంతాపం



పెద్దవంగర, నవంబర్ 3:

పెద్దవంగర పాత ఎస్సీ కాలనీకి చెందిన చిలుక ఐలయ్య తల్లి చిలుక బుచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మృతురాలి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనపురం వినోద్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరికలు



కరీంనగర్ జిల్లా నవంబర్ 3 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

నిరుద్యోగ భృతి పేరిట ఓట్లు దండుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యువతను మోసం చేసిందని తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ గజమెత్తారు హరి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రజా పోరాటాలకు ఆకర్షితులై యువత టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు రాగడి సందీప్ ఆధ్వర్యంలో పవన్ కృష్ణ, కార్తీకు, నవీన్, అప్రోచ్, కు టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు నాయకులు శివరామ్ లక్ష్మణ్,విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారుడ.

ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నా పాలకులకు పట్టింపు లేదా

-సూర్యాపేట--భీమవరం రహదారిపై అడుగడుగునా ప్రమాదాలు..
-పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు బలికావాలా? తక్షణమే రహదారిని నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలి
-సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 3:(తెలంగాణ పత్రిక):-

సూర్యాపేట--భీమవరం రహదారి అధ్వానంగా మారి ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించినా పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి దుస్థితిపై ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రాన్ని మూడు నియోజకవర్గాలతో అనుసంధానించే కీలకమైన ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, అయినప్పటికీ రహదారి మరమ్మతులు, పునర్నిర్మాణంపై పాలకులు కనీస శ్రద్ధ చూపకపోవడం దారుణమని మండిపడ్డారు. గుంతలమయంగా మారిన రహదారిపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రి ఇదే జిల్లాకు చెందిన వారై ఉండి కూడా జిల్లాలోని ప్రధాన రహదారుల దుస్థితిని పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ప్రాణాల కంటే పాలకులకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయా? ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన తర్వాతే స్పందిస్తారా? అంటూ నిలదీశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సూర్యాపేట--భీమవరం రహదారిని నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కందుల నాగిరెడ్డి, పెంటమల్ల సుకన్య , శీలం సైదులు,

ఇందిరమ్మ ఇళ్లు పేదల ఆత్మగౌరవ ప్రతీక - మంత్రి పొంగులేటి



ఖమ్మం ప్రతినిధి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక)

ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచాయని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలోని శ్రీ సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో 2 వ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మండలంలో రెండో విడత క్రింద 187 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికీ కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదవారి ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచితంగా రూ.5 లక్షల ఆర్థిక సాయంతో ఇల్లు కట్టించి ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో మొదటి విడతలో 810 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటివరకు దాదాపు 700 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. రెండో విడత కింద ఇళ్లను అందజేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేది విడతలతో ముగిసేది కాదని, అర్హులైన ప్రతి పేదవానికి ఇల్లు అందేవరకు నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కుల, మత, రాజకీయ పార్టీల వ్యత్యాసాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ అందజేస్తామన్నారు. సొంతింటి కల నెరవేర్చుకోవాలనే నిరుపేద ఆడబిడ్డల చిరకాల కోరికను నెరవేర్చడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వ చేయమని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం ముందు, ఏ పార్టీ నిలవదని, మరో రెండేళ్లలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని జోష్యం చెప్పారు.దకేంద్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, దేశవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, తిరుమలాయపాలెం మండలంలో మొదటి విడతలో భాగంగా దాదాపు 810 ఇళ్లు మంజూరు చేయబడ్డాయని, ఇందులో 600 ఇళ్లు పూర్తిగా పూర్తయి లబ్ధిదారులు గృహప్రవేశాలు కూడా పూర్తి చేసుకున్నారన్నారు. మరో 100 ఇళ్లు వివిధ నిర్మాణ దశలలో ఉన్నాయని, వీటిలో స్లాబ్ వేసిన ఇళ్లు 60 వరకు ఉండగా, ఇటీవల కొత్తగా సాంక్షన్ రావడం వలన త్వరలో పనులు ప్రారంభించనున్న మరో 90 ఇళ్లు ఉన్నాయని తెలిపారు. అనంతరం మంత్రి తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెం గ్రామంలో ఎన్. నగేష్ – మంగమ్మ లు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం చేసి, లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ శేఖర్ రెడ్డి, పిఆర్ ఎస్ఈ జి. వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, మండల ఎంపీడీవో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ లు వినోద, గుగులోతు తులసి నర్సింహ, గుమ్మడి దేవభిక్షం, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు రాక మిషన్ భగీరథ కాంట్రాక్టర్ల గగ్గోలు..!

-బిల్లుల కోసం మూడేళ్లుగా ఎదురుచూపులు
-కాంట్రాక్టర్లకు పెరుగుతున్న అప్పులు, వడ్డీలు
-ప్రజల దాహం తీర్చినందుకు మిగిలింది ఆర్థిక కష్టాలేనా అంటున్న వైనం ?
-ఎవరికి చెప్పుకోలేని దీన పరిస్థితిలో కాంట్రాక్టర్లు

(తెలంగాణ పత్రిక), అశ్వాపురం నవంబర్ 03 :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఇంటింటికీ నల్లా నీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ప్రభుత్వం ఆర్థిక కష్టాలను మిగిల్చిందని జిల్లాలోని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల దాహం తీర్చేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి పనులు పూర్తి చేసినా, అందుకు రావాల్సిన బిల్లులు మాత్రం మూడేళ్లుగా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్లకు రావలసిన కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో అప్పుల భారం పెరిగి, వడ్డీలు కట్టలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వారు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఆర్థిక సమస్యలు, మరోవైపు కుటుంబ బాధ్యతల తో పాటు ఇంకోవైపు అప్పులిచ్చిన వారి ఒత్తిడితో మానసిక ప్రశాంతత కరువైందని మిషన్ భగీరథ కాంట్రాక్టర్లు వాపోతున్నాడు.

-అప్పులు తెచ్చి పనులు చేసినా ఫలితం లేకపాయే ! :

కష్టపడి పనిచేస్తే నాలుగు రాళ్లు మిగులుతాయి అన్న ఆశతో అప్పులు చేసి పనులు పూర్తి చేసిన ఫలితం లేకుండా పోయిందని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పనులు చేపట్టే కాంట్రాక్టర్లు ముందుగా వారు సొంతంగా పెట్టుబడులు పెట్టడం, అవసరమైతే అప్పులు తీసుకురావడం సాధారణంగా జరుగుతుంటాయి. అయితే పనులు పూర్తయిన తర్వాత బిల్లులు వస్తాయనే నమ్మకంతోనే ఆర్థికంగా భారమైన అప్పటికి పనులను సైతం చేపడుతుంటారు. పనులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా బిల్లులు అందకపోవడంతో అప్పులు తీర్చలేక, తీసుకున్న అప్పులకు నెలనెలా వడ్డీలు చెల్లించాల్సి రావడంతో తమపై ఆర్థిక భారం అంతకంతకూ పెరుగుతోందని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-ఆరోగ్యంపై ప్రభావం.. కుటుంబంపై భారం :

బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరగడం, ఎప్పుడు విడుదలవుతాయో తెలియని పరిస్థితి నెలకొందని మిషన్ భగీరథ పనులు చేసిన కాంట్రాక్టర్లు అంటున్నారు. పనులు పూర్తి చేసేందుకు చేసిన అప్పుల వారి నుండి వస్తున్న ఒత్తిడి తమను మానసికంగా కుంగదీస్తున్నాయని వాపోతున్నారు. రోజులు గడుస్తున్న కొద్దీ వడ్డీలు పెరుగుతుండగా, మరోవైపు ఆరోగ్యం కూడా క్షీణిస్తోందని ఆవేదన చెందుతు న్నారు. కుటుంబ పోషణ, పిల్లల భవిష్యత్తు, ఆర్థిక బాధ్యతల మధ్య సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు తాగునీరు అందిం చేందుకు చేసిన పనులే తమ కుటుంబాలకి కన్నీళ్లు మిగిల్చాయని బాధఎ ుడుతున్నారు.




-తమకు రావాల్సిన బిల్లులపై ప్రభుత్వం స్పందించేదెప్పుడు? :

ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో భాగస్వాములై ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని ప్రభుత్వం స్పందించేది ఎప్పుడు అని కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. పనులు పూర్తయిన తర్వాత ఏళ్ల తర బడి బిల్లులు పెండింగ్‌లో ఉంచితే కాంట్రాక్టర్లు ఆర్థికంగా ఎలా నిలదొక్కుకుంటారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పెండింగ్ బిల్లులపై సమగ్ర పరిశీలన జరిపి, అర్హత మేరకు నిధులు విడుదల చేయాలని జిల్లాలోని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం కాలయాపన చేస్తే మరో ఉద్యమం తప్పదు

(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 3 ఆలేరు:

తెలంగాణఉద్యమకారులకు ఇచ్చిన హామీలు కాల యాపన చేస్తే మరో ఉద్యమ తప్పదని తెలంగాణ ఉద్యమకారుల మండల కో కన్వీనర్, కోశాధికారిలు ఇక్కిరి శ్రీనివాస్, జంపాల శ్రీనివాస్ ప్రభుత్వానికి డిమాండ్ ఆలేరు పట్టణ కేంద్రంలోని క్రాంతి నగర్ లో మంగళవారం వారు ఇక్కిరిశ్రీనివాస్,జంపాల శ్రీని వాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను నెరవేర్చకపోవడం శోచనీయ మని కమిటీల పేరుతో కాలయాపన చేయడం నీరు గార్చడం సిగ్గుచేటు అని అన్నారు. ఉద్యమకారులను తక్కువ చూస్తే తెలంగాణ ఉద్యమకారులు మరో ఉద్యమానికి సన్నద్ధం అవుతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు అమర వీరుల త్యాగం ఉద్యమ కారుల ధైర్య సాహసాలు వీరోచిత పోరాటాల ఫలితం గానే తెలంగాణ రాష్ట్రం చిందించిందని ప్రభుత్వా నికి గుర్తు చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే రాబోయే కాలంలో ఉద్యమకారులు ఏకమై ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు జరగబోయే రెండు ఎమ్మెల్సీ స్థానాలలో మహబూ బ్నగర్ నల్లగొండ ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెడతామని ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తూ ఎమ్మెల్సీ పట్టు భద్రుల స్థానంలో ఉద్యమకారుల ఏకం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు ఎర్ర జాన్సన్ మొరిగాడి అశోక్,చెక్క వెంకటేష్,బడుగు జాంగిర్, జింకల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ముధోల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల ఆవరణను పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన భవంతిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దాని స్థానంలో నూతన అదనపు తరగతుల నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలకు సంబంధించి విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకు



న్నారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలన్నారు. వారి స్నేహితు లెవరైనా బడికి రానట్లయితే, వారిని కూడా తీసుకొని రావాలన్నారు. వారితో లెక్కలు సులభంగా అర్థమయ్యేలా మెలకువలను నేర్పి, కొన్ని లెక్కలు చేయించారు. ఇంగ్లీష్ పదాలను వ్యతిరేక క్రమంలో చదివి పించారు. విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ మెచ్చుకున్నారు. పలువురు విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. వారిని అభినందించారు. ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల ప్రతిభపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ శ్రీలత, ఎంపిడివో లవకుమార్, డిఎల్పిఓ లక్ష్మణ్, సర్పంచ్ షబానా బేగం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్

-20 లీటర్ల గుడుంబా స్వాధీనం.. 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

పెద్దవంగర: నవంబర్ 3: తెలంగాణ పత్రిక

పెద్దవంగర మండలంలోని రాజమాన్సింగ్ తండా, జయరాం తండా, పడమటి తండాల్లో మంగళవారం ఉదయం 5:30 గంటల నుంచి 7:30 గంటల వరకు తొర్రూరు సీఐ గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ తనిఖీల్లో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న నలుగురు వ్యక్తుల వద్ద నుంచి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని, 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ ఘటనలో జయరాం తండాకు చెందిన గుగులోతు మంగ్య, బానోతు సత్తమ్మ, పడమటి



తండాకు చెందిన దారావత్ సోమలి, రాజమాన్సింగ్



తండాకు చెందిన జాటోత్ రమేష్‌లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో తొర్రూరు ఎస్ఐలు మహేందర్ రెడ్డి, ఖాదర్ పాషా, వెంకన్న, కట్టమల్లు, దంతాలపల్లి ఎస్ఐ రవి, నర్సింహులపేట ఎస్ఐ వెంకన్నతో పాటు సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనారిటీల స్వయం ఉపాధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేయూత

-తొర్రూరులో కటింగ్ మిషన్లు, జనరేటర్ కిట్ల పంపిణీ

పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక)

ప్రతినిధి పున్నం సారయ్య : మైనారిటీ వర్గాల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తురుకా కాశ సంక్షేమ సంఘానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కటింగ్ మిషన్లు, జనరేటర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే లక్ష్యమన్నారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాలకు చెందిన పేద కుటుంబాలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద



పడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించిన ఉపాధి పరికరాలను సద్వినియోగం చేసుకొని తమ వృత్తులను అభివృద్ధి చేసుకోవాలని, కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని లబ్ధిదారులకు సూచించారు. మైనారిటీ సంక్షేమం, మహిళల ఆర్థిక స్వావలంబన, పేద కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సంక్షేమ పథకాల అమలులో అర్హతే ప్రామాణికంగా తీసుకుంటూ నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం



అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అభ్యున్నతికి నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, పట్టణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచులు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు అభివృద్ధికి మరో మైలురాయి.. ఆడిటోరియం



-నిర్మాణ పనులను వేగవంతం చేయాలి..

నాణ్యతలో రాజీ వద్దు :

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

ప్రతినిధి పున్నం సారయ్య : తొర్రూరు పట్టణ అభివృద్ధికి మరో మైలురాయిగా నిలవనున్న ఆడిటోరియం నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనులను సంబంధిత అధికారులతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తయిన



పనులు, మిగిలిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆడిటోరియం నిర్మాణం పూర్తయితే తొర్రూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా కార్యక్రమాలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఆధునిక వసతులతో కూడిన ఆడిటోరియం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత సమయంలో నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక



సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. తొర్రూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, వార్డు కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు బాపురెడ్డి, పెద్దగాని కళావతి, సోమన్న, సంబంధిత అధికారులు, పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ నీటి వినియోగం ఉన్న పంటలే వేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి - ఉమాపతి




ఎలిగేడు, నవంబర్03, (తెలంగాణ పత్రిక):-

ముప్పిరితోట లాలపల్లి గ్రామాలలో రైతులకు ఆరుతడి పంటలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. యాసంగి కాలంలో ఎల్ నినో, సూపర్ ఎల్ నీ నో గా మారబోతుంది దీనివల్ల నీటి వనరులు చాలా వరకు తగ్గి అలానే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రాజెక్టులలో నీళ్లు కూడా ఆవిరి అయ్యే అవకాశం ఉంది, కావున ఈ ఆసంగీలో రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా రైతులు ఎక్కువ నీటి వినియోగం ఉన్న వరి పంటలకు బదులుగా పంటలు వేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ఏవో ఉమాపతి రైతులను కోరారు. మధ్యస్థ నీటి వనరు ఉన్నట్లయితే మొక్కజొన్న పొద్దుతిరుగుడు వేరుశనగ వంటి పంటలు వేసుకోవాలని, తక్కువ నీటి వనరులు ఉన్నట్లయితే పెసరు,మినుములు, నువ్వులు లాంటి పంటలు వేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఏలేటి వెంకట్ రెడ్డి, శైలజ వెంకటరామిరెడ్డి, గోపు రజిత, ఏఈఓ లు సురేష్, నరేష్, గణేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ కార్యవర్గంలో నియామకాలు

-ఉపాధ్యక్షుడిగా శివంది శ్రీనివాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చాత్రబోయిన బాలయ్య







గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 3

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలోని ఖాళీగా ఉన్న పదవులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆదేశాల మేరకు భర్తీ చేశారు ముస్తఫానగర్‌కు చెందిన శివంది శ్రీనివాస్‌ను మండల ఉపాధ్యక్షుడిగా, నర్మాల గ్రామానికి చెందిన చాత్రబోయిన బాలయ్యను ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు ఈనియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని, నూతనంగా నియమితులైన వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ సూచించారు.

మేడి అఖిల్ హత్య కేసులో మరో ముగ్గురు నిందితుల అరెస్ట్.

-ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలింపు

-మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 3

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామానికి చెందిన మేడి అఖిల్ హత్య కేసులో పోలీసులు మరో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కేసు దర్యాప్తును కొనసాగిస్తున్న లక్ష్మీదేవిపల్లి పోలీసులు, ఈ హత్య కేసులో ప్రమేయం ఉన్న ఎదురుగడ్డ గ్రామానికి చెందిన సురేష్, పవన్, వినోద్‌లను అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను కోర్టులో హాజరుపరిచి, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మేడి అఖిల్ హత్య కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా, దర్యాప్తులో భాగంగా మరో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి నిందితుల పాత్ర, ఇతర సంబంధిత అంశాలపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సీఐ వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై అఖిల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రిషిత రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక : ప్రిన్సిపల్

కరీంనగర్ జిల్లా నవంబర్ 3 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి జె .రిషిత Soft ball క్రీడల్లో రాష్ట్ర స్థాయి ఎంపిక మానకొండూరు మండలం పోచంపల్లి స్కూల్ విద్యార్థిని రిషిత రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యింది. ఇటీవల తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీర్ కాలేజీ లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి SGF Games లో అండర్ 19 మహిళ విభాగంలో ంశీట్ ఖ్ఘశ్రీశ్రీ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన జే .రిషిత.. ఇట్టి విద్యార్థిని స్కూల్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుమన్, ఫిజికల్ డైరెక్టర్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహం, బీపీ పరీక్షలు



రాయికల్ మండల నవంబర్ 3(తెలంగాణ పత్రిక):

రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత మధుమేహం (షుగర్), రక్తపోటు (బీపీ) పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 60 మందికి ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధావేణి మురళి గౌడ్, మ్యకల రమేష్, దాసరి గంగాధర్, కొత్తపల్లి రంజిత్, మచ్చ శేఖర్, కొయ్యడి మహిపాల్ రెడ్డి, సామల సత్యనారాయణ, కురుమ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, బెక్కం తిరుపతి, సంకోజి అశోక్, ఆశన్న, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, ఆర్ఎంపీ డాక్టర్ కటకం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొగాకు, గంజాయి పై అవగాహన సదస్సు



తెలంగాణ పత్రిక నవంబర్ 03 పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లాలో టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 60 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ ధర్మారం లో నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉప్పులేటి సుస్మిత ఆధ్వర్యంలోమంగళవారం గంజాయి ,పొగాకు వాడకం వలన జరిగే అనార్థల గురించి విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, లెక్చరర్స్ సమక్షంలో సిగరెట్లు పొగాకు ఉత్పత్తుల వాడకము వాటి అనర్థాలపై , కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దేవి జయ, మలేరియా హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు రూప, లావణ్య కళాశాల ప్రిన్సిపల్ దురిశెట్టి అనంత రామకృష్ణ వైస్ ప్రిన్సిపల్ గీతావాణి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం

- మేయర్ కొలగాని శ్రీనివాస్.

తెలంగాణ పత్రిక నవంబర్ 03 కరీంనగర్ ప్రతినిధి :

నగరాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ, పారదర్శకతతో తమ పాలకవర్గం ముందుకు సాగుతుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా మంగళవారం నగరంలోని 3వ, 5వ డివిజన్లలో మేయర్ పర్యటించారు. రూ. 1.15 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 3 వ డివిజన్ తీగలగుట్టపల్లిలో స్థానిక కార్పొరేటర్ సాదినేని లావణ్య మునింధర్ తో కలిసి నగరపాలక సంస్థకు చెందిన రూ. 38 లక్షల సాధారణ నిధులతో సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేశారు. అనంతరం 5 వ డివిజన్ సిటిజన్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ గాదె రూప శ్రీనివాస్ తో కలిసి రెండు చోట్ల యూఐడీఎఫ్ కు చెందిన రూ.77 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. చేపట్టిన పనులను త్వరగా ప్రారంభం చేసి నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సూచనల మేరకు తమ పాలకవర్గం పారదర్శకత అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. పాలకవర్గం ఏర్పడి 10 మాసాల్లో నగరాభివృద్ధికి వందల కోట్లు కేటాయించి నగర అభివృద్ధిని నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. యూఐడీఎఫ్ నిధులతో ఒక వైపు నగరపాలక సంస్థ సాధారణ నిధులతో మరో వైపు 66 డివిజన్లలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధికి నోచుకోని విలీన శివారు ప్రాంతాల డివిజన్ల అభివృద్ధి పైన ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. బొమ్మకల్ ప్రాంతంలోని 5 వ డివిజన్ అభివృద్ధి కోసం ఇప్పటి వరకు యూఐడీఎఫ్ లో దాదాపు రూ. 1.00 కోటి కేటాయించామని తెలిపారు. ఇందులో బాగంగానే 77 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అభివృద్ధి చెందని ప్రాంతాలను అభివృద్ధి వైపు నడిపించి స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా విలీన గ్రామాల డివిజన్ల ప్రజల త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అమృత్ 2.0 పథకంలో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ప్రతి కాలనికీ త్రాగు నీటి పైపు లైన్ నిర్మాణం పనులు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం వాటి పనులు కూడ పురోగతిలో ఉన్నాయని త్వరలోనే విలీన గ్రామాల డివిజన్ల త్రాగు నీరు అందిస్తామని తెలిపారు. మరో 30 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో త్వరలోనే డివిజన్ల వారిగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. నగర ప్రజలకు సమస్యగా మారిన డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టామని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద దాదాపు 17 కోట్లు కేటాయించి బయోమైనింగ్ ప్రక్రియ త్వరలో చేపడుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా యూసిఎఫ్ కింద డంపింగ్ యార్డు ప్రక్షాళన కోసం 80 కోట్లు కేటాయించి టెండర్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. త్వరలోనే డంపింగ్ యార్డు లో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి సాలిడ్ మేనేజ్మెంట్ ద్వారా చెత్తను తొలగించేందుకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. రెండు విధనాలను పూర్తి స్థాయిలో అమలు చేసి డంపింగ్ యార్డు కు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మా పాలకవర్గం పై ప్రతిఒక్షాలు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ... ప్రజలను తప్పుదొవ పట్టించే ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గం అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండ మా పాలకవర్గం పని చేస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుత గ్లోబల్ వామింగ్,





ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. వేసవి కాలం ముగినా, వేసవిని తలపించే ఎండలు మండిపోవడం భూగర్భ జలాలు అడుగండి పోయే ప్రమాదం పొంచి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ముందస్తు జాగ్రత్తతో వ్యవహరించాలని పిలుపు నిచ్చారు. నగర పాలక సంస్థ ద్వారా సరఫరా చేసే నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. నీటిని వృధా చేయవద్దని అవసరాల మేరకే వాడుకోవాలన్నారు. ప్రతి నీటి బొడ్డును జాగ్రత్తగా వినియోగిస్తేనే రాబోయే ముప్పును నివారించవచ్చని పిలుపు నిచ్చారు. నీటి బొట్టును ఓడిసి పట్టేందుకు నగర ప్రజలు ప్రతి నివాసం ఇంకుడు గుంతలను నిర్మాణం చేస్కోవాలని అన్నారు. ఇంకుడు గుంతలను తప్పక ఏర్పాటు చేసుకొని భూగర్భ జాలాలను పెంచేలా ప్రజలు భాధ్యతగా వ్యవహరించాలన్నారు. నగరపాలక సంస్థ ద్వారా కూడ రేయిన్ వాటర్ హార్వేస్టింగ్ చేపట్టే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ నగరాన్ని తెలంగాణలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో తమ పాలకవర్గం ముందుకు సాగు తుందని,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సలహా సూచనల మేరకు నగర పాలక సంస్థ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలు అభివృద్ధి లో భాగస్వాములు కావాలని నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మిత్రునికి అండగా నిలిచిన పదవ తరగతి మిత్రులు

-కొల్లాపూర్ లో ఆదర్శంగా నిలుస్తున్న 2001,2002 బ్యాచ్

తెలంగాణ పత్రిక నవంబర్03 కొల్లాపూర్ :

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని గాంధీ హై స్కూల్ 2001, 2002 పదవ తరగతి బ్యాచ్ క్లాస్మేట్ ల అనుబంధం గురించి అందరికి తెలిసిందే. క్లాస్మేట్స్ లో ఎవరికి ఆపద జరిగిన అం దరూ స్వచ్ఛందంగా కలిసికట్టుగా తోచిన ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మిత్రుల కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. అదేవిధంగా మిత్రుల పిల్లలను పాంశాల చదివించడానికి డబ్బులు డిపాజిట్ కూడా చేస్తూ ఒకరికి ఒకరు అండగా నిలుస్తూ భరోసాగా ఉం టారు. ఇలాంటివి గతంలో చాలా చేశారు. చాలా మంది మిత్రులకు అండగా నిలిచారు.ఇలా స్వచ్ఛం దంగా ఒకరికి ఒకరు అండగా ఉండడంతో కొల్లా పూర్ లోనే ఒక మంచి పేరును గాంధీ హై స్కూల్ 2001, 2002 బ్యాచ్ సంపాదించుకొని ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇందులోనే క్లాస్మేట్స్ లో ఒకరికి కుడికిళ్ల గ్రామానికి చెందిన ఎస్.అర్జున్ కు ఈ మధ్యకాలంలో ద్విచక్ర వాహన ప్రమాదం జరగడంతో కాలుకు సర్జరీ జరగడం జరిగింది. ఈ సందర్భంగా మిత్రునికి అండగా నిలిచెందుకు ఎప్పటి లాగానే క్లాస్మేట్స్ అందరు తోచిన విధంగా డబ్బును జమ చేసి మంగళవారం అర్జున్ యొక్క ఇంటికి వెళ్లి పరామర్శించి, అతని ఆరోగ్య, కుటుంబ



పరిస్థితుల గురించి తెలుసుకొని మిత్రుడికి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆరోగ్యంగా కోలుకునే వరకు మిత్రులందరం అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని వారికి తెలియజేశారు.కార్యక్రమంలో ఇటి కల వెంకటేశ్ యాదవ్, కోన నరేష్,అవుట రాజశేఖర్, ఎండి ఫిరోజ్ ఖాన్ , ఉపేందర్ రెడ్డి సుదర్శన్, బసవలింగం,జలకం నరేష్ పాల్గొన్నారు

సోషల్ మీడియా ప్రమోషన్లతో భారీగా రియల్ మోసాలు!

-ఈ మోసాల వెనుక నడుస్తున్న పెద్ద తంతు?

-ఇన్ఫ్లుయెన్సర్ల ప్రమోషన్లు చూసి ఆకర్షితులు కావద్దు

దుర్గా ప్రసన్న శ్వేత తెలంగాణ పత్రిక ప్రతినిధి రంగారెడ్డి జిల్లా నవంబర్ 3 :

ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రభావం సామాన్యుల జీవితాలపై ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ముఖ్యంగా ఇన్ఫ్లుయెన్సర్లు, ప్రముఖ యూట్యూబ్ ఛానెళ్లు చెప్పే మాటలను ప్రజలు గుడ్డిగా నమ్మేస్తున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న కొందరు కేటుగాళ్లు రియల్ ఎస్టేట్ రంగంలో సరికొత్త మోసాలకు తెరలేపారు. ఎలాంటి మౌలిక వసతులు, చట్టపరమైన లీగల్ క్లియరెన్సులు లేని బోగస్ వెంచర్లను కూడా సోషల్ మీడియా వేదికగా బ్రహ్మాండమైన ప్రాజెక్ట్‌లుగా అభివర్ణిస్తూ అమాయకులను పెద్ద ఎత్తున మోసగిస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.

-ఈ మోసాల వెనుక నడుస్తున్న పెద్ద తంతు?

ఈ మోసాల వెనుక పెద్ద తంతే నడుస్తోంది. మార్కెట్లో ఎలాంటి గుర్తింపు లేని లేదా వివాదాస్పదంగా ఉన్న వెంచర్ల యజమానులు సోషల్ మీడియాలో విపరీతమైన ఫాలోయింగ్ ఉన్న ఇన్ఫ్లుయెన్సర్లను భారీ మొత్తంలో డబ్బులిచ్చి ప్రచారం చేయించుకుంటున్నారు. ఆయా ఛానెళ్ల హోస్ట్‌లు తాము స్వయంగా ఆ ప్రాజెక్ట్‌ను పరిశీలించినట్లు, భవిష్యత్తులో కోట్లలో లాభాలు వస్తాయని అతిశయోక్తులతో కూడిన ప్రమోషనల్ వీడియోలను రూపొందించి సోషల్ మీడియాలో వదులుతారు. ఆ మాయ మాటలను నమ్మి సామాన్యులు, ఎన్ఆర్ఐలు తమ కష్టపడిన సంపాదనను ఆ వెంచర్లలో గుడ్డిగా పెట్టుబడి పెట్టి నిలువునా మోసపోతున్నారు.క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఆ వెంచర్లకు హెచ్ఎండీఏ లేదా జీడీఏ అనుమతులు ఉండవు సరికదా, కనీసం కరెంటు, రోడ్లు, తాగునీరు వంటి కనీస మౌలిక వసతులు కూడా ఉండవు. కొన్నిసార్లు భూములు ప్రభుత్వ లేదా అసైన్డ్ భూముల వివాదాల్లో ఉంటాయి. అయినప్పటికీ ఇన్ఫ్లుయెన్సర్లు సృష్టించే కృత్రిమ హైప్ కారణంగా కొనుగోలుదారులు అసలు నిజాలు తెలుసుకోలేకపోతున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అసలు విషయం బయటపడేసరికి బాధితులు లబోదిబోమంటూ లాయర్లు, పోలీసులను ఆశ్రయించాల్సిన దుస్థితి తలెత్తుతోంది.



-ఇన్ఫ్లుయెన్సర్ల ప్రమోషన్లు చూసి ఆకర్షితులు కావద్దు

అందువల్ల సోషల్ మీడియాలో వచ్చే అందమైన ప్రకటనలు, ఇన్ఫ్లుయెన్సర్ల ప్రమోషన్లను చూసి ఏమాత్రం ఆకర్షితులు కావద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏదైనా రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లో పెట్టుబడి పెట్టే ముందు లేదా ప్లాట్లు కొనే ముందు ఆ సంస్థకు రెరా రిజిస్ట్రేషన్ ఉందా లేదా?సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు వచ్చాయా? లేదా? అని స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవడం అత్యంత కీలకమని స్పష్టం చేస్తున్నారు.